10-5Pg-I-1exHMNWJQEBPRCK.qxd:10-5Pg-I-1exHMNWJQEBPRCK.qxd 10/05/24 12:31 AM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అనంతపురం fb.com/vaartha
Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
10-5-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 100 పేజీలు: 8+8 వెల: 6.50




# మీ భూమి మీది కాదు

## ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో జరగబోయేది ఇదే

2020 ఏప్రిల్, 2023 మే వరకూ రెవెన్యూ శాఖకు వచ్చిన:


- భూ సంబంధిత ఫిర్యాదులు 1.34 లక్షలు
- భూ ఆక్రమణలపై ఫిర్యాదులు 31 వేలు
- రికార్డుల్లో తప్పుల మీద... 39 వేలు
- వైఎస్సార్ కడపలో భూ ఆక్రమణల ఫిర్యాదులే 1,892
- ఫిర్యాదు చేయనివ్వకుండా బెదిరించిన, అధికారులు ఫిర్యాదులు తీసుకోని దాఖలాలు మరెన్నో వేలల్లో.....



## జగన్ దుర్మార్గ చట్టంతో..

- మీ దస్తావేజులు మీకివ్వరు. అధికారం, డబ్బు, కండబలం ఉంటే ఏ భూమినైనా కొట్టేయొచ్చు.
- సరైన కాగితాల్లేవని యజమానులనే జైల్లో పెట్టొచ్చు.
- మీ వారసుల్ని అధికారులే నిర్ణయిస్తారు.
- తాతల నాటి భూములైనా నేతల దయ ఉండాల్సిందే.
- జగన్ మీ స్థలాన్ని బ్యాంకులో తనఖా పెట్టవచ్చు.
- మీ ఆస్తి 'మీది కాదు' అని ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్ చెప్తే మీరేమీ చేయలేరు.
- న్యాయం కోసం స్థానిక కోర్టులకూ వెళ్ళలేరు.

## కూటమి అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు



## బాబును మళ్ళీ రప్పిద్దాం

10-5pg-I-2exHMNWJQE.qxd:10-5pg-I-2exHMNWJQE.qxd 10/05/24 11:56 PM Page 1





గురువారం చీపురుపల్లి బహిరంగసభకు వచ్చిన చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న టిడిపినేతలు కళా వెంకట్రావు తదితరులు

# బాబుతోనే ఎపికి భవిష్యత్తు

>> ప్రోత్సహించారన్నారు. కుప్పంలో చంద్రబాబుకు లక్ష ఓట్ల మెజార్టీ సాధనకు ముందుండాలన్నారు. వైఎస్సార్సీ నేతల డబ్బు ప్రలోభాలకు ఎవరూ మోసపోరాదన్నారు. చిత్తూరు ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు మాట్లాడుతూ వన్నియకులక్షత్రియులకు చంద్రబాబు బిసి కార్పొరేషన్‌ద్వారా ఆదుకున్నారన్నారు. చంద్రబాబు అమలు చేసిన పథకాలు వైఎస్సార్సీ పథకాలు రద్దు చేశారన్నారు. చిత్తూరు జిల్లా టిడిపిఅధ్యక్షుడు సిఆర్ రాజన్ మాట్లాడుతూ వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రం అతలాకుతలం అయిందని బీహార్‌ను మించి అధోగతి పట్టించారని విమర్శించారు. యువతకు గంజాయి, డ్రగ్స్ అలవాటు చేసి వారి భవిష్యత్తు నాశనం చేశారని రాష్ట్రాన్ని చీకటిమయం చేసేశారని విమర్శించారు. సమావేశంలో ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ చైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు జిల్లా తెదేపా అధ్యక్షుడు సిఆర్ రాజన్, చిత్తూరు ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్ రావు, నేతలు జిఎం రాజు, సాంబశివం, కాణిపాకం వెంకటేష్, మురళి, రుద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# మే 13న తెలంగాణలో భారీ వర్షాలు

## అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్..

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే9:** ఇప్పటి వరకూ రాష్ట్రంలోని ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి? ఏ స్థానంలో ఏ అభ్యర్థికి గెలుపు అవకాశాలు ఉన్నాయి?అనే చర్చసాగింది. అయితే.. ఇప్పుడు పోలింగ్ ఎంత శాతం నమోదవుతుంది? అనే చర్చ మొదలైంది. దీనికి కారణం పోలింగ్ రోజైన మే 13వ తేదీన తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించడమే. మరి ఆ రోజున ఏం జరగనుంది అనేది చర్చనీయాంశమైంది. ప్రచారం కీలక దశకు చేరుకుంది. మరో మూడు రోజుల్లో ప్రచారం ముగియనుంది. ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆ పార్టీ అని తేడా లేకుండా అన్ని పార్టీల అభ్యర్థులు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. దాదాపు నెల రోజులుగా జనంలోనే ఉన్నారు. తిండీ తిప్పలు మానేసి, ఎండను సైతం తెక్క చేయకుండా ప్రచారం చేస్తూ వస్తున్నారు. గెలుపు బావుటా ఎగరేసేందుకు అభ్యర్థులంతా కాలికి బలపం కట్టుకొని తిరిగారు. ఇంకా తిరుగుతూనే ఉన్నారు. ఇలాంటి సమయంలో హైదరాబాద్ వాతావరణ శాఖ పిడుగులాంటి వార్త చెప్పింది. పోలింగ్ రోజున రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. అంతేకాదు, పలు జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. రాష్ట్రంలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. ఈ జిల్లాల్లో పలు చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 30 నుంచి 40 వరకు కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని చెప్పింది. రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది.

వికారాబాద్, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసిన వాతావరణ శాఖ... గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని ప్రకటించింది. పలుచోట్ల వడగళ్ల వాన కూడా కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాగా, వాతావరణశాఖ హెచ్చరికలతో రాజకీయ పార్టీలు, అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. సరిగ్గా పోలింగ్ రోజున వర్షాలు కురిస్తే పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్నారు. అసలే హైదరాబాద్ వంటిచోట్ల సాధారణ రోజుల్లోనే పోలింగ్ తక్కువగా నమోదవుతూ ఉంటుంది. అలాంటిది వర్షాలు కురిస్తే పరిస్థితి ఏంటని బెంబేలెత్తుతున్నారు. ఇన్నాళ్లు పడిన కష్టం మొత్తం బూడిదలో పోసిన పన్నీరు అవుతుందా అని భయపడుతున్నారు. మరి... ఏం జరుగుతుంది? వర్షం కురుస్తుందా? ఒకవేళ కురిస్తే ఓటర్లు ఏ విధంగా స్పందిస్తారు? అన్నది చూడాలి.

# ప్రపంచ యుద్ధం జరగనివ్వం

## రష్యా అధ్యక్షుడు పుతిన్

**మాస్కో, మే 9:** ప్రపంచ యుద్ధాన్ని నివారించేందుకు రష్యా అన్ని ప్రయత్నాలు చేస్తుందని అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. విక్టరీ డే మిలిటరీ పరేడ్‌లో పాల్గొన్న ఆయన దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. తమ దేశం ఎటువంటి బెదరింపులను సహించబోన్నారు. రష్యా మిలిటరీ అన్ని వేళలా అప్రమత్తంగా ఉంటుందని, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధ జ్ఞాపకాలను పశ్చిమ దేశాలు మరిచిపోవాలనుకుంటున్నాయని, కానీ, మాస్కో, లెనిన్‌గ్రాండ్ వద్ద జరిగిన యుద్ధాలతో ఎదురైన నష్టాన్ని ఎవరూ మరిచిపోలేరన్నారు. రష్యా ఓ క్లిష్టమైన దశను ఎదుర్కొంటోందని, ప్రతి పౌరుడి మీద దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. ప్రత్యేక మిలిటరీ ఆపరేషన్ సందర్భంగా విక్టరీ డే సంబరాలు జరుపుకుంటున్నామని, ఫ్రంట్‌లైన్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ హీరోలే అని, వాళ్ల పట్టుదల, త్యాగం ముందు తలవంచుతామని, రష్యా మొత్తం మీతోనే ఉందని పుతిన్ అన్నారు. నాజీలకు వ్యతిరేకంగా, ఉక్రెయిన్‌పై పోరాడి ప్రాణాలు కోల్పోయిన వారిని ఆయన గుర్తు చేశారు. వారి స్మారకంగా ఓ నిమిషం మైనం పాటించారు.



రుద్రప్రయాగలోని కేదార్‌నాథ్ ఆలయం తెరవనున్న సందర్భంగా యాత్రికులతో కళకళలాడుతున్న దృశ్యం

# ఇక చరమగీతం

>> పించారు. సంక్షేమ పథకాల పేరుతో జగన్మోహన్‌రెడ్డి ప్రజలను మోసగించారన్నారు. తాజాగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పేరుతో ప్రజల భూములను దోచుకోవడానికి జగన్ ప్లాన్ వేశాడని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకాన్ని మెగా డిఎస్సీ ఫైలుపై పెడతానన్నారు. అదేవిధంగా ప్రజల భూముల రక్షణ కోసం జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన నూతన చట్టాన్ని రద్దు చేసే ఫైలుపై రెండో సంతకం పెడతానన్నారు. కూటమి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. చీపురుపల్లిలో జన సంద్రాన్ని చూస్తుంటే ఇక్కడ బొత్స పని అయిపోయినట్టేనని చంద్రబాబు పేర్కొన్నారు. మంత్రి బొత్స స్థాయిని మరిచి ప్రధానమంత్రి మోడీ పైన విమర్శలు చేయడం సరికాదన్నారు. బొత్సకు దమ్ముంటే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని విమర్శించాలని సవాల్ విసిరారు. విజయనగరం జిల్లాలో ఈ ఎన్నికలతో బొత్స కుటుంబానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. బొత్స చేతకాని తనం వల్లనే విశాఖలో విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి తదితర నాయకులు అక్రమ భూ దందాలకు పాల్పడుతున్నారన్నారు. కరెంటు చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు, మద్యం ధరలను పెంచి సామాన్యుడి బతుకులతో ఆడుకున్న జగన్‌కు రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. గతంలో కోడికత్తి, ఇప్పుడు గులకరాయి డ్రామాలాడుతున్న జగన్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. పొరపాటున జగన్‌కి ఓటు వేస్తే మన ఇళ్లకు కూడా గోడలు వస్తాయన్నారు. కిమిడి నాగార్జునకు తెలుగుదేశం పార్టీలో ఉన్నత స్థానం కల్పించి ఉజ్వల భవిష్యత్ అందిస్తామని చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలపైన జరుగుతున్న దాడులకు త్వరలోనే తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి కిమిడి కళా వెంకటరావు, ఎం.పి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు, తెలుగుదేశం నాయకులు కిమిడి నాగార్జున, కె.త్రిమూర్తులు రాజు, గద్దె బాబూరావు, రౌతు కామునాయుడు, కిమిడి మల్లిక్ నాయుడు, దన్నాన రామచంద్రుడుతో పాటు కూటమికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా తదితరులు పాల్గొన్నారు.

**దుష్ట పాలనకు అంతం చేయండి :కురుపాం సభలో చంద్రబాబు**

జగన్మోహన్‌రెడ్డి దుష్ట పాలన అంతం చేయాలని టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం కురుపాంలో జరిగిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడుతూ సైకో జగన్మోహన్‌రెడ్డి దుష్ట పాలన ఇంకెన్నాళ్లో సాగదని స్పష్టం చేశారు. జగన్ పాలనకు మరో మూడు రోజులు మాత్రమే ఉందని ఆక్షేపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ఆయన అన్నారు. తన మొదటి సంతకం యువతకు ఉద్యోగ కల్పన కల్పించే డిఎస్సీ పైనే ఉంటుందని పేర్కొన్నారు. భూ చట్టం పేరిట జగన్ ప్రజలభూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపిస్తూ దీనిని అందరూ ఖండించాలని ఆయన అన్నారు. భూ చట్టానికి సంబంధించిన పత్రాలను ఆయన ఈ సందర్భంగా చించి దగ్ధం చేశారు. అలాగే సూపర్‌సిక్స్ పథకాల గురించి ఆయన ప్రజలకు వివరించారు.

బాబు వస్తేనే జాబు వస్తుందనే నినాదంతో సభను దద్దరిల్లించారు. కురుపాం నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యమని ఆయన అన్నారు. జగదీశ్వరి గెలిస్తే గుమ్మడి గెడ్డ రిజర్వాయర్ కురుపాం గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస మండలాలకు తాగునీరు సౌకర్యం కల్పిస్తామని అలాగే ఏనుగుల సమస్యను పరిష్కరిస్తానని, గుమ్మగెడ్డపై వంతెనను నిర్మిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీత, ఎమ్మెల్యే అభ్యర్థి తోయక జగదీశ్వరి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేశ్‌దేవ్‌తో పాటు కూటమికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# 3 దశల్లో ఎవరికెంత?

## ఆధిక్యతలో వ్యక్తమవుతున్న భిన్నాభిప్రాయాలు

## ఇండియా కూటమికి అంతంతమాత్రమే అంటున్న పరిశీలకులు

**న్యూఢిల్లీ, మే 9:** దేశ సార్వత్రిక ఎన్నికల సమరంలో గెలిచేదెవరు.. కేంద్రంలో అధికారం చేపట్టేదెవరు.. ఇప్పటికే మూడు విడతల్లో సగానికిపైగా లోక్‌సభ స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. మొదటి మూడు విడతల్లో ఎవరిది ఆధిపత్యం అనే దానిపై తీవ్ర చర్చ జరుగుతోంది. మొదటి మూడు విడతల్లో పోలింగ్ తక్కువ నమోదైంది. బిజెపి ఈ మూడు విడతల్లో ఎదురుదెబ్బ తగిలిందని ఇండియా కూటమి ఆరోపిస్తుంటే.. ఎన్డీయే బలం గతం కంటే పెరిగింది.. ఇండియా కూటమికి గతంలో వచ్చిన సీట్లు రావంటూ బిజెపి చెబుతోంది. ఈ క్రమంలో మొదటి మూడు విడతల్లో ఎవరిది ఆధిపత్యం అనే విషయంలో భిన్నమైన అభిప్రాయాలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఇండియా కూటమి అధికారంలోకి రావాలంటే ఈ మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు గెలుచుకోగలిగితేనే కేంద్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుందని, రానున్న నాలుగు విడతల ఎన్నికల్లో ఒక్క తెలంగాణ మినహా మిగతా చోట్ల ఇండియా కూటమికి ఎక్కువ మొత్తంలో సీట్లు గెలిచే అవకాశం లేనట్లు తెలుస్తోంది.

**ఇండియాకు ప్లస్ ఇవే..!**

మొదటి మూడు విడతల్లోనే కర్ణాటక, తమిళనాడు, కేరళలోని అన్ని స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. గత ఎన్నికల్లో తమిళనాడు, కేరళలో ఇండియా కూటమి పక్షాలు ఎక్కువ సీట్లు గెలవగా.. ఎన్డీయే కూటమి కర్ణాటకలో మాత్రమే ప్రభావం చూపించింది. ప్రస్తుతం కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో ఈ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు జరిగినట్లు తెలుస్తోంది. కర్ణాటక, తమిళనాడు, కేరళలోని మొత్తం స్థానాలతోపాటు మహారాష్ట్రలో 48 స్థానాలకు గానూ 24 స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. 112 స్థానాల్లో ఇండియా కూటమి కనీసం వంద స్థానాలకుపైగా గెలుచుకోగలుగుతుందని అంచనా వేస్తున్నారు. కేరళ, తమిళనాడులో కలిపి 59 స్థానాల్లో క్లీన్‌స్వీప్ చేసే అవకాశం ఉందని హస్తం పార్టీ అంచనా వేస్తోంది. మూడు విడతల్లో దాదాపు 150 సీట్లు సాధిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అదే జరిగితే ఇండియా కూటమి మరో నాలుగు విడతల్లో జరగనున్న 260 స్థానాల్లో 100 నుంచి 120 స్థానాలు గెలుచుకుంటే అధికారంలోకి రావొచ్చని అంచనా వేస్తున్నారు.

**ఎన్డీయే ధీమా..**

మొదటి మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో కర్ణాటక, కేరళ, తమిళనాడులో ఇండియా కూటమి ఎక్కువ సీట్లు గెలిచే అవకాశం ఉంది. అదే సమయంలో గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, అసోం, ఉత్తరాఖండ్, యుపిలో బిజెపి బలంగా ఉంది. ఈ రాష్ట్రాల్లో 127 స్థానాలు ఉన్నాయి. వీటిలో వందకు పైగా గెలుస్తామని ఎన్డీయే నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అలాగే తమిళనాడులో ఎన్డీయే కూటమి 5 నుంచి 10 స్థానాలు సాధిస్తుందని, కర్ణాటకలో 15కు పైగా సీట్లు వస్తాయని అంచనా వేస్తోంది. మిగతా రాష్ట్రాల్లో ఓ పది సీట్లు గెలిచినా.. 130 నుంచి 140 వరకు గెలుస్తామనే ధీమాలో ఎన్డీయే కూటమి నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. తరువాత నాలుగు విడతల్లో జరగనున్న 260 స్థానాల్లో కనీసం 150 స్థానాల్లో గెలిచినా అధికారంలోకి ఢోకా లేదని బిజెపి నేతలు అంచనా వేస్తున్నారు.

తరువాతి నాలుగు విడతలే కీలకం..

నాలుగు, ఐదు, ఆరు, ఏడు విడతల్లో ఎన్నికల్లో జరగనున్న రాష్ట్రాల జాబితాలో జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, పంజాబ్, తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోనే 54 స్థానాలు ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో 25 స్థానాలు ఉండగా.. ఇక్కడ టిడిపితో కలిసి బిజెపి పోటీ చేస్తోంది. ఎన్డీయే కూటమికి ఎపిలో ఎక్కువ స్థానాలు వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్ హోరాహోరీ తలపడుతుండగా డబుల్ డిజిట్ సాధిస్తామని బిజెపి నేతలు చెబుతున్నా.. కనీసం 6 నుంచి 7 స్థానాలు తప్పకుండా సాధిస్తామని కమలం నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



గురువారం రాష్ట్రపతి ముర్ము చేతులమీదుగా పద్మవిభూషణ్ అందుకొంటున్న అలనాటి ప్రముఖ నటి వైజయంతి మాల

# 'పద్మవిభూషణ్' అందుకొన్న చిరంజీవి

>> పురస్కారం అందుకున్నారు. గురువారం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిరంజీవికి పద్మ విభూషణ్ పురస్కారం ప్రధానంచేసారు. ఈకార్యక్రమంలో ఆయన తనయుడు రామ్‌చరణ్, ఉపాసనతోపాటు కుటుంబసభ్యులు హాజరయ్యారు. గతంలో ఆయన్ను పద్మభూషణ్ అవార్డుతో సత్కరించిన సంగతి తెలిసిందే. భారత గణతంత్ర దినోత్సవం రోజున దేశంలోని పలు రంగాలకు చెందిన ప్రముఖులకు కేంద్రప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డులప్రధానోత్సవం రెండో విడత కార్యక్రమం పూర్తయింది. నటుడు చిరంజీవితోపాటు ప్రఖ్యాత నత్యకళాకారిణి సీనియర్ నటీమణి వైజయంతిమాలబాలి రాష్ట్రపతి నుంచి పద్మవిభూషణ్‌పురస్కారం అందుకోసగా సుప్రీంకోర్టు తొలిమహిళా జడ్జి దివంగత ఎం ఫాతిమా బీవీ, హోర్మస్జీ ఎస్ కామా పద్మభూషణ్ అవార్డులను అందుకున్నారు. ఈ ఏడాది మొత్తం 132 పద్మపురస్కారాలనుప్రకటించగా వీటిలో ఐదు పద్మవిభూషణ్, 17 పద్మభూషణ్, 110 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి. ఏప్రిల్ 22న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడుతోపాటు సగం మందికి పురస్కారాలు ప్రధానంచేసిన రాష్ట్రపతి మిగిలినవారికి గురువారంఅందచేసారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కేంద్రవిదేశాంగమంత్రి జైశంకర్‌తోపాటు పలువురు ప్రముఖులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# న్యాయం వైపా.. నేరం వైపా?

>> ఉన్నాయి. బాబాయిని చంపిన హంతకులనే కర్నూలులో మూడు రోజులు ఎంపి అవినాష్‌ను పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించి సిఎం కాపాడారని, సిబిఐ కూడా ఏమీ పీకలేకపోయిందన్నారు. అధికారమిచ్చింది ఆయన్ను కాపాడటానికేనా? ప్రజలు న్యాయాన్ని గెలిపించాలన్నారు. రామలక్ష్మణులు ఎలాగో వైఎస్ఆర్, వివేకా అలాగని ఆమె అన్నారు. న్యాయం వైపు మీ రాజశేఖర్‌రెడ్డి బిడ్డ షర్మిళ నిలబడిందని, మీరు ఆలోచించి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వైఎస్ వివేకా సతీమణి వైఎస్ సౌభాగ్యమ్మ మాట్లాడుతూ న్యాయం కోసం వైఎస్ షర్మిల, సునీత కొంగుచాచి అడుగుతున్నారని, వారిపక్షాన నిలబడి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ప్రతినిధి నర్రెడ్డి తులసిరెడ్డి, వివేకా కుమార్తె వైఎస్ సునీత, కాంగ్రెస్ పార్టీ పులివెందుల అభ్యర్థి ధ్రువకుమార్‌రెడ్డి, నర్రెడ్డి శివప్రకాష్‌రెడ్డి, నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, బోనాల బాబురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తీర్పు రిజర్వు

>> సమాధానం రాబట్టలని, అయినప్పటికి నిధుల విడుదలను నియంత్రించడం, లబ్దిదారుల హక్కులకు భంగం కలిగించడమని పిటిషనరు తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. అయిదేళ్లుగా కొనసాగుతున్న పథకాలకు చివరిలో నియంత్రణ సరికాదన్నారు., ఈ విషయంలోఈ కేసులో పిటిషనర్లుతరపువాదనలు విన్న తరువాత తీర్పును రిజర్వు చేసామని హైకోర్టు తెలిపింది.

# కేసు నమోదు

>> ఆయన వైకాంగ్రెస్ సోషల్ మీడియాలో విపక్షనేతపై అనేక పోస్టింగులకు అవకాశం కల్పించారన్న టిడిపి ఫిర్యాదు చేసింది. భార్గవ్‌రెడ్డిపై టిడిపి పలు అభియోగాలు చేస్తోంది. ఇటీవల ఆ పార్టీ నేత వర్లరామయ్యపై ఇసికి లేఖ రాయడం ద్వారాను, వ్యక్తిగతంగాను భార్గవరెడ్డిపై కేసు నమోదు చేసారు.

# సెప్టెంబరు, అక్టోబరులో శ్రీలంక అధ్యక్ష ఎన్నికలు

**కొలంబో, మే 9:** శ్రీలంక అధ్యక్షపదవికి ఎన్నికలు ఈ ఏడాదిలోనే నిర్వహిస్తామని ఆదేశ ఎన్నికల సంఘంప్రకటించింది. ఇందుకు సంబంధించి దేశంలో అధనయక్ష ఎన్నికలు సెప్టెంబరు 17, అక్టోబరు 16 తేదీల్లో జరుగుతాయని శ్రీలంక ఎన్నికల సంఘం ప్రకటన విడుదలచేసింది. రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనలను అనుసరించి అధ్యక్షపదవికిఎన్నికలప్రక్రియ కొనసాగుతుందని వెల్లడించింది. అంతకుముందు 2019లో ఎన్నికలు జరిగాయి.

గోటబయ రాజపక్స ఆనాడు భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. అయితే 2022 జులైనెలలో ఆర్థిక సంక్షోభం కారణంగా రాజపక్ష అధ్యక్షపదవికి రాజీనామాచేసారు. దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో నిరసనలు ఎదురుకావడంతో రాజపక్ష విదేశాలకు పయనం కట్టారు. రణిల్ విక్రమ్‌సింఘే అధ్యక్షుడుగామిగిలిన కాలానికి బాధ్యతలు స్వీకరించారు. ఆయన పదవీకాలం ఈఏడాది నవంబరుతోముగుస్తుంది.

## వారం - వర్జ్యం

తేది : 10-05-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
తదియ రా.2.51, రోహిణి, ఉ.10.46
వర్జ్యం సా.4.15-5.49,
దు.సా.ఉ.8.20-9.11,మ.12.38-1.29
శుభసమయం ఉ.5.38-5.57,
సా.8.55-11.01
రాహుకాలం - ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు.

**వృషభం :** కొన్ని అవకాశాలు అనుకోకుండా లభిస్తాయి. సమస్యల నుండి బయటపడతారు.

**మిథునం:** వృత్తి వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. బాధ్యతలు పెరుగుతాయి.

**కర్కాటకం :** ముఖ్యమైన పనులలో తొందరపాటు వద్దు. బంధువుల సహాయ సహకారాలు అందుకుంటారు.

**సింహం :** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. ధనలాభం పొందుతారు.

**కన్య :** ఋణాలు తీరతాయి. నూతన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**తుల :** దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. ముఖ్యమైన పనులలో జాప్యం జరుగుతుంది.

**వృశ్చికం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. కొత్త విద్యలపై ఆసక్తి చూపుతారు.

**ధనుస్సు:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**మకరం :** వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**కుంభం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**మీనం :** ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైనా మిత్రుల సహాయం లభిస్తుంది. వివాదాలకు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలే

>> చడం లేదనే విమర్శలు రావడం తీవ్రంగా పరిగణించే విషయం అన్నారు. రాయలసీమలోని రెండు జిల్లాలు, ఉత్తరాంధ్ర, కోస్తా, గోదావరి జిల్లాలోని జరిగిన సంఘటనలను పేర్కొని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లు, ఎస్పీలకు ఆదేశాలు జారీ చేసింది. పోలింగ్‌కు నాలుగు రోజులు మాత్రమే సమయం ఉండటంతో ఎన్నికల కమిషన్ అప్రమత్తమైంది. ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల సమయంలో డీబీటీ పథకాల అమలుపై ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి ఈసీ లేఖ రాసింది. ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందే బటన్ నొక్కి వివిధ పథకాలకు నిధులు విడుదల చేశారన్న ఎన్నికల కమిషన్ రెండు రోజుల్లో లబ్ధిదారుల ఖాతాలకు వెళ్లాల్సిన నిధులు ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో చేరలేదని పేర్కొంది. లబ్ధిదారుల ఖాతాలకు నిధుల జమలో జరిగిన జాప్యంపై వివరణతో కూడిన నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఖాతాలకు నిధులను జమ చేయడంలో జరిగిన జాప్యంపై రేపటిలోగా నివేదక ఇవ్వాలని సీఎస్‌కు ఇసి ఆదేశాలు జారీ చేసింది. మొత్తం ఆరు పథకాలకు ఎపుడెప్పుడు బటన్ నొక్కారనే విషయమై జాబితాను లేఖలో ప్రస్తావించినట్లు తెలిపారు, మొత్తంగా ఆరు పథకాలకు సంబంధించి రూ.14,165.66 కోట్లకు బటన్ నొక్కారని పేర్కొంది. ప్రచారంలో పూర్తైన తర్వాత పోలింగ్‌కు ముందు 11,12వ తేదీల్లో నిధుల విడుదలయ్యేలా చేశారన్న సమాచారం తమకు ఉందని లేఖలో ఇసి వెల్లడించింది.

పోలింగ్‌కు ముందు లబ్ధిదారుల ఖాతాలకు నిధుల విడుదల చేయడం కోడ్ ఉల్లంఘనే అవుతుందని తెలిపింది. అయితే, ఎన్నికల కోడ్ ముగిశాక లబ్ధిదారుల ఖాతాలకు నిధులు జమ చేయాలని ఆదేశించింది ఎన్నికల కమిషన్. ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ ముగిసిన తర్వాతే..సంక్షేమ పథకాలకు సంబంధించిన సొమ్మును లబ్ధిదారుల ఖాతాల్లోకి ట్రాన్స్‌ఫర్ చేసుకోవాలని సూచించింది ఎన్నికల కమిషన్.సంక్షేమ పథకాల్లో లబ్ధిదారులకు పోలింగ్ తేదీ తర్వాత నగదు జమ చేసుకోవచ్చని ఏపీ హైకోర్టుకు తెలిపింది ఎన్నికల సంఘం. సంక్షేమ పథకాల లబ్ధిదారులకు నగదు. జమ చేయకుండా ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలు సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. వైఎస్సార్ ఆసరా, జగనన్న చేయూత లబ్ధిదారులకు నగదు జమ చేయకుండా ఇసి ఆదేశాలు ఇచ్చినట్టు కోర్టు దృష్టికి పిటిషనర్ తీసుకెళ్లారు దీనిపై స్పందించిన ఇసి..పోలింగ్ తేదీ తర్వాత నగదు ట్రాన్స్ ఫర్ చేసుకోవాలని కోర్టుకు వివరించామన్నారు.

10-5Pg-I-3exHMNWJQE.qxd:10-5Pg-I-3exHMNWJQE.qxd 10/05/24 12:05 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com    WWW.VAARTHA.COM    అనంతపురం    fb.com/vaartha

Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

10-5-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 100 పేజీలు: 8+8 వెల: 6.50


18 యేళ్లకే ట్రంప్ చిన్న కొడుకు రాజకీయాల్లోకి

3 దశల పోలింగ్ ఫలితాలు పసిగట్టిన మోడీ: పవార్








గురువారం ప్రముఖ నటుడు చిరంజీవికి పద్మవిభూషణ్ పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

## 'పద్మవిభూషణ్' అందుకొన్న చిరంజీవి

### రెండోవిడత 'పద్మ' అవార్డులు ప్రదానం చేసిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, మే 9:** నాలుగుదశాబ్దాల సినీరంగ అనుభవంతో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న నటుడు మెగాస్టార్‌చిరంజీవి సినీపరిశ్రమకు చేసిన కృషికి గుర్తింపుగా దేశంలో రెండో అత్యున్నతమైన పద్మవిభూషణ్ >>2





గురువారం చీపురుపల్లి బహిరంగసభలో మాట్లాడుతున్న టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు. సభకు అసంఖ్యాకంగా హాజరైన జనసందోహం

### జగన్ అరాచక పాలనకు ఓటుతో బుద్ధి చెప్పండి

### ల్యాండ్‌యాక్ట్‌తో ప్రజలకు దగా

### కూటమి రాగానే 'సూపర్‌సిక్స్' అమలు చేస్తాం

### చీపురుపల్లి బహిరంగసభలో చంద్రబాబు నాయుడు

## హింసా రాజకీయాలకు ఇక చరమగీతం

**కురుపాం,చీపురుపల్లి (ఉమ్మడి విజయనగరం జిల్లా) మే 9 ప్రభాతవార్త :** వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో నెలకొన్న హింస, హత్య రాజకీయాలకు ప్రజలు తమ ఓట్లతోనే బుద్ధి చెప్పి చమర గీతం పాడాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా ఆయన గురువారం చీపురుపల్లి బహిరంగ సభలో మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో రాష్ట్రంలో నెలకొన్న హింస, హత్య అరాచక పాలనకు వజ్రాయుధం లాంటి ఓటుతో బుద్ధి చెప్పాలని, జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి సాగనంపాలని ప్రజలను కోరారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఇసుక, మద్యం, భూముల ఆక్రమణలుతప్ప మరొకటి లేదని ఆరో >>2

## బాబుతోనే ఎపికి భవిష్యత్తు

### కేంద్రంలో మోడీ ప్రధాని కావలసిందే..

### కుప్పంలో పిఎంకెనేత అన్బుమణి రాందాస్

**కుప్పం, మే 9 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సిఎం అయితేనే ఆంధ్రాకు భవిష్యత్తు ఉంటుందని మాజీ కేంద్ర ఆరోగ్యశాఖ సహాయమంత్రి, పాట్టాళి మక్కళ్ కచ్చి(పిఎంకె) పార్టీ అధినేత, ఎంపి అను ్బమణి రాందాస్ పేర్కొన్నారు. గురువారం కుప్పంలో జరిగిన వన్నియకులక్షత్రియుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రస ంగించారు. కేంద్రంలో మరలా ప్రధాని మోడీ, ఆంధ్రాలో చంద్రబాబు రావాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆంధ్రాలోని ప్రజల పక్షాన చంద్రబాబు పోరాటం చేస్తున్నారన్నారు. కుప్పం ఒకప్పుడు తమిళనాడులోని రామనాథపురంలాగా పనిష్మెంట్ ఏరియాగా ఉండేదన్నారు. అలాంటి కుప్పంలో 1989లో తొలిసారి చంద్రబాబు ఎమ్మెల్యేగా ఎన్నికై అనంతరం మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. దేశంలోనే తొలిసారి కుప్పంలో ఇజ్రాయిల్ టెక్నాలజీని పరిచయం చేసిన వ్యక్తి చంద్రబాబేనన్నారు.

చంద్రబాబు ముఖ్యమంత్రి కాకముందు హైదరాబాద్ ఎలా ఉండేది ఆయన సిఎం అయ్యాక ఎలా అభివృద్ధి చేశారో చూస్తే తెలుస్తుందన్నారు. 1952సం॥కు ముందు ఆంధ్ర ప్రాంతం, మైసూరు ప్రాంతం అంతా మద్రాసు ప్రెసిడెన్సీలో ఉండేదన్నారు. ఏ పని కావాలన్నా అప్పట్లో ప్రజలు మద్రాసుకు వచ్చేవారన్నారు. 1953లో ఆంధ్ర రాష్ట్రం భాషాప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిందన్నారు. తదనంతరం అంచెలంచెలుగా ఆంధ్రా అభివృద్ధి చెందిందన్నారు. ఆంధ్ర రాజకీయాల్లో ప్రస్తుత తరుణంలో మార్పు రావాల్సి న అవసరం ఉందన్నారు. ఆంధ్ర ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు సిఎం అయితే నెలకు 4వేల పింఛను, 18-59 ఏళ్ల మహిళలకు ప్రతినెలా



గురువారం కుప్పంలో వన్నియకులక్షత్రియుల సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీ కేంద్రమంత్రి అన్బుమణి రాందాస్

1500రూ.లు, మహిళలకు ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు, రైతులకు ఏటా ఇరవై వేల సాయం అందిస్తారన్నారు.

చదువుకునే ప్రతి పిల్లాడికి ఏటా 15వేలు ఇస్తారన్నారు. చంద్రబాబు నాయుడు కుప్పం రైతులు, ప్రజల కోసం 2 టిఎంసిల కృష్ణా జలాలను తీసుకు వస్తారని పేర్కొన్నారు. చం ద్రబాబు పాలనలో ప్రజలకు మంచి జరుగుతుందని తాము విశ్వసిస్తామన్నారు. కుప్పం ప్రజలు ముఖ్యమంత్రి కావాలా, సాధారణ ఎమ్మెల్యే కావాలా అని తేల్చుకో వాలని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ చంద్రబాబుపై వన్నియకుల క్షత్రియుల్లో ఉన్న ప్రేమాభిమానాలు ఈ సమావేశంతో రుజువైందన్నారు. వన్నియకు లక్షత్రియులను విద్యారంగంలో చంద్రబాబు >>2

## సంక్షేమ పథకాల నిధుల నిలిపివేతపై తీర్పు రిజర్వు

**విజయవాడ,వేం9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఉన్నందున సంక్షేమ పథకాలు ఆపేయాలంటూ ఎలక్షన్ కమీషన్ ఇచ్చిన ఆదేశాలపై పలువురు లంచ్‌మోషన్ పిటిషన్లు దాఖలు చేసారు.దీనిపై గురువారం విచారణ జరిపిన హైకోర్టు ఎన్నికల సంఘం వివరణ తరువాత తీర్పును రిజర్వు చేసింది. ఇప్పుడు సంక్షేమ పథకాలను వాయిదా వేయడం వలన లబ్దిదారులు నష్టపోతారని,ఒక విధాన క్రమంలో చివరి విడుత నిధులను నిలిపివేయడం సరికాదని పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదించారు.జనవరి- మార్చి మధ్యంలో ఆయా సంక్షేమ పథకాలకు బటన్లు నొక్కినప్పుడు ఎన్నికల మందు నిధులు ఎలా విడుదల చేస్తారని విచారణ సందర్భంగా ఇసి తరపు న్యాయవాదివాదించారు.ఈ విషయంలో మొదట తాము నిధులు జూన్ ఆరు తరువాత విడుదల చేయాలన్నమని, ప్రభుత్వ విజ్ఞప్తితో పోలింగ్ ముగిసిన తరువాత విడుదలకు అనుమతినిచ్చామని ఇసి వివరించింది.ఈ అంశంలో కొన్ని సాంకేతిక ఇబ్బందులు ఉండవచ్చునే విషయం గ్రహించాలని పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదించారు.
ఇసి ప్రభుత్వం నుంచి ఈ విషయంలో >>2

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలే



### సిఇఒ ఎంకె మీనా హెచ్చరిక

### సంక్షేమ నిధులపై సిఎస్‌ను వివరణ అడిగా

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా, పక్షపాతంగా ఉంటున్నారని అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తామని ఎపి ఎన్నికల ప్రధాన అధికారి (సిఇఒ) ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు.ఈ విషయంలో ఎన్నికల కమీషన్ విధి,విధానాలను కచ్చితంగా పాటించాలన్నారు. నిష్పక్షపాతంగా ఉండకపోతే చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చింది. సంఘటన జరిగిన తరువాత కూడా సరిగా స్పందించడం లేదని ఇసి పేర్కొంది. రాయలసీమలోని రెండు జిల్లాలు, ఉత్తరాంధ్ర, కోస్తా, గోదావరి జిల్లాలోని ఒక్కో ఎస్పీకి హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. ముఖేష్‌కుమార్ మీనా మీడియాతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు పక్షపాతంగా వ్యవహరిస్తుండంటంతో వారికి ఎన్నికల కమిషన్ వార్నింగ్ ఇచ్చినట్లు తెలిపారు. నాలుగు జిల్లాల కలెక్టర్లు, ఐదు జిల్లాల ఎస్పీలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులు పరిశీలిస్తున్నామన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా, పక్షపాతంగా ఉంటున్నట్లు వారిపై అభియోగాలు వచ్చాయని, రుజువైతే చర్యలుంటాయన్నారు. నిష్పక్షపాతంగా ఉండకపోతే చర్యలు తప్పవని తెల్చిచెప్పింది. ఎక్కడైన అవాంఛనీయ సంఘటన జరిగిన తరువాతకూడా అధికారులుసరిగా స్పందిం >>2

## ఏ ఫ్రంట్ కూడా మోడీకి ప్రత్యామ్నాయంగా లేదు

### రిజర్వేషన్స్ అంశంపై కాంగ్రెస్ తప్పడు ప్రచారాలు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్,మే 9 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ విమర్శించేందుకు ఏం లేదు, అందుకే దుష్ప్రచారాలు చేస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఎల్‌బి స్టేడియంలో జరిగే ఏర్పాట్లను కిషన్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. శుక్రవారం ఉదయం నారాయణపేట సభలో పాల్గొని, సాయంత్రం ఎల్‌బి స్టేడియంలో సభలో మోడి పాల్గొంటారన్నారు. తెలంగాణ సమాజాన్ని ఉద్దేశించి మోడి ప్రసంగిస్తారని, ఎన్నికల సందేశాన్ని ఇస్తారన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఎన్నికల జిమ్మిక్కులు చేస్తూ బట్టకాల్చి మొహం మీద పడేసే ప్రయత్నం చేస్తున్నాయ న్నారు. కెసిఆర్ మాటలు ప్రజలు సీరియస్‌గా తీసుకోవడం లేదని, నవ్వుకుంటున్నారన్నారు. గాడిదగుడ్డు ప్రచారం కాంగ్రెస్ పార్టీకే పరిమితం అవుతుందని, తెలంగాణ ప్రజలు ఎవరూ దాన్ని పట్టించుకోవడం లేదన్నారు. హైకమాండ్ ఆదేశాలతో 17 పార్లమెంటు నియోకవర్గాల్లో ప్రజలను కలిశామన్నారు. ఎన్ని తప్పుడు ఆరోపణలు, ప్రచారాలు చేసిన, బిజెపి పార్టీకి నాకు ఢోకా లేదన్నారు.

అండర్ కరెంటు, ఓపెన్ కరెంటు ఉందన్నారు. ప్రజలు బిజెపికి ఓటేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్తున్నారన్నారు. తెలంగాణకు ఇది కీలకమైన సభ అన్నారు. ఐదు పార్లమెంటు నియోజకవర్గాలకు చెందిన అభ్యర్థులు ఈ సభలో పాల్గొంటున్నారన్నారు. గ్రేటర్ హైదరాబాద్ ప్రజలు, యువత అందరు సభకు రావాలన్నారు. మోడికి మనమంతా అండగా నిలబడాల్సి న అవసరం ఉందన్నారు. ఏ ఫ్రంట్ కూడా మోడికి ప్రత్యామ్యాయం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ విమర్శించేందుకు ఏం లేదు, అందుకు దుష్ప్రచారం చేస్తుందని, రిజర్వేషన్స్ అంశంపైన కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు చేసిందన్నారు.

## న్యాయం వైపా.. నేరం వైపా?

### ప్రజాకోర్టులో న్యాయం కోసం వచ్చాం

### హంతకుడిని కాపాడుతున్న సిఎం జగన్

### పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ

**పులివెందుల, మే 9, ప్రభాతవార్త :** జిల్లాలోని ప్రజలు, పులివెందులలోని ప్రజలు న్యాయం వైపు నిలుస్తారో లేక నేరం వైపు నిలుస్తారో.. ఆలోచించి ఓటు అనేఆయుధంతో తీర్పు ఇవ్వాలని, ఐదేళ్లుగా పోరాడినా న్యాయం జరగకనే ప్రజాకోర్టులో న్యాయం కోసం నిలబడ్డానని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పులివెందులలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండు రోజుల క్రితం జరిగిన ఇంటర్వ్యూలో కజిన్ కజిన్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలని చెప్పారని, కానీ సొంత చిన్నాన్న హత్య చేయబడితే దాని న్యాయం కోసం జరుగుతున్న ఎన్నికలన్నారు. ఒకప్పుడు అన్నకోసం పాదయాత్ర చేశా.. ఇప్పుడు న్యాయం కోసం నిలబడ్డానని, న్యాయం గెలుస్తుందా? నేరం గెలుస్తుందా? అని ప్రపంచమంతా చూస్తోందన్నారు. జగనన్నకు కడప పార్లమెంట్ అభ్యర్థిగా నిలబెట్టడానికి హంతకుడైన వైఎస్ అవినాష్‌రెడ్డి తప్ప ఇంకొక మగాడు దొరకలేదా అని ఘాటుగా విమర్శించారు. పులి కడుపున పులేపుడుతుందని, ఎవరికీ భయపడేప్రసక్తే లేదన్నారు. వైఎస్ఆర్, వివేకా లాగా తాను ఎప్పటికీ మీ



గురువారం పులివెందులలో రోడ్‌షోలో షర్మిల

మధ్యనే ఉండి సేవ చేసుకునే భాగ్యం నాకు కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్ అవినాష్‌రెడ్డి నిందితుడని సిబిఐ చేసిన ఆరోపణల ప్రకారమే మాట్లాడుతున్నామన్నారు. కాల్ రికార్డ్స్, గూగుల్ టేక్స్ వంటి ఆధారాలన్నీ >>2

## సజ్జల భార్గవరెడ్డిపై సిఐడి కేసు నమోదు

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** సజ్జల భార్గవరెడ్డిపై సిఐడి అధికారులు కేసు నమోదు వేసారు. వైకాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుపై అసత్య ప్రచారం చేస్తున్నారంటూ ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసారు.దీనిపై స్పందించిన ఇసి కేసు నమోదు చేయాలని సిఐడిని ఆదేశించింది. ఇసి ఆదేశాలతో 171ఎఫ్, 171జి.505(2). రెడ్ విత్120బీ ఐపీఎస్ సెక్షన్ల ప్రకారం సిఐడి కేసు నమోదు చేసింది. సిఎం జగన్‌పై అసత్య ప్రచారం చేస్తున్నారనే ఫిర్యాదు మేరకు చంద్రబాబు,ఆయన కుమారుడు నారా లోకేష్ ఎన్నికల సంఘం ఇప్పటికే కేసు నమోదు చేయాలని ఆదేశించింది. దీనిపై సిఐడి కేసు నమోదు చేసి విచారిస్తుంది.ఇక సిఐడి తాజాగా కేసు నమోదు చేసిన సజ్జల భార్గవ రెడ్డి వైఎస్సార్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు! >>2

వార్త

జీవితం ఒక క్షేత్రం. దాని ఫలసాయం నీవు నాటే విత్తుల మీద ఆధారపడి ఉంటుంది.

-బీచర్

# ఆదాయం మూరెడు,వ్యయం బారెడు

శక్తికి మించిన సహకారం కానీ, సహాయం కానీ చేయడం సమంజసంకాదంటారు. మోయలేని భారం తలకెత్తుకుంటే మొదటికే మోసం వస్తుందనే విషయం అందరికి తెలిసిందే. ఏదో ఒకటి,రెండు సందర్భాల్లో అయితే అర్థం చేసుకోవచ్చు. సమర్థించవచ్చు.కానీ అదే పనిగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోకుండా అందినకాడికి అప్పులు తెచ్చి ఖర్చుపెడితే అది వ్యక్తికి కానీ, వ్యవస్థకుకానీ, ప్రభుత్వానికి కానీ ఏదో ఒకనాటికి చేతులెత్తక తప్పదు. దివాలావైపు అడుగులు వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇదేమి కొత్త విషయం కాదు.అందరికి తెలిసిందే. ఎన్నో సంస్థలు ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొంది ఆ బాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. అంతెందుకు మొన్న పొరుగునున్న శ్రీలంక పాలకులు తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో ఆ దేశ పరిస్థితి ఏమైందో ఆ ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురయ్యారో అందరం చూశాం. ఇప్పటికీ ఆ దేశం ఆర్థిక సంక్షోభం నుంచి కోలుకోలేకపోతున్నది. అంతకుముందు కూడా ఎన్నో ఆఫ్రికా దేశాలు ఎంతటి దుర్భర పరిస్థితులు ఎదుర్కొన్నాయో తెలియందికాదు. మనదేశంలో ఎన్నో రాష్ట్రాలు ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో చేపడుతున్న కార్యక్రమాలు, వెచ్చిస్తున్న నిధులు, వస్తున్న ఆదాయం పరిగణనలోకి తీసుకొని లెక్కవేస్తే ఆర్థికనిపుణులే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగా ఉంది. జీతాలు ఇవ్వడానికే వెతుక్కోవలసిన దుస్థితి నెలకొన్నది. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో రెండు ప్రధాన పార్టీలు ముఖ్యంగా కూటమి నేతలు చేస్తున్న వాగ్దానాలు, హామీలు విస్తుపోయేలా చేస్తున్నాయి. అవన్నీ సంపూర్ణంగా పూర్తి చేయాలంటే ఎన్ని లక్షల కోట్లు వెచ్చించాల్సి వస్తుందో నేతలు ఆలోచించడం లేదు. ఇప్పటికీ రాబడి కన్నా ఖర్చు పెరిగిపోయింది. ఆదాయ వ్యయాల మధ్య అంతరాయం అందుకోలేని విధంగా పెరుగుతున్నది. ప్రతి అవసరానికి అప్పుల మీద అప్పులు చేయాల్సి వస్తున్నది. ఇప్పటికే రాష్ట్ర అప్పులు అన్ని కలిపి పది లక్షల కోట్లరూపాయలకుపైగా ఉండవచ్చునని అంచనా. వీటికి యేటా వేలాది రూపాయల వడ్డీ కడుతున్నారు. తెలంగాణలో ఇంతటి పరిస్థితి లేకపోయినా ఆర్థికంగా ఇబ్బందికరంగానే ఉంది. ఈ తరుణంలో నేతలు ఇచ్చిన హామీలన్నీ అమలు కావాలంటే ఎన్ని నిధులు కావాలో? ఎక్కడి నుంచి తెస్తారో అంతుపట్టకుండాపోతున్నది. మనది సంక్షేమ ప్రభుత్వం కనుక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాల్సిందే. దారిద్ర్యరేఖకు దిగువనున్న కోట్లాది మంది బడుగు, బలహీనవర్గాలకు చేయూతనివ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావు లేదు. ప్రజాస్వామ్యవాదులు ఎవరూ దీనిని వ్యతిరేకించరు. కానీ ఏ మేరకు సహాయ కార్యక్రమాలు అందించగలుగుతాం, వస్తున్న ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని హామీలు ఇవ్వాలి. ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి.కానీ ప్రస్తుతం అలాంటి ప్రయత్నాలు కానీ,ఆలోచనలు కానీ చేస్తున్నట్లు కన్పించడం లేదు. తెలంగాణ ప్రభుత్వాన్నే తీసుకుందాం. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసేందుకు నడుం కట్టింది. ఆరు గ్యారంటీల్లో ఐదింటిని అమలుకు శ్రీకారం చుట్టారు. నేడో, రేపో రైతు భరోసా పథకం కింద మిగిలిపోయిన రైతులకు నిధులు జమచేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ఆగస్టు 15నాటికి పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి పదేపదే హామీలు ఇవ్వడమే కాదు దేవుళ్లపై ప్రమాణం చేసి చెబుతున్నారు. మరొకపక్క గత ప్రభుత్వం తమకు ఖాళీ ఖజానాను అప్పగించడమేకాక లక్షలాది కోట్ల రూపాయల అప్పులు మిగిల్చిందని విమర్శలు సంధించారు. తెలంగాణ ఏర్పాటు నుంచి తాము అధికారంలోకి వచ్చేవరకు తొమ్మిదిన్నర యేళ్లలో రాష్ట్రఆర్థిక పరిస్థితికి సంబంధించి గణాంకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం మొన్న డిసెంబరులోనే శ్వేతపత్రం విడుదలచేసింది. వాస్తవంగా చూసినా పెరుగుతున్న ఖర్చులతో పోలిస్తే ఆదాయ వనరుల్లో అందుకు అనుగుణంగా పెరుగుదల లేని కారణంగా ద్రవ్యలోటు పెరిగింది. రాష్ట్రం మొత్తం అప్పులు దాదాపు ఆరులక్షల డెబ్బైఒక్కవేల కోట్లకుపైగా చేరుకున్నది. ఈ అప్పులతో యేటా రుణాలు తిరిగిచెల్లించే భారం 2014-15లో ఆరు వేల తొమ్మిదివందల యాభైనాలుగు కోట్లు కాగా, మొన్న ఆర్థిక సంవత్సరం నాటికి ముప్పైరెండువేల తొమ్మిదివందల ముప్పైతొమ్మిది కోట్లకు చేరింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీలు పూర్తి చేయడానికి ఎన్ని వేల కోట్ల రూపాయలు అవసరం అవుతుందో అంచనాలు వేస్తున్నారు. ఇందుకోసం కొత్తఅప్పులు చేయడం,లేక ఉన్నపథకాల్లో కోత విధించి అమలు చేయడమో వేచిచూడాల్సిందే. ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్లను ఆకర్షించేందుకు రకరకాల హామీలు గుప్పించారు, గుప్పిస్తున్నారు. ఏది ఏమైనా రెండు ప్రభుత్వాలూ శక్తికి మించిన అప్పులే చేశాయి.ఇప్పుడు హామీలన్నీ పూర్తి చేయాలంటే ఆ స్థాయిలో నిధులు సమకూర్చడం ఎలా సాధ్యమవుతుందనేది అందరిని వేధిస్తున్న ప్రశ్న. అప్పులు తేవడం, పన్నులు వేయడం తప్ప మరో మార్గం లేదు. అప్పులు తేవడంలో ఇప్పటికే పరాకాష్ఠకు చేరుకున్నాం. ఆదాయం పెంచుకునేందుకు ఇక మిగిలింది పన్నులే. ఉన్న పన్నులే ప్రజాజీవితాన్ని దుర్భరం చేస్తున్నాయి. ధరలు విపరీతంగా పెరిగాయి.ఇప్పటికైనా పాలకులు ఆర్థిక విధానాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే ముఖ్యమైన ప్రభుత్వ శాఖల్లో సమర్థులు, నిజాయితీపరులైన అధికారులను నియమించి కట్టుదిట్టం చేస్తే రెవెన్యూ రాబడి మరింత పెరిగే అవకాశం ఉంది.

దూరదృష్టి లేనివ్యక్తి ఉన్నతాశయాలు సాధించలేడు. గొప్ప పనులు చేపట్టలేడు.



ఉడ్రోవిల్సన్

అవసరానికి ఆదుకొనే మిత్రులున్న వ్యక్తి అదృష్టవంతుడు. కానీ మిత్రుల సహాయాన్ని స్వీకరించాల్సిన అవసరం రాని వ్యక్తి ఇంకా అదృష్టవంతుడు.



వార్విక్

## ప్రజావాక్కు



### మాతృభాషనే అమలు చేయాలి

కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు ప్రాథమిక స్థాయి నుంచే ఆంగ్లాన్ని విద్యాబోధన మాధ్యమంగా ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. తెలుగు రాష్ట్రాలు రెండూ ప్రాథమిక విద్యనుంచే ఆంగ్లమాధ్యమంలో బోధన ప్రవేశపెట్టేందుకు చర్యలు చేపడుతున్నాయి. జపాన్, ఐర్లాండ్, పోలాండ్, ఫిన్లాండ్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరుగుతోంది. భారత రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన విద్యాహక్కు చట్టం విభాగం 29(2)లో ఎలిమెంటరీస్థాయిలో వీలైనంతవరకుమాతృభాషా మాధ్యమాన్నే అమలుచేయాలని నిర్దేశించింది. నూతన జాతీయ విద్యా విధానం కూడా ఐదవతరగతి వరకు మాతృభాషలోనే బోధన జరగాలి అని చెబుతోంది. మాతృభాషలో విద్యాబోధన వల్ల విద్యార్థికి బోధన అంశం సమగ్రంగా అర్థమవుతుంది. నైపుణ్యాలు పెరుగుతాయి.

-ఎం.రామ్‌ప్రసాద్, కర్నూలు

### రాజకీయం తీరు మారాలి

నేటి రాజకీయాలలో ఆశయాలు కాస్త ఆవిరైపోతున్నాయి. సిద్ధాంతాలనుపరిశీలిస్తే అడుగంటిపోతున్నాయి.పార్టీ మారైనా సరే ఏదో ఒక ఎన్నికల్లో పోటీ చేసి సీటు సాధించాలి. ఇకపోటీకి పార్టీ ఏదైతేనేమి పదవి రాబట్టుకోవాల్సిన తీరు, మారిన రాజకీయాలు ప్రజలలో విరక్తిని కలిగిస్తున్నాయి. ఈ పరిస్థితికి ఎవరినీ నిందించి ప్రయోజనం లేదు. ప్రజలే రాజకీయ చైతన్యంతో వ్యవహరించిన రోజున ఈ కుహనా రాజకీయాలకు తెరపడుతుంది.మళ్లీ రాజకీయాల్లో పూర్వపు నైతిక విలువలకు కొత్త పునాది ఏర్పడుతుంది.

-టి. తులసీమోహన్, గుంటూరుజిల్లా

### భూ కబ్జాలను అరికట్టాలి

తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న భూముల విలువలతో భూకబ్జాదారులు కూడా ఎక్కువ అవుతున్నారు. మండలకేంద్రాలలో ఎంతోవిలువైన ఇళ్ల స్థలాలు, కాలనీలలోనిస్థలాలు కబ్జాదారులకు గురి అవుతున్నాయి. గత సంవత్సర కాలం నుండి ఇంటి స్థలాల యజమానులు భూకబ్జాలపై పోలీసు అధికారులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినకూడా ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. భూ కబ్జాల గురించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి బాధితులకు తగిన న్యాయం చేయాలి.

-ఆర్. రవీందర్, జనగామ

### ప్రతిపక్షం కాదు ప్రజలు ముఖ్యం

దేశంలో పేదరికం, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, మహిళలపై అత్యాచారాలు,అపజయాలు, హింస, అసమానతలను నిర్మూలించటంలో బిజెపి పాలకులు విఫలమయ్యారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో భాగంగా ప్రతిపక్ష నాయకులపై దర్యాప్తు సంస్థలతో దాడులు చేయిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీల ఆధీనంలో ఉన్న రాష్ట్రాలన్నింటిని స్వాధీనపరుచుకుని దేశంలో ఏక పార్టీ పాలన కిందకి వచ్చే పనులు చేస్తున్నారు. ఇలా చేయడం న్యాయమా అని ప్రశ్నిస్తున్న గొంతులను అధికార బలం ఉపయోగించి నొక్కేస్తున్నారు. దేశంలో ఎన్నో దారుణాలు, ఘోరాలు, శృతిమించి రాగానపడుతున్నాయి.

-ఎమ్. వినోద్, హైదరాబాద్

### ఉపాధి కల్పించాలి

జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా దేశంలో గ్రామాలలో నైపుణ్యం లేని పేదవారికి సంవత్సరంలో కనీసం 100 రోజుల పాటు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ, జాతీయ ఉపాధి పథకం ప్రపంచంలోనే అతిపెద్ద ఉపాధి పథకంగా పేరుగాంచింది.అయితే ఈపథకం ప్రవేశపెట్టి 18 సంవత్సరాలు పూర్తవున్నా, అనుకున్న లక్ష్యలను సాధించడంలో విఫలమయింది. ఈ పథకం కింద యేటా పదివేల కోట్ల రూపాయలు ఖర్చవుతున్నా దళారుల వ్యవస్థ, అధికారుల అవినీతి కారణంగా అంతిమంగా పేదప్రజలకు దొరికేది నామమాత్రపు రుసుము మాత్రమే అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పనికి తగిన కూలీ రేట్లు లేకా, సకాలంలో సకాలంలో కూలీడబ్బులు అందక, డబ్బుల కోసం బ్యాంకుల చుట్టూ తిరగలేక, పేద ప్రజలు పథకానికి ఒక నమస్కారం పెట్టి దూర ప్రాంతాలకు వలసపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### పెరుగుతున్న పర్యావరణ సమస్యలు

వైశాల్యంలో దేశంలోనే కీలక నగరంగా ఉన్న విశాఖపట్నం నేడు తీవ్రమైన పర్యావరణ సమస్యలను ఎదుర్కొంటోంది అని పలు నివేదికలు తెలియచేస్తున్నాయి. ఇప్పటికే ఉన్న కాలుష్యానికితోడు, ప్రైవేట్‌రంగంలోని పోర్టు నుండి వెలువడుతున్న కాలుష్యం గాజువాక, మల్కాపురం తదితరప్రాంతాలను పూర్తిగాకమ్మేయడం వలన ప్రజలు అనేక వ్యాధుల బారినపడుతున్నారు. విలీన ప్రాంతాల్లో రోడ్లు, మంచినీటి సదుపాయాలు, వీధిలైట్లు, డ్రైనేజీ వ్యవస్థ నేటికీ అధ్వాన్నంగా ఉన్నాయి.

-సి. రాజేందర్ , విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# మహిళా రైతుకు ఏదీ సాధికారత!

**వ్యవసాయంలో మహిళలకు సాధికారత కల్పించడం వల్ల మహిళలకే కాకుండా సమాజానికి, ఆర్థిక వ్యవస్థలకు, పర్యావరణానికి ప్రయోజనాలు ఉంటాయి. ఆహార భద్రత పెరుగుతుంది. మహిళలకు వనరుల శిక్షణ అందుబాటులో ఉన్నప్పుడు వ్యవసాయ ఉత్పాదకతను 20 శాతం వరకు పెంచవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆహార భద్రత మెరుగుపడుతుంది. వ్యక్తిగతంగానే కాకుండా వారి కుటుంబాలకు ఆదాయం ఆర్థిక అవకాశాలు పెరుగుతాయి. ఇది పేదరికాన్ని తగ్గించడానికి వారి శ్రేయస్సును మెరుగుపరచడానికి దోహదపడుతుంది. వారి కుటుంబానికి మెరుగైన పోషకాహారాన్ని అందిస్తుంది. పురుషుల కంటే పర్యావరణాన్ని ఎక్కువగా రక్షించగలరు.**

డి.జె.మోహన రావు

రెండువేల ఇరవైఆరు సంవత్సరాన్ని అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 2024 మే నెల రెండవ తేదీన ఆమోదించింది. అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరం 2026 అగ్రిఫుడ్ వ్యవస్థల్లో మహిళా రైతులు ఎదుర్కొంటున్న అడ్డంకులు, సవాళ్లకు వ్యతిరేకంగా సమర్థవంతమైన విధానాలు చర్యలను అవలంబించడానికి, వ్యవసాయంలో లింగ సమానత్వం, మహిళా సాధికారతకు ఒక వేదికగా ఉపయోగపడనుంది. ఆహారాన్ని ఉత్పత్తి చేయడం, ప్రాసెస్ చేయడం, పంపిణీ చేయడం, వినియోగించడం లాంటి మొత్తం ప్రక్రియలను అగ్రిఫుడ్ సిస్టం లేదా వ్యవసాయ ఆహార వ్యవస్థ అని అంటారు. ఇందులో వ్యవసాయ కార్యకలాపాలు,ఆహార ఉత్పత్తి, సరఫరా గొలుసులు, ఆహార ఎంపికలను ప్రభావితం చేసే సామాజిక, ఆర్థిక కారకాలు ఉంటాయి. ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్.ఎ.ఒ) 'ఆహార వ్యవసాయవ్యవస్థలో మహిళల స్థితి' పేరుతో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఈ వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా మహిళలకు ప్రధానంగా 15-24సంవత్సరాల వయసు గల యువతులకు అధిక జీవనోపాధిని కలిగిస్తుంది. ప్రపంచ వ్యవసాయ కార్మిక శక్తిలో మహిళలు 43 శాతం మంది ఉన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో మహిళలు 60 శాతం నుండి 80 శాతం వరకు ఆహారాన్ని ఉత్పత్తి చేస్తున్నారు. మరో నివేదిక 'అన్ జస్ట్ క్లైమేట్'లో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల్లో వాతావరణ మార్పు, అసమాన ప్రభావాన్ని తెలిపింది. దీర్ఘకాల సగటు ఉష్ణోగ్రతలలో కేవలం ఒక డిగ్రీ సెల్సియస్ పెరుగుదల పురుషనేతృత్వ కుటుంబాలతో పోల్చితే స్త్రీనేతృత్వ కుటుంబాల మొత్తం ఆదాయంలో 34 శాతం తగ్గుదలకు దారితీస్తుందని వెల్లడించింది. ఇక మనదేశంలో 2011జనాభా లెక్కల ప్రకారం మొత్తం మహిళా ప్రధాన కార్మికులలో 55శాతం వ్యవసాయ కార్మికులు, 24 శాతం సాగుదారులు. కేవలం 12.8 శాతం మాత్రమే మహిళా యాజమాన్య హక్కులు కలిగి ఉన్నారు. ఇది వ్యవసాయంలో లింగ అసమానతను ప్రతిబింబిస్తుంది. వార్షిక పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే 2022-23 ప్రకారం వ్యవసాయంలో అత్యధికంగా మహిళా కార్మికుల పంపిణీ 64.40 శాతంగా ఉంది. వీరిలో గ్రామీణ ప్రాంతాల్లో 76.20 శాతం, పట్టణ ప్రాంతాల్లో 11.70గా నమోదైంది. విత్తనాలు నాటడం, కలుపు తీయడం, పంటకోత, గడ్డికోత, పత్తిసేకరణ, విత్తనాలను వేరు చేయడం, నర్సరీ నిర్వహణ లాంటి వ్యవసాయ పనులతోపాటు పశువుల పాలు పితకడం, పాల ప్రాసెసింగ్, నెయ్యి తయారీ, పౌల్ట్రీ రంగాల్లో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారు. సాగుదారులుగా, వ్యవస్థాపకులుగా, కార్మికులుగా బహుళ పాత్రల్లో మహిళలున్నారు. వ్యవసాయంలో మహిళలకు సాధికారత కల్పించడం వల్ల మహిళలకే కాకుండా సమాజానికి, ఆర్థిక వ్యవస్థలకు, పర్యావరణానికి ప్రయోజనాలు ఉంటాయి. ఆహార భద్రత పెరుగుతుంది. మహిళలకు వనరుల శిక్షణ అందుబాటులో ఉన్నప్పుడు వ్యవసాయ ఉత్పాదకతను 20 శాతం వరకు పెంచవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆహార భద్రత మెరుగుపడుతుంది. వ్యక్తిగతంగానే కాకుండా వారి కుటుంబాలకు ఆదాయం ఆర్థిక అవకాశాలు పెరుగుతాయి. ఇది పేదరికాన్ని తగ్గించడానికి వారి శ్రేయస్సును మెరుగుపరచడానికి దోహదపడుతుంది. వారి కుటుంబానికి మెరుగైన పోషకాహారాన్ని అందిస్తుంది. పురుషుల కంటే పర్యావరణాన్ని ఎక్కువగా రక్షించగలరు. స్త్రీలు వ్యవసాయ ఆధారిత జీవనోపాధికి



సంబంధించి వారి ప్రయోజనాలను మరింత పెంచుకోవడానికి నిర్దిష్ట వ్యూహాలను అనుసరిస్తారు. కార్మికుల నుండి ఆవిష్కర్తలు,నిర్వాహకులుగా మారుతారు. ప్రపంచవ్యాప్తంగా ఆహార భద్రతను నిర్ధారించడంలో, స్థానిక వ్యవసాయ జీవవైవిధ్యాన్ని సంరక్షించడంలో మహిళలకు నిర్ణయాత్మక పాత్ర ఉందని అనుభావిక ఆధారాలు ఉన్నాయి. రోజువారీ గృహ అవసరాలను తీర్చడానికి వివిధ సహజ వనరుల సమగ్ర నిర్వహణ వినియోగానికి గ్రామీణ మహిళలు బాధ్యతవహిస్తారు. మహిళా సాధికారత మహిళల సంక్షేమానికి అవసరం. వ్యవసాయోత్పత్తి, ఆహార భద్రత, ఆహారం, పిల్లల పోషణపై సానుకూల ప్రభావం చూపుతుంది. భూమి, పశువుల యాజమాన్యం, సమాన వేతనం, నిర్ణయం తీసుకునే సంస్థలలో భాగస్వామ్యం, ఆర్థిక సేవల అందుబాటు విషయంలో వారు గణనీయమైన వివక్షను ఎదుర్కొంటున్నారు. ఒకే పరిమాణంలో స్త్రీ, పురుషులు నిర్వహించే పొలాల మధ్య భూ ఉత్పాదకతలో లింగ వ్యత్యాసం 24 శాతం ఉంది. మహిళలు పురుషులు సంపాదించే దానికంటే 20 శాతం తక్కువ సంపాదిస్తున్నారు. తక్కువ,మధ్య ఆదాయ దేశాల మహిళలకు 2017లో 25శాతంగా ఉన్న ఇంటర్నెట్ అందుబాటు 2021 వచ్చే సరికి 16శాతానికి పడిపోయింది. బ్యాంకింగ్ అందుబాటులో లింగ వ్యత్యాసం 9శాతం నుండి ఆరు శాతానికి పడిపోయింది. ఆహార అభద్రతలో అంతరం 2019లో 1.7శాతం పాయింట్ల నుండి 2021 నాటికి 4.3 శాతానికి పెరిగింది. సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్ ఇండికేటర్ 5.ఎ.1పై నివేదించే 46 దేశాలలో 40 దేశాల్లోని మహిళల కంటే పురుషులకు వ్యవసాయ భూమిపై ఎక్కువ యాజమాన్యం హక్కులున్నాయి. గత ఇరవై ఏళ్లల్లో చాలా ప్రాంతాలలో వ్యవసాయంలో మహిళల వాటా తగ్గుతోంది. కొన్ని ప్రదేశాలలో స్త్రీలకు పనిగంటలు ఎక్కువ. మనదేశంలో భూ యాజమాన్య హక్కులు పురుషులతో పోల్చితే స్త్రీలకు తక్కువ. పశుయాజమాన్యంలో కూడా లింగ వివక్షత ఉంది. మహిళల పని పరిస్థితులు పురుషుల కంటే అధ్వాన్నంగా ఉన్నాయి. ఎక్కువ శాతం మహిళలు సొంతంగా భూములు, వనరులను కలిగిలేరు. గ్రామీణ మహిళలలో తక్కువ అక్షరాస్యత కారణాన వారికి వ్యవసాయంలో వారికి ఆధునిక సాంకేతికలపై అవగాహన కొరవడుతోంది. శిక్షణా కార్యక్రమాలకు గైర్హాజరు అవుతున్నారు. లింగ వివక్ష వలన మహిళల భాగస్వామ్యం తక్కువగాఉంది.సకాలంలో రుణాన్ని, పండించిన ఉత్పత్తులకు సరసమైన ధరలు పొందలేకపోతున్నారు. కొన్ని కుటుంబాలలో ఇంకా లింగ వివక్షత కొనసాగుతుంది. స్త్రీలు వేతనం పొందని గృహ పనులలోనే ఉంటున్నారు. వ్యవసాయ కార్మికులుగా పురుషుల కంటే స్త్రీలకు తక్కువ వేతనం చెల్లిస్తున్నారు. వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడానికి మహిళా రైతుల హక్కులు కీలకం. భూమి, రుణం, నీరు, విత్తనాలు, మార్కెట్ల వంటి వనరులు పొందడంలో మహిళలకు ప్రాధాన్యత కల్పించాలి. మహిళా రైతులకు సాంకేతికత శిక్షణ అవసరం. ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తే ఇంటి నుండే శిక్షణపొందే అవకాశంఉంటుంది. ఉత్పత్తులకు కావలసిన వనరులను పొందడానికి అంతర్జాల సౌకర్యం ఉపయోగపడుతుంది. నిర్బంధ సామాజిక నిబంధనలను మార్చడానికి లింగ, పరివర్తన విధానాలు ఖర్చుతో కూడుకున్నవి.అయితే అధికరాబడిని కలిగి ఉంటాయి.ఆహార భద్రత పోషకాహార ఫలితాలనుపెంచడానికి అగ్రిఫుడ్ వ్యవస్థల్లో మహిళల భాగస్వామ్యాన్ని సులభతరం చేయడానికివ్యవసాయ విస్తరణకు మహిళల ప్రాప్యతను మెరుగుపరచడం చాలాముఖ్యం.వ్యవసాయ ఉత్పాదకతలో లింగ అంతరాన్ని, అగ్రిఫుడ్ సిస్టమ్ ఉపాధిలో వేతన అంతరాన్ని తొలగిస్తే ప్రపంచ స్థూలదేశీయోత్పత్తి ఒకశాతం లేదా దాదాపు ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లు పెరుగుతుంది. ఇది ప్రపంచ ఆహార అభద్రతను సుమారు రెండు శాతం తగ్గించి ఆహార అసురక్షిత వ్యక్తులసంఖ్యను45మిలియన్లమేర తగ్గిస్తుంది. ●

# నీటి వృథాను అరికడితే చాలు!

జోస్యుల వేణుగోపాల్

ప్రకృతిని నిర్లక్ష్యం చేసిన మానవుని విధ్వంసంతో వాతావరణంలో చోటుచేసుకున్న పెనుమార్పులు ప్రపంచవ్యాప్తంగా పెను విధ్వంసాలు సృష్టిస్తూ, అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టి వల్ల ఉష్ణతాపంతో భూగోళం నిప్పుల ఉప్పెనలు కురిపిస్తోంది. సునామీలు, టోర్నడోలు, భూకంపాలతో తన విధ్వంసానికి కారణమైన మనిషిపై పగతీర్చుకుంటోంది. గత నెల ఏప్రిల్‌లోనే 45డిగ్రీలు దాటుతున్న ఎండలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. చాలా చోట్ల బిందె నీటికోసం పరుగులు పెట్టాల్సివస్తోంది. శాశ్వతంగా అధికారం అనుభవించడానికి నిరంతరం పటిష్టమైన ప్రణాళికలు రచించగలిగిన రాజకీయ యంత్రాంగాలు, ప్రకృతి వనరులను కాపాడడం కోసం అందులో పది శాతం సమయం కూడా కేటాయించడం లేదనేది వాస్తవం. పాలకులెందరు మారినా ప్రజల ప్రారబ్ధం మాత్రం మారదు. వరుసగా రెండు సంవత్సరాలు వానలు పడకపోయినా పంటలెండకుండా, భూగర్భజలాలు నిండుకునేలా నీటి నిల్వలకు శాశ్వత ప్రణాళికలు లేక దశాబ్దాలు గడుస్తోంది. దేశవ్యాప్తంగా నీటికోసం విచక్షణారహితంగా వందల అడుగుల లోతుకు బోర్లు తవ్వుతూ భూమిని నిలువునా బద్దలు చేస్తున్నారు. బోరుబావులు పసిపిల్లలకు మృత్యుకుహరాలుగా మారడం తప్ప ప్రయోజనం లేదు. చాలా రాష్ట్రాల్లో ఇప్పటికీ మైళ్లదూరం నడిచి కావళ్లతో నీళ్లు తెచ్చుకుంటున్న దుస్థితి. వాటర్ ఫిల్టరింగ్, బాటిలింగ్, ప్యాకింగ్, ఎక్స్‌పోర్టింగ్ విధానాలు వచ్చిన తర్వాత పట్టణ ప్రాంతాల్లో డబ్బులు పెట్టి కొనుక్కోవడానికి తాగునీరు దొరుకుతున్నా, గ్రామీణ ప్రాంతాల్లో నీటి కరవు కన్నీరు పెట్టిస్తోంది. చాలాచోట్ల రెండు,మూడు రోజులకొకసారి మున్సిపల్ వాటర్ సప్లయ్ చేస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో ప్రజలు ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుక్కుంటున్న పరిస్థితి ఎప్పుడో మొదలైంది. పిల్లలను నులకమంచాల మీద కూర్చోబెట్టి స్నానాలు చేయించి ఆ నీరు వృథాకాకుండా కింద బేసిన్‌లో పట్టుకుని ఇతరాత్ర కొన్ని అవసరాలకు వాడుతున్న విధానం చూస్తుంటే వారు నీటికి ఇచ్చే ప్రాధాన్యత తెలుస్తుంది. వర్షపు నీరు సముద్రం పాలు కాకుండా ఒడిసి పట్టుకున్నవాళ్లే పాలకులు. నీటి నిల్వ ప్రణాళికలే లేక యాభైశాతం నీరు ప్రతి సంవత్సరం వ్యర్థంగా



సముద్రం పాలవుతున్న తీరు పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం. అనేక రాష్ట్రాల మధ్య జలవివాదాలు నడుస్తున్నా, రాజకీయ ఎజెండాలే లక్ష్యంగా కేంద్రం వాటిని త్వరితగతిన పరిష్కరించడం లేదు. భారీ, మధ్యతరహా, చిన్ననీటి ప్రాజెక్టులు ఎన్నికల ఎజెండాలుగా మారి నిర్మాణానికి దశాబ్దాల సమయం పట్టడం మన దౌర్భాగ్యం. రకరకాల ప్రాజెక్టులతో భూముల ధరలకు రెక్కలొస్తున్నాయని గమనించిన పెద్దలు కొంత మంది చెరువులను, కాలువలను సైతం ఆక్రమించి నీటినిల్వ సామర్థ్యాలకు గండికొడుతున్నారు. దిగుడు బావులు, కుంటలు, చెరువులు పూడికతీతలకు నోచుకోక మట్టినిండిపోయి భూమిలో కలిసిపోతున్నాయనేది కాదనలేని సత్యం. ప్రతిరాష్ట్రంలోనూ అధికారిక లెక్కల్లో వేల చెరువులు కాగితాలమీదుంటాయి. కానీ క్షేత్రస్థాయిలో వందలు కూడా ఉండవు. బ్రిటిష్ వారి పరిపాలనలోనే సర్ ఆర్థర్ కాటన్ నదులు అనుసంధానాన్ని ప్రతిపాదించినా నాటికిఇంతగా ఇంజినీరింగ్ ప్రమాణాలు పెరగకపోవడం, పాలకులకు ఈ రంగంపై అవగాహన, శ్రద్ధలేమితో కూడుకున్న అలసత్వం,అన్నింటికి మించి ఆర్థిక వనరులు సమీకరించలేకపోవడం వల్ల ప్రతిపాదలన్నీ కాగితాలకే పరిమితమై పూర్తిస్థాయి అమలుకు నోచుకోలేదు. కొన్నిచోట్ల వరదలు మరికొన్ని ప్రాంతాల్లో కరవులు, దీని పరిష్కారానికి నదులను అనుసంధానం చేస్తే అన్ని ప్రాంతాలకు సమానంగా నీటి సౌకర్యం కలిగిస్తూ వరదలను కూడా అరికట్టవచ్చనేది పెద్దలు చెప్పింది. కానీ దురదృష్టవశాత్తు నదులను అనుసంధానం చేస్తున్నామంటేనేమో బిందెలతో నీళ్లు, నదీస్నానాలు చేయాలంటే జల్లులతో తడిసే ఒళ్లు, పొలానికి నీళ్లందించడమంటే నీటి బిందువులతో తడులు, ఇదీ మన పరిస్థితి.నదులను చెరువులకు, కుంటలకు కాలువల ద్వారా లింక్ చేస్తూ పూర్తిసామర్థ్యంతో వర్షపు నీటిని నిల్వ చేస్తేనే మూడు పంటలు పండేందుకు, తాగునీటికి సంవత్సరం మొత్తంపుష్కలంగా నీరు లభ్యమవడంతోపాటు భూగర్భజలాలు పెరుగుతాయి. నీటివృధాను అరికట్టేందుకు ప్రభుత్వాలు కార్యాచరణ చేయాలి. అధునాతనమైన స్విమ్మింగ్ పూల్స్‌కు వాటర్ ఫౌంటైన్‌లకు అనుమతులు నిరాకరించాలి. నీటి కాలుష్యాన్ని నివారించి ప్రతి నీటి బొట్టును విలువైనదిగా పరిగణించాలి. వృక్షాలు, జీవరాశులతో కూడిన ప్రకృతిని పరిరక్షించిన నాడు వైపరీత్యాలు సంభవించకుండా భూతాపానికి విముక్తి కలుగుతుంది. లేకుంటే వెనుకటి కాలంలో నీటి కరవు సంభవించినప్పుడు తట్టుకోలేని ఓ కవి 'పరమేశా గంగ విడుము, పార్వతి చాలున్' అన్నట్లుగా ఆ శివుణ్ణి ప్రార్థించడం తప్ప చేయగలిగిందేమీ లేదు. ●

# కఠిన నిర్ణయాలతోనే బెట్టింగ్‌కు చెక్

కైలసాని శివప్రసాద్

తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా సదాశివపేటకు చెందిన ఒక విద్యార్థి రెండు రోజుల క్రితం ఆత్మ హత్య చేసుకున్నాడు. ఐపియల్ క్రికెట్ మ్యాచ్‌లలో బెట్టింగ్ పెట్టి 25 లక్షల రూపాయలు నష్టపోవడంతో ఆ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆ 25లక్షల రూపాయలను యాప్‌లలో లోన్ తీసుకున్నట్లు విద్యార్థి తన సూసైడ్ నోట్‌లో తెలిపాడు. ఇది చాలా బాధాకరం. దురదృష్టకరం. ఇటువంటి దుర్ఘటనలు రెండు తెలుగు రాష్ట్రాలలో గత కొన్ని సంవత్సరాలుగా అనేకం జరిగాయి. దురదృష్టవశాత్తూ కొన్ని ఘటనలు మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. తల్లిదండ్రులు అనేకమంది పరువుపోతుందని భావించి ఆస్తులు అమ్మి మూడో కంటికి తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా తమ పిల్లలు బెట్టింగ్‌ల కొరకు చేసిన అప్పులు తీరుస్తున్నారు.50 ఓవర్ల వన్డే మ్యాచులు జరుగుతున్నప్పుడు బెట్టింగ్ అనే పదమే వినపడేది కాదు. 2007 సంవత్సరంలో 20 ఓవర్ల ఐపియల్ మ్యాచ్‌లు ప్రారంభమైన నాటి నుంచి బెట్టింగ్ మహమ్మారి చాపకింద నీరులా వ్యాపించి ప్రస్తుతం మారుమూల గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించడం గమనార్హం. గతంలో సినీ పరిశ్రమకు చెందిన కొందరు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు కొందరు, బలమైన వ్యాపారవేత్తలు బెట్టింగ్‌లు పెడుతూ ఉండేవారు. అందువలన గతంలో పోలీసు అధికారులు బెట్టింగ్ నిర్వహించే వారిని పట్టుకునేందుకు విశ్వప్రయత్నాలు చేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. వారూ వీరూ అని కాకుండా చిన్నపాటి ఉద్యోగస్తులు, ప్రభుత్వ ఉద్యోగులు, చిరు వ్యాపారస్తులు, రైతులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ఛోటామోటా రాజకీయ నాయకులు లాంటి అన్నివర్గాల వారు బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. వీరితోపాటూ నిరుద్యోగులు, యువకులు, విద్యార్థులు ప్రస్తుతం అధికంగా అప్పులు చేసి బెట్టింగ్‌లు పెడుతున్నారు. వీరిదే ప్రస్తుతం ప్రధాన సమస్య. వీరంతా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు తెలియకుండా వివిధ మార్గాలలో లక్షలాది రూపాయలు అప్పులు చేసి బెట్టింగ్‌లో నష్టపోయి ఆ అప్పు తిరిగి చెల్లించలేక తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. పర్యవసానంగా వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల జీవితాలు కూడా నాశనం అవుతున్నాయి. గతంలో మ్యాచ్ విజయంపైనే బెట్టింగ్ జరిగేది. ఈ బంతిలో సిక్స్ కొడతారు? సిక్స్ కొట్టరు? ఈ బంతికి ఫోర్ కొడతారు? ఫోర్ కొట్టరు?ఈబంతికి అవుట్ అవుతారు? అవుట్



అవ్వరు? అనే విధంగా ప్రతి బంతికి ప్రస్తుతం బెట్టింగ్ నిర్వహణ జరుగుతూ ఉంది. విద్యార్థులు, నిరుద్యోగ యువకులు బెట్టింగ్ పెట్టే వారిలో అధికం అవ్వడంతో ప్రస్తుతం ఈ విధంగా బంతి బంతికి బెట్టింగ్ నిర్వహణ జరుగుతూ ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. మహాకవి శ్రీశ్రీ ఒకానొక సందర్భంలో కుక్కపిల్లా, సబ్బుబిళ్లా, అగ్గిపుల్లా కాదేది కవితకనర్హం అన్నారు. అదే రీతిలో బెట్టింగ్‌కు ఒక్క క్రికెట్ అవసరం లేదు అని ప్రస్తుతం బెట్టింగ్ నిర్వహించేవారు, బెట్టింగ్ పెట్టేవారు రుజువు చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా సాధారణ ఎన్నికలు జరుగుతూ ఉండడం బెట్టింగ్ రాయుళ్లకు డబుల్ బొనాంజా తగిలినట్లుగా ఉంది. అధికారంలోకి ఏ పార్టీ వస్తుంది? ఎన్ని సీట్లతో అధికారంలోకి వస్తుంది? అనే విషయాలతోపాటు పలు నియోజకవర్గాలలో పలువురి ప్రముఖ నాయకుల విజయాలపైనా, వారి మెజారిటీలపైనా రెండు తెలుగు రాష్ట్రాలలో బెట్టింగ్ రూపంలో ఇప్పటికే కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు బలంగా వార్తలు వస్తున్నాయి. వీరిలో యువకులు అధికంగా ఉన్నట్లుతెలుస్తోంది.కనుక బెట్టింగ్ భూతం విద్యార్థులను, యువకులను కబళించకమునుపే ప్రభుత్వం, సంబంధిత అధికారులు బెట్టింగ్ పెడుతున్న వారిని, బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిని పూర్తిస్థాయిలో నివారించవలసిన అవసరం అధికంగా ఉంది.ప్రస్తుత పరిస్థితుల్లో బెట్టింగ్ నిర్వహిస్తున్న వారితో పాటూ బెట్టింగ్ పెడుతున్న వారిపట్ల కూడా పోలీసు అధికారులు కఠినంగా వ్యవహరించవలసిన అవశ్యకత ఏర్పడిందనడంలో ఎటువంటి సందేహం లేదు. బెట్టింగ్ నిర్వహిస్తున్న వారితోపాటూ బెట్టింగ్ పెడుతున్న వారికి కూడా సమానస్థాయిలో కఠిన శిక్షలు పడే విధంగా అవసరమైన చట్టాన్ని రూపొందించవలసిన బాధ్యత రెండు తెలుగురాష్ట్రాల ప్రభుత్వాలపై ఉందని కచ్చితంగా చెప్పవచ్చు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మట్కా మహమ్మారిని సమూలంగా నిర్మూలించేందుకు పోలీసు అధికారులు చాలా అమోఘమైన కృషి చేశారు. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలను పీడిస్తున్న బెట్టింగ్ రోగాన్ని నిర్మూలించేందుకు అంతకు రెట్టింపు స్థాయిలోకృషి చేయవలసిన బాధ్యత రెండు తెలుగు రాష్ట్ర పోలీసులపై ఉందనేది నిర్వివాదాంశం. తమకు సంబంధం లేనివిషయం అని నిమ్మకు నీరెత్తినట్లు ఉండకుండా తన పరిసర ప్రాంతాలలో బెట్టింగ్ నిర్వహిస్తున్న వారితోపాటూ బెట్టింగ్ పెడుతున్న వారి వివరాలు కూడా సంబంధిత పోలీసు అధికారులకు ఇవ్వవలసిన బాధ్యత పౌరసమాజంపై ఉంది. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతూ ప్రజలలో మరింత బాధ్యత పెంచేందుకు సమాచారం ఇచ్చిన వారికి నగదు బహుమతి ఇచ్చే విధంగా పోలీసు అధికారులు చర్యలు తీసుకుంటే కచ్చితంగా బెట్టింగ్‌ను కూకటివేళ్లతో సహా పెకిలించి వేసే పరిస్థితి ఏర్పడుతుంది. ●

# వైసిపి ప్రభుత్వం మీకు మేలు చేసి ఉంటే ఓటు వేయండి

## - అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ పూల శ్రీనివాసరెడ్డి

కదిరి, మే 9, ప్రభాతవార్త:
వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్అహ్మద్‌కు మద్దతుగా గురువారం మండల పరిధిలోని కమ్మవారిపల్లి గ్రామంలో వైసిపి నాయకులు అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ పూలశ్రీనివాసరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మక్బుల్ అహ్మద్‌కు మద్దతుగా పూల శ్రీనివాసరెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు మండల కేంద్రం నుండి కమ్మవారిపల్లి వరకు బైక్‌లో ర్యాలీని నిర్వహించారు. కమ్మవారిపల్లి గ్రామంలో మహిళలో పెద్దఎత్తున పాల్గొని హారతులతో స్వాగతం పలికారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి మక్బుల్ అహ్మద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించి ప్రజల ఆర్థికాభివృద్ధికి దోహదపడారన్నారు. ఏ రాష్ట్రంలో అమలు కానీ సంక్షేమ పథకాలను ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందన్నారు. ఐదు సంవత్సరాల పాలన నచ్చింది కాబట్టి మళ్ళీ జగనన్న ప్రభుత్వం రావాలనీ, జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. వైసిపి ప్రభుత్వంలో మీకు మేలు జరిగి ఉంటే మళ్ళీ ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రస్తుత ఎన్నికల తరుణంలో మాయ మాటలతో మభ్యపెట్టి తెలుగుదేశం పార్టీలు ఇచ్చిన మాటలను తుంగలో తొక్కాలన్నారు. గతంలో జరగని అభివృద్ధి ఒక్క వైసిపి ప్రభుత్వంలోనే జరిగిందని, తమ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి అనితావిశ్వనాథ్‌రెడ్డి, పాలయేకరి డైరెక్టర్ దశర థరామయ్యనాయుడు, మండల కన్వీనర్ బట్టి హైదర్‌వలి, అగ్రి అడ్వైజర్ తాడచెర్ల ముస్తఫా, శేఖర్‌రెడ్డి, టెంపుల్ చైర్మెన్ భాస్కర్‌రెడ్డి, ఎంపిటిసి లక్ష్మీ, రామాంజి, సర్పంచ్‌లు రమణారెడ్డి, హైటెక్ రమణ, మైనార్టీ నాయకులు నజీర్, ఎంఎర్ ఆంజినప్ప, పాఠశాల చైర్మెన్ పసుపులేటి హరి, పోలీస్ రెడ్డెప్ప, బాబురెడ్డి, సూర్యనారాయణరెడ్డి, బాలకృష్ణనాయక్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ పూలశ్రీనివాసరెడ్డి

# నియోజకవర్గాని అభివృద్ధి బాటలో నడిపించా మరోమారు ఆదరించండి

## దోచుకుని దాచుకోవడమే టిడిపి నైజం - మోసకారి చంద్రబాబు నాయుడు హామీలు నమ్మి మోసపోవద్దు.

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.

అనంతపురం రూరల్,మే09ప్రభాతవార్త:
రాప్తాడు నియోజకవర్గాని అన్ని విధాలుగా అభివృద్ది బాటలో నడిపించాను మరోమారు నన్ను ఆదరించాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు.గురువారం అనంత రూరల్ మండలం కట్టకిందపల్లి పంచాయితీలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,మనోరమరెడ్డి, మండల కన్వీనర్ గోవింద్‌రెడ్డి,,స్థానిక సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి,సచివాలయ కన్వీనర్ నీరుగంటీ నారాయణరెడ్డి, స్థానిక, మండల నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించి గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం,అభివృద్ధికి సంబందించిన కరపత్రాలను ప్రజలకు అందించారు. ముందుగా గ్రామంలోని శ్రీరాములు, చౌడమ్మ దేవాలయల్లో పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా మేనిఫెస్టో ను రూపకల్పన చేయడం జరిగిందన్నారు. గతంలో టిడిపి పాలనలో పరిటాల సునీత దోచుకుని దాచుకోవడమే వారి కుటుంబం నైజంగా మారిపోయింది తప్ప నియోజకవర్గంను ఏమాత్రం అభివృద్ది యేసిన పాపనపోలేదన్నారు.ఇప్పుడు మళ్లీ ఎన్నికల సమయంలో మోసకారి చంద్రబాబు నాయుడు,పరిటాల సునీత మోసపు హామీలు ఇస్తు రావడం జరుగుతుందని వారి హామీలు నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు. రాష్ట్రంలోని బిసి,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేసిన వైఎస్సార్‌సి పికి అండగా నిలవాలన్నారు. టిడిపి అధికారంలో ఉన్న సమయంలో వారు ఇచ్చిన ఏ ఒక్క హామీ చేయక పోవడంతో రైతులు,ప్రజలు ఎంత ఇబ్బందిపడ్డారో ఒకసారిఆలోచనచేసుకోవా లన్నారు.గతంలో ప్రభుత్వ పథకాలు రావాలంటే ఎంతమందివద్దకు పోయేవారో గుర్తు చేసుకోవాలన్నారు. ఆదే వైఎస్ జగన్ సిఎం అయిన తరువాత పార్టీలకు, మతలాల కు,కులలాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరిగందని కావున సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మారోమారు ముఖ్యమంత్రి చేసుకుంటేనే పేద ప్రజలు మరింత అభివృద్ధి చెందుతారన్నారు. కావున మీరంత ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ,ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నాకు ఇద్దరికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరెడ్డి,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపాల్‌రెడ్డి,ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,జెడ్పిటిసి చంద్రకుమార్, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మిరెడ్డి,బోనగిరి చంద్రశేఖర్‌రెడ్డి,బోనగిరి మహనందరెడ్డి,బోనగిరి నారాయణరెడ్డి, మాజీ సర్పంచులు యల్లప్ప,గంజి రామాంజి,లాయర్లు హనుంతురెడ్డి, రామిరెడ్డి, బావిరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు,నాయకులు, కార్యకర్తలు,మహిళాలు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

# గంగమ్మ గుడికి విరాళం

నల్లచెరువు, మే 9,ప్రభాతవార్త:
మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబడుతున్న గంగమ్మ దేవస్థానం అభివృద్ధి కొరకు బుధవారం దాదెం శివారెడ్డి కుమారులు బయపురెడ్డి రూ. 35వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ మొత్తాన్ని తండ్రి దాదెం శివారెడ్డి చేతులమీదుగా గ్రామస్తులకు అందజేశారు. గ్రామప్రజలు ఆలయ అభివృద్ధికి కొరకు విరాళం అంద జేసిన దాదెం శివారెడ్డి కుమారులు బయపురెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎద్దుల అంజినప్ప, శేఖర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, నగేష్, వెంకటరమణ, నరేంద్ర రావు, రాంజీరావు గ్రామస్తులు పాల్గొన్నారు.



గంగమ్మ గుడికి విరాళం అందజేస్తున్న దాదెం శివారెడ్డి

# జిల్లా సరిహద్దుల్లో నిఘా తీవ్రం చేయండి

## - ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ రవికుమార్

అనంతపురం, మే 9 ప్రభాతవార్త ప్రతినిధి
కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న కంబదూరు చెక్‌పోస్టును ఎన్నికల పోలింగ్ అబ్జర్వర్ రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీసులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కర్ణాటక నుంచి జిల్లాలోకి లిక్కర్, డబ్బు, ఎన్నికల ఉచితాలకు సంబంధించిన వస్తువులు ఏవి అక్రమంగా రవాణా జరగకూడదన్నారు. చెక్‌పోస్టు గుండా వెళ్లొచ్చే రహదారిపైనే కాకుండా అడ్డదారులు, కాలినడక దారులు, బండి రాస్తాలపై నిఘా వేసి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. కళ్యాణదుర్గంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.



చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేస్తున్న ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ రవికుమార్

# అనారోగ్యంతో బాధపడుతున్న కాటమయ్యను పరామర్శించిన వైకాపా నాయకులు



కాటమయ్యను పరామర్శిస్తున్న వైకాపా నాయకులు

రాప్తాడు, మే 9 ప్రభాతవార్త
మండలకేంద్రానికి చెందిన వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు కాటమయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి దగ్గర చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకుని పార్టీలో చురుకుగా పని చేయాలని కోరారు. అనంతరం చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస ఆర్‌సిపి నాయకులు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపిపి బోయ రామాంజినేయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు



నినాదాలు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ నేతలు

అనంతపురం న్యూటౌన్, మే 09 ప్రభాతవార్త
అనంతపురం రూరల్ కురను గుట గ్రామంలో ప్రధానంగా ప్రచారం నిర్వహిస్తూ.. ఎస్సీ, ఎస్టీలు ఓట్ వెయ్యద్దు.. ప్రజా స్వామ్యాన్ని మనమే రక్షించుకో వాలని, ఎ వరు తోడు రారు, మన సంఘాల ద్వారా మనమే పోరాటం చేసి రక్షించు కోగలమని పిలుపుని చ్చారు. గురువారం వైఎస్ఆర్ కాలనీలో ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు.. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌నిధులు, వైసిపి లాంటి దౌర్జన్య పరులు ఆన్‌లైన్‌లో ఎక్కించుకోకుండమనకున్న భూమి పాసుబుక్‌లో మన ఫోటో ఉండాలి అంటే, ఎస్సీ/ఎస్టీలకు ఉన్న 32 పథకాలు రద్దు కాకుండా మన పిల్లలకు ఉపయోగపడాలి అంటే వైసిపికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ సందర్భంగా ఎన్‌డిఎ కూటమిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

# మా ఇంట్లో ఓట్లు అమ్మబడవు

అనంతపురం న్యూటౌన్, మే 09 ప్రభాతవార్త
ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నసందర్బంగా అనంతపురం నగరం జీసస్ నగర్‌లో నివాసం ఉండే ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయీస్ అసోషియేషన్‌రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ మా ఇంట్లో ఓట్లు అమ్మబడవు అని ఇంటికి ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో ప్రజల, ఉద్యోగుల ఓట్లు కొనడానికి రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నాయి అని ఈ ఫ్లెక్సీ చూసాక అయిన ప్రజల ఓట్లు డబ్బుతో కొనవచ్చు అనుకునే రాజకీయ పార్టీలలో, ఓటును డబ్బుకు అమ్ముకొనే ఓటర్లలో మార్పు రావడానికి ఈ ఫ్లెక్సీ ఏర్పాటు చేశానని అన్నారు. ఓటు రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన వజ్రాయుధం అని, అటువంటి ప్రత్యేకత కలగిన ఓటును అమ్ముకుంటే రాజ్యాంగంను అవమాన పరిచినట్లే అని అన్నారు. ప్రజలం దరూ డబ్బుకు ఓటు అమ్ముకోకుండా నిజాయితీగా ఓటు వేయాలని కోరారు. ఏది ఏమైనా ఉపాధ్యాయుడు పెట్టిన ఫ్లెక్సీ నెట్టింట వైరల్‌గా మారింది.



ఇంటి ముందు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

# జిల్లా కోర్టు బార్ అసోషియేషన్ ప్రెసిడెంట్‌గా గురు ప్రసాద్



జిల్లా కోర్టు బార్ అసోషియేషన్ ప్రెసిడెంట్ గురు ప్రసాద్

అనంతపురం, మే 9 ప్రభాతవార్త బ్యూరో
అనంతపురం జిల్లా కోర్టు బార్‌అసోషియేషన్ ప్రెసిడెంట్ 2024 ఎన్నికలలో 690 ఓట్లు పోలవ్వగా 375ఓట్ల అత్యధికంగా పి.గురు ప్రసాద్‌కి రావడంతో మరోసారి అనంతపురం జిల్లా బార్ అసోషియేషన్‌ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పేదల సంక్షేమం చూడండి..పెద్దారెడ్డిని గెలిపించండి..!



వైకాపా తరపున ప్రచారం చేస్తున్న నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు

యాడికి(తాడిపత్రి), మే9, ప్రభాతవార్తః వైకాపా ప్రభుత్వంలో పేదలకు అందిన సంక్షేమాన్ని చూసి పెద్దారెడ్డిని గెలిపించాలని కోరుతూ నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గురువారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఆ పార్టీ మండల నాయకులు కుళ్లాయప్ప, రామాంజినేయులు, ఆది, నాగరాజు తదితరులు మండల పరిధి లోని ఎస్సీ కాలనీల్లో పర్యటిస్తూ వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటే యాలని అభ్యర్థించారు. ఎస్సీకాలనీల్లోని ఓటర్ల నుంచి విపరీతమైన సాను కూలత వ్యక్తమవుతోందని, జగన్‌ను గెలిపించుకోవాలనే భావన మెజారిటీ ఓటర్లలో కనిపిస్తోందని వారు పేర్కొన్నారు. ఎంపీగా శంకర నారాయణను, ఎమ్మెల్యేగా పెద్దారెడ్డిని గెలిపించుకొని జగన్‌ను సీఎంగా చూడాలని పేర్కొంటూ మండల పరిధిలోని నిట్టూరు, చింతలాయపల్లి, కమలపాడు, ఈరన్నపల్లి, రామన్న గుడిసెలు తదితర గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో హనుమంతు మాదిగ, కేశవ, సిలువయ్య, చిన్నరాముడు, భాస్కర్, రామకృష్ణ, అగ్గిరాముడు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ నాయకుల పనితీరుకు అంబికా అభినందనలు

యాడికి(తాడిపత్రి), ప్రభాతవార్తః యాడికి మండలంలో తెదేపాకు చెందిన బీసీ నాయకుల పనితీరు అభినందనీయమని అనంతపురం పార్లమెంట్ తెదేపా అభ్యర్థి అంబికా లక్ష్మినారాయణ పేర్కొన్నారు. యాడికి మండలంలో తెదేపా తరపున తాము చేపట్టిన ఎన్నికల ప్రచార తీరును బీసీ నాయకులు నాగశేఖర్, మధురాజు, విజయ్‌లు ఆయనకు వివరించారు. తెదేపా అధికారంలోకి వస్తే యాడికి కాలువ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు, చేనేత క్లస్టర్ ఏర్పాటు వంటివి పూర్తి చేయాలని వారు అంబికాను కోరారు. యాడికి మండలంలో తెదేపా పరిస్థితి ఎలా ఉందని, ప్రజల మనోభావాలు ఎలా ఉన్నాయని ఆయన వీరితో ఆరా తీశారు.



అంబికా లక్ష్మినారాయణను కలిసిన తెదేపా యాడికి బీసీ సంఘం నాయకులు

# వీరాంజనేయులును గెలిపించండి

## - జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి

యల్లనూరు, మే 9 ప్రభాతవార్త
శింగనమల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి ప్రజలను కోరారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని మెయిన్‌బజార్ కొత్త రూములు, కోటవీధిలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి మాట్లాడుతూ ప్రతి ఒక్క పేద కుటుంబం బాగుండాలంటే మనం జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. కావునా అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర్‌నారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు దొడ్లో చిన్నఓబులేసు, జాఫర్‌బాష, హాజీవలి, తదితరులు పాల్గొన్నారు.



: ప్రచారంలో పాల్గొన్న జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి

# అందుబాటులో ఉంటాం - సైకిల్ గుర్తుకు ఓటు వేయండి - యల్లనూరులో భారీగా టిడిపి రోడ్‌షో



రోడ్‌షో నిర్వహిస్తున్న దృశ్యం

యల్లనూరు, మే 9 ప్రభాతవార్త
అందరికి అందుబాటులో వుంటామని సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అనంతపురం పార్లమెంట్ టిడిపి అభ్యర్థి అంబికా లక్ష్మినారాయణ, శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీలు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో టిడిపి ఆధ్వర్యంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందుబాటులో వుంటామని సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వైసిపి ప్రభుత్వం అరాచకాలతో ప్రజలు విసుగెత్తి పోయారన్నారు. కావునా పేదలు, రైతులు, నిరుద్యోగులు బాగుపడాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. అనంతరం నీర్జాంపల్లి గ్రామానికి చెందిన 10 మంది టిడిపిలో చేరారు. వారికి బండారు శ్రావణిశ్రీ, అంబికా లక్ష్మినారాయణలు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు, మాజీ సర్పంచు కొత్తమిద్దె ఓబులేసు, జిల్లా రైతు ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌నాయుడు, టిడిపి నాయకులు దొడ్లో సుబ్బరాయుడు, రాజేంద్రనాయుడు, నరేంద్రనాయుడు, రామకృష్ణారెడ్డి, అనిల్‌కుమార్‌నాయుడు, సర్పంచు కుళ్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌ను మరోసారి సీఎం చేసుకుందాం

అనంతపురం కల్చరల్, మే 09 ప్రభాతవార్త
రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సముచిత స్తానం కల్పించి పేద, మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపర్చడానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా ఆశీర్వదించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర రజక విధ్య, ఎస్సీ సాధన సమితి ప్రధాన కార్యదర్శి, రజక సంఘాల పోరాట సమితి కో కన్వీనర్, న్యాయవాది హనుమన్న పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని గుల్జార్‌పేటలోని తన వ్యక్తిగత కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటుచేసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కాంట్రాక్ట్‌లో సైతం రిజర్వేషన్లను కల్పించి అభజవృద్ధికి పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో రజక అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యదర్శి రంగనాథ్, రజక హక్కుల పోరాట సమితి అధ్యక్షులు హరికృష్ణ, నాయకులు శివానంద, సుధాకర్, కంసలి శివ, అంజి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రజక సంఘం నేతలు

# ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న వైకాపా నాయకులు

యాడికి, మే 9 ప్రభాతవార్త
ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్రకాలనీ, బుగ్గరోడ్డు ప్రాంతాల్లో మండల వైసిపి సీనియర్ నాయకులు బాల రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని, ఎంపిగా మాలగుండ్ల శంకర్‌నారాయణను గెలిపించాలని ఓటర్లను కోరారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న వైకాపా నాయకులు

# టిడిపి వీడి వైసిపిలో చేరిక



వైసిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, మే 9 ప్రభాతవార్త
పట్టణంలోని వైసిపి కార్యాలయంలో గురువారం యాడికి లోని ఆంజనేయకాలనీకి చెందిన ఖాజా, మాబాష, జీవన, ఆంజనేయులు, మహమ్మద్‌షరీఫ్‌తో పాటు మరో 5 కుటుంబాలు టి డిపి వీడి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, తాడిపత్రి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమైన వైసిపిలో చేరినట్లు వారు తెలిపారు. అదేవిధంగా తాడిపత్రి మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన గంగాధర్‌యాదవ్, కంబ గిరిస్వామి, భాస్కర్, మల్లేశ్వర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డిలతో పాటు మరో 20 కుటుంబాలు టిడిపి వీడి ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు.

# సిబిరోడ్డులో పర్యటించిన కేతిరెడ్డి రమాదేవి



ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే సతీమణి రమాదేవి

తాడిపత్రిఅర్బన్, మే 9 ప్రభాతవార్త
పట్టణంలోని సిబిరోడ్డులో గురువారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సతీమణి కేతిరెడ్డి రమాదేవి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అందరిని ఆప్యాయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఎన్నికల్లోనఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోమారు కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, మే 9 ప్రభాతవార్త
పట్టణంలోని కృష్ణాపురం 7వ రోడ్డులో నివాసం వుంటున్న భాస్కర్‌నాయుడు కుమార్తె దీక్షిక పుట్టినరోజును పురస్కరించుకుని కుటుంబ సభ్యులు గురు వారం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి హాజరైన వారికి పంచిపెట్టారు. దీక్షిక ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

# మహిళా క్రికెట్ ఎంపికలు - ఏడిసిఏ సెక్రటరి మధు ఆచారి

అనంతపురం క్లాక్‌టవర్ 9,ప్రభాతవార్త: అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ మహిళా క్రికెట్ ఎంపికలు 2024-25 సీజన్‌కు జిల్లా క్రికెట్ జట్టును ఎంపిక చేసేందుకు అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలో సీనియర్ మహిళలు అండర్-23, అండర్-19, అండర్-15 బాలికలను పోటిలు అనంతపురంలో నిర్వహించారు. సెలక్షన్ కమిటీ సభ్యులు గౌసియా బేగం,ఎస్ఎల్ఎన్ ప్రసాద్ లు క్రీడాకారుల ప్రతిభను గమనించి జట్టును ఎంపిక చేశారు. అనంతపురం జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 70 మంది బాలికలు ఎంపికల్లో పాల్గొన్నారు.ఎంపికైన అటగాళ్లు తుది ఎంపిక మ్యాచ్‌లు నిర్వహించి కోచింగ్ క్యాంప్‌కు వెళ్లారు.కోచ్‌లు ఆర్.కుమార్,పి. మహేశ్వర్, రాజశేఖర్,ప్రవీణ్ ఎంపికలను తిలకించారు.



సెలక్షన్‌లకు హాజరైన క్రీడాకారిణిలు



పరిశీలిస్తున్న కోచ్‌లు

## వెంకయ్యనాయుడు బావమరిదిపై దాడికి యత్నం

- పత్రికా సమావేశంలోనే దుండగుల స్వైరవిహారం
- వీడియోలు తీయవద్దంటూ విలేకర్లకు హుకుం

ధర్మవరం టౌన్, మే 9 ప్రభాతవార్త


భాస్కర నాయుడును దూషిస్తున్న సత్యకుమార్ అనుచరులు

వ రా జీ ఉపరాష్ట్ర పతి వెంకయ్యనాయుడు బావమరిది భాస్కరనాయుడుపై కొందరు యువకులు దాడికి దిగిన ఘటన ధర్మవరంలో చోటు చేసుకుంది. పత్రికా సమావేశం నిర్వహిస్తు న్న భాస్కరనాయుడు వైపుకు సత్యకుమార్ అనుచరులుగా భావిస్తున్న ఐదుగురు యువకులు దూసుకువచ్చి ఆయన ముందున్న కాగితాలు, ఫోటోలను పక్కకు తోసేశారు. అనంతరం ఆయనను కిందకు తోసేందుకు యత్నించారు. ఇంతలో పాత్రికేయులు సంఘటనను గుర్తించి కెమరాలు యువకులవైపు తిప్పడంతో వారు భౌతికదాడి నుండి పక్కకు తప్పుకున్నారు. ఇరువురి మధ్య పెద్దఎత్తున వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. దూషణలకు దిగిన యువకులు భాస్కరనాయుడుపై తిట్లదండకం చదివారు. గందరగోళం సృష్టించడంతో పాటు కేకలు, అరుపులతో సమావేశం భవనం దద్దరిల్లింది. ఏమి జరుగుతుందోనన్న ఉత్కంఠ నెలకుంది. ఉన్నత పదవులు అధిరోహించిన వెంకయ్యనాయుడు పరువు ఎందుకు తీస్తావని యువకులు ప్రశ్నించారు. సత్యకుమార్ చేసిన ద్రోహం ఏమిటని కూడా వారు నిలదీశారు. ప్రత్యర్థి నుండి రూ.30 లక్షల ప్యాకేజీ తీసుకుని సత్యకుమార్‌కు చెడ్డపేరు నియోజకవర్గంలో తెచ్చేందుకు పూనుకున్నావని దూషించారు. నిన్ను ఎవరు పంపించారో, ఎందుకు పంపారో కూడా తమకు తెలుసని వారు అన్నారు.బావతో పాటు మేనకోడలును తప్పుగా మాట్లాడడం సహేతుకమా అంటూ వారు ప్రశ్నించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు కుటుంబానికి తమ కుటుంబానికి ఉన్న సన్నిహిత సంబందాలను చూపేందుకు భాస్కరనాయుడు పలు ఫోటోలను చూపారు. అసత్యకుమార్ బాగోతం బయట పెట్టి కళ్ళలో రక్తకన్నీరు కారిస్తానని ఘాటుగా స్పందించారు. నన్ను రెచ్చగొడితే ఢిల్లీలో కూడా ప్రెస్‌మీట్ పెట్టడంతో పాటు వ్యక్తిగతంగా ప్రధాని నరేంద్రమోడీ, అమిత్ షా వంటి బిజెపి పెద్దలతో కలసి సత్యకుమార్ కుటిలత్వాన్ని తెలియజేస్తానని హెచ్చరించారు. కుట్రలతో తమ రెండు కుటుంబాలకు కాకుండా చేయడంలో సత్యకుమార్ హస్తం ఉందని ఆయన వాపోయారు. తాను మాట్లాడుతున్నది అన్నీ నిజాలేనన్నారు. తాను వెంకయ్యనాయుడు ఇంట్లో బతకలేదని, వెంకయ్యనాయుడునే తమ ఇంట్లో ఉంచుకుని దేవునిలా పూజించుకున్నామని తెలిపారు. ఇంతలో సమాచారం తెలుసుకున్న ఒన్ టౌన్ సిఐ సుబ్రమణ్యం తమ సిబ్బందితో వచ్చి దాడికి యత్నించిన వారిని బయటకు పంపారు. అనంతరం పత్రికా సమావేశం అర్థాంతరంగా పూర్తీ చేసిన భాస్కరనాయుడుపై దాడి జరగనుందన్న విషయం పసిగట్టిన పోలీసులు భాస్కరనాయుడును తమ వాహనంలో పోలీసుస్టేషన్‌కు తరలించారు. కొద్దిసేపటి తరువాత ఆయనను ఆయన వాహనంలో పంపించివేశారు.

## వైకేపీ అధికారులు వైఎస్సార్‌సీపీకు తొత్తులుగా పనిచేస్తున్నారు..!

-మాజీ ఎంపీపీ ఇంట్లో డ్వాక్రా ఆనిమేటర్లతో సమావేశాలు నిర్వహిస్తున్నారు -జేసీ, ఆర్వో కేతన్‌గార్గ్‌ను కలిసి పిర్యాదు చేసి వీడియో సాక్షాలందించా -విలేఖరులతో ఎమ్మెల్యే, టీడీపీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, మే 9 ప్రభాతవార్త


మీడియాతో మాట్లాడుతున్న టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి పయ్యావుల కేశవ్

వైకేపీ అధికారులు వైఎస్సార్‌సీపీకు తొత్తులుగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే, టీడీపీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ ఆరోపించారు. గురువారం రాత్రి ఆయన ఉరవకొండలో జాయింట్ కలెక్టర్, ఆర్వో కేతన్‌గార్గ్‌ను కలిసి పలు విషయాలపై పిర్యాదు చేసిన అనంతరం విలేఖరులతో మాట్లాడారు. ఈనెల 7న ఉరవకొండలో మాజీ ఎంపీపీ ఇంట్లో ఉరవకొండ పట్టణానికి చెందిన డ్వాక్రా ఆనిమేటర్లతో సమావేశం జరుగగా వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుటుంబ సభ్యులు హాజరయ్యారన్నారు. డ్వాక్రా మహిళలతో ఓట్లు వేయిస్తే వారికి ముక్కు పుడకలు ఇస్తామని సహకరించాలని వారు కోరారన్నారు. దాని కొనసాగింపుగా గురువారం సాయంత్రం చౌడేశ్వరి కాలనీలోని అదే మాజీ ఎంపీపీ ఇంట్లో మరొకమారు ఆనిమేటర్లతో సమావేశం జరుగుతోందని తమకు సమాచారం అందగా స్థానికులు కొందరు అక్కడికి చేరుకొని ఎంసీసీ అధికారులకు పిర్యాదు చేశారని వారు అక్కడికి ఆలస్యంగా చేరుకునేలోగా ఆనిమేటర్లు, సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే అభ్యర్థి పీఏ అక్కడి నుండి జారుకున్నారన్నారు. ఈ తతంగం మొత్తం వీడియోల్లో రికార్డు అయిందని వాటిని ఆర్వోకు అందించి తగిన చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేశామన్నారు. ఆనిమేటర్లతో అధికార పార్టీ నాయకుల సమావేశం నిర్వహణలో డీఆర్‌డీఏ పీడీ, స్థానిక ఏపీఎ పాత్ర ఉందని స్పష్టంగా పిర్యాదు చేశామన్నారు. దీనిపై చర్యలు తీసుకోకపోతే పై అధికారులు, అబ్జర్వర్ దృష్టికి తీసుకెళతామని చెప్పామన్నారు. ఎవరికోసమో మీ జీవితాలను బలి చేసుకోవద్దని ఆనిమేటర్లను కోరిన ఎమ్మెల్యే అధికార పార్టీ నాయకుల మాటలువిని నేడు దాదాపు 200 మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగాలు పోగొట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నారని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు ఇద్దరు సస్పెండ్ అయ్యారని, కలెక్టర్ కూడా బదిలీ అయిన విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. డ్వాక్రా సంఘాలు, ఆనిమేటర్లు బాగా పనిచేస్తున్నారని ఇలాంటి వాటిలో ఇరుక్కొని శాశ్వితంగా క్రిమినల్ కేసులు ఎదర్కొవద్దని పయ్యావుల కేశవ్ వారికి సూచించారు.

## మద్యం బాటిళ్ళు స్వాధీనం


స్వాధీనం చేసుకున్న మద్యంను చూపుతున్న స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు

పుట్టపర్తి, మే 09, ప్రభాతవార్త

పుట్టపర్తిలో చిత్రావతి బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ ఆటో నందు 1680 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ కన్నయ్య తెలిపారు. పుట్టపర్తి సెబ్ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం ఉదయం జిల్లా అడిషనల్ ఎస్పి నాగభూషణ రావు ఆదేశాల మేరకు వాహన తనిఖీలు చేపడుతుండగా ఓ ఆటోలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన కోమ్ము శంకర్రావు, నంద్యాలకు చెందని నరసింహుడు, పుట్టపర్తి ఎనుములపల్లికి చెందిన పవన్‌కుమార్ అనే వ్యక్తులు 35 బాక్సులలో మద్యం తరలిస్తుండగా స్వాధీనంచేసుకున్నట్లు సిఐ కన్నయ్య తెలియజేశారు. ఈ దాడులు నిర్వహించిన వారిలో సిఐ మోహన్ రెడ్డి, ఎస్ఐ రమణారెడ్డి, సిబ్బంది రామాంజినేయులు, రంగనాయకులు, నాగభూషణం, బషీరున్ ఉన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి

- జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, మే 9, ప్రభాతవార్త


ఓటు హక్కు వినియోగించుకుంటున్నజిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి పేర్కొన్నారు. గురువారం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ, ఎన్నికల సందర్భంగా విధి నిర్వహణలో ఉన్న ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఎన్నికల కమీషన్


ప్రజలతో ముఖాముఖి చర్చిస్తున్న పోలీసులు దృశ్యం

యొక్క ఉత్తర్వుల మేరకు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎస్పి వెంట సైబర్ సెల్ సిఐ హేమంత్‌కుమార్, ఎస్‌బి ఎస్ఐ ప్రదీప్‌కుమార్‌లు ఉన్నారు.

**పలు మండలాల్లో ఫ్లాగ్ మార్చ్ :** శ్రీసత్యసాయి జిల్లాలోని పలు ప్రాంతాలలో కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. ప్రశాంతతకు భంగం వాటిల్లకుండా పలు గ్రామాలు, సమస్యాత్మక వీధులలో ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. చెన్నేకొత్తపల్లి మండలం హరిహన్ చెరువు, నల్లచెర్లోపల్లి, మడకశిర మండలం కళ్ళు మర్రి, గుండుమల, నల్లచెరువు మండలం మర్రిశెట్టిపల్లి, కదిరి రూరల్ సోమందేపల్లి, బత్తపల్లి, చెర్లోపల్లి మాల్యవంతం పట్టణమరియు పలు గ్రమాఆలలో ఈ ఫ్లాక్ మార్చ్ నిర్వహించారు. కేంద్ర సాయుధ బలగాలతో పాటు ఇండియన్ రిజర్వ్ బెటాలియన్, కేరళ పోలీసులు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ఆయా కాలనీల ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ప్రశాంతంగా ఎన్నికలనిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## ఎన్‌డిఎ కూటమికే బలిజల మద్దతు

గుత్తి, మే 9 ప్రభాతవార్త


బలిజ సంఘం నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

జనసేన పార్టీ భాగస్వామ్యంగా వున్న ఎన్‌డిఎ కూట మి అభ్యర్థి గుమ్మనూరు జయరాంకు తమ సంపూర్ణ మద్ద తు ప్రకటిస్తున్నట్లు శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం అధ్యక్ష, కార్యదర్శు లు వెంకటరమణ, రామానాయుడులు పేర్కొన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ నాయకుడు పవన్‌కళ్యాణ్ విజయాన్ని ఆకాంక్షిస్తూ ఎన్‌డిఎ కూటమికి మద్దతు ప్రకటిస్తు న్నామన్నారు. చిరకాలం పవన్‌కళ్యాణ్ వెంట నడుస్తామని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కోశాధికారి మంజునాథ్, నాయకులు ఈశ్వర్, నాగరంగప్రసాద్, బాలరాజు, కృష్ణమోహన్, రామకృష్ణ, అబ్బారెడ్డి, దుర్గాప్రసాద్, సాయిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత నిందితుడు అరెస్ట్

గుత్తి, మే 9 ప్రభాతవార్త


అక్రమ మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్న దృశ్యం

పట్టణంలోని రైల్వే బ్రిడ్జి సమీపంలో అక్రమంగా నిల్వ వుంచిన 47 క్వాటర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని నిందితున్ని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ నబీరసూల్ తెలిపారు. గురువారం అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి చిరంజీవి అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 47 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసుకుని కోర్టుకు హాజరుపర్చగా రిమాండ్‌కు అదేశించినట్లు ఎస్ఐ తెలిపారు.

## ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ

- రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి

ధర్మవరం రూరల్, మే 9 ప్రభాతవార్త


రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి

పోస్టల్ బ్యాలెట్ ఓటు ప్రక్రియను మూడు రోజులపాటు ఎన్నికల విధులలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులందరూ కూడా సద్వినియోగం చేసుకోవడం జరిగిందని రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవడం జరిగిందని ఈ ప్రక్రియ సజావుగా కొనసాగడం జరిగిందని రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చివరి రోజు గురువారం పట్టణంలోని సంజయ్‌నగర్‌లో బిఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు ముగింపు ప్రక్రియ జరిగిందన్నారు. ఈ పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలీసుల పహారా మధ్య సజావుగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ జరిగిందని తెలిపారు. ఇందులో ధర్మవరం నియోజకవర్గం విధులలో ఉన్నవారు 81 మంది తమ ఓటు హక్కును ఉపయోగించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజ్‌కుమార్, ఉప ఎన్నికల తహాశీల్దార్ షణ్ముఖ యాదవ్, ఎన్నికల అధికారులు, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా ఇంటి వద్ద ఓట్లు నమోదు ప్రక్రియ కూడా పూర్తి కావడం జరిగిందని, ధర్మవరం నియోజకవర్గంలో 132 మంది దరఖాస్తు చేసుకోగా, అందులో 124 మ ంది ఓట్లను సద్వినియోగం చేసుకున్నారని, మృతులు 6 మంది, ఆబ్‌సెంట్లు 2 ఉన్నాయని తెలిపారు.

## బెంగళూరులో వసతి కట్టడం పైనుంచి దూకి యువకుడి ఆత్మహత్య

బెంగళూరు,మే9,ప్రభాతవార్త ప్రతినిధి

బెంగళూరు నగరంలోని వైట్‌ఫీల్డ్ సమీపంలోని అంబేద్కర్ నగర్‌లో గురువారం మధ్యాహ్నం ఒక యువకుడు పేయింగ్‌గెస్ట్ బిల్డింగ్ పైనుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు కల్బుర్గికు చెందిన అరుణ్‌పాటిల్(26) కొద్ది రోజుల కిందట బెంగళూరుకు ఉద్యోగం వెతుక్కనేందుకు వచ్చాడు. ఇక్కడి అంబేద్కర్ నగర్‌లోని ఒక పేయింగ్‌గెస్ట్ కేంద్రంలో ఉంటూ ఉద్యోగం వేటలో ఉన్నాడు.ఇవాళ మధ్యాహ్నం ఈ యువకుడు హఠాత్తుగా పీజి కట్టడం నుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.ఇతడి ఆత్మహత్యకు కారణాలు తెలియలేదు.పోలీసులు కేసు దాఖలు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చేనేతలకు చేయూతనిచ్చింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే..!

-చంద్రబాబు రూ.450 కోట్లు ఇస్తే జగన్ రూ.3,706 కోట్లు ఇచ్చారు -చేనేత కులాల ఆత్మీయ సమావేశంలో అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి


చేతులెత్తి సంఘీభావం తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, చేనేతలు

ఉరవకొండ, మే 9 ప్రభాతవార్త

చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకుగాను చేనేత కుటుంబాలను అభివృద్ధికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎన్నో రకాలుగా ప్రోత్సాహకాలు అందించి ఆదుకొందని వైఎస్సార్‌సీపీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక తొగటివీర క్షత్రియ కళ్యాణ మండపంలో గురువారం జరిగిన చేనేత కులాల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ వై.ఎస్.జగన్ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందిన ప్రతి చేనేత కార్మికుడు స్టార్ క్యాంపెయినర్లుగా మారి ప్రచారం చేయాలన్నారు. చేనేత కార్మికుల పిల్లలు నేడు ఇంజనీర్లు, డాక్టర్లుగా ఇతరత్రా ఉన్నత విద్యకు సంబంధించి వివిధ కోర్సులు చదవగలుగుతున్నారంటే అందుకు ప్రధాన కారణం నాడు వైఎస్సార్ ప్రవేశ పెట్టిన ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకం అన్నారు. 2019 వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సీయం జగన్ పుట్టినరోజు డిసెంబర్ 21న వైఎస్సార్ నేతన్న నేస్తం పథకాన్ని తీసుకొచ్చారన్నారు. నాటి నుంచి చేనేతలకు అండగా నిలుస్తూ వారికి సామాజిక భద్రత పింఛన్లను 50 సంవత్సరాలకే అందిస్తున్నారన్నారు. ఉరవకొండ పట్టణంలో చేనేతల ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కోసం రెండు క్లస్టర్లను మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఇళ్ల స్థలాలు, ఇండ్లు మంజూరులో కూడా చేనేతలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. చేనేత కుటుంబాలకు న్యాయం చేశాం కాబట్టే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఆశీర్వదించాలని అడుగుతున్నామన్నారు. వై.ఎస్.జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయితే చేనేతల జీవితాల్లో మరిన్ని మార్పులు, వెలుగులు నిండుతాయన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు చంగల మహేష్, చందా చంద్రమ్మ, గట్టు ఎర్రిస్వామి, కొత్తపల్లి హరి, మిడతల చంద్రమౌళి, ఎం.సి.నాగభూషణ, సాదు కుళ్లాయిస్వామి, ఎం.సి.సత్యవతి, నిమ్మల రమణ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సి.పి.వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోండి

- ఎస్సై వెంకటేశ్వర్లు

చెన్నేకొత్తపల్లి, మే 9 ప్రభాతవార్త


అవగాహన కల్పిస్తున్న ఎస్సై వెంకటేశ్వర్లు


గ్రామాల్లో ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాల ని, చెన్నేకొత్తపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. గురువా రం మండల పరిధి లోని ముష్టికోవెల గ్రామంలో కేంద్ర బలగాలతో ఎస్సై గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు గ్రామ సభ నిర్వహించి, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకుని తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే విధంగా సహకరించాలని, ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నేకొత్తపల్లి పోలీసులు పాల్గొన్నారు.

## దుష్టశక్తుల నుండి గుంతకల్లును కాపాడుకుందాం

-ఎన్నికల రోడ్‌షోలో ఎమ్మెల్యే వైవిఆర్
-ప్రచారానికి జన నీరాజనం

గుంతకల్లు, మే 9 ప్రభాతవార్త

దుష్టశక్తుల నుండి గుంతకల్లును కాపాడుకుందామని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన పట్టణంలో రోడ్‌షో నిర్వహించారు. అనంతరం పాతగుంతకల్లులోని వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పక్క జిల్లా నుండి వచ్చిన దుష్టశక్తులకు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని సూచించారు. ప్రశాంతంగా వున్న గుంతకల్లును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందన్నారు. అనంతరం పట్టణంలోని 5,6,7,8,9,26 వార్డుల్లో పార్టీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే వైసిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను ఎంపిగా శంకర్‌నారాయణను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.


రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వైవిఆర్

## ఎస్ఐటి తనిఖీ బాగానే చేస్తున్నారు

- హోంశాఖ మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర

బెంగళూరు,మే9,ప్రభాతవార్త ప్రతినిధి


విలేకరులతో మాట్లాడిన హోంశాఖ మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర

ప్రజ్వల్ రేవణ్ణ అశ్లీల విడియోల పెన్‌డ్రైవ్ కేసును ఎస్ఐటి అధికారులు భేషుగ్గా దర్యాప్తు చేస్తున్నారు. ఈదశలో ఈకేసును వేరే ఏజెన్సీకి బదిలీ చేసే ప్రసక్తే లేదని కర్ణాటక హోంశాఖ మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర చెప్పారు.ఆయన గురువారం సదాశివనగరలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. జెడిఎస్ నాయకుడు కుమారస్వామి చెబుతున్నట్లుగా ప్రజ్వల్‌కేసును వేరే సంస్థలకు అప్పగించబోమని చెప్పారు.ఎవరో ఏదో చెప్పారని సర్కారు అధికృత దర్యాప్తు సంస్థలను వదిలిపెట్టి వేరేవాటికి అప్పగించబోమని తిరస్కరిం చారు.ఈవిషయంలో కర్ణాటక ప్రభుత్వం ఎస్ఐటి దర్యాప్తులో జోక్యం చేసుకోబోమని స్పష్టీకరించారు. ప్రత్యేక దర్యాప్తు బృందం తమకు కావాల్సిన ఎవిడెన్సులను సంపాదించేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నా అది వారి వివేచనకు సంబందించిందని అన్నారు.దీంట్లో సర్కారు ఎట్టి పరిస్థితుల్లోను జోక్యం చేసుకోదు. ఎస్ఐటి ముఖ్య అధికారి బికె.సింగ్ కర్ణాటకలో దక్షుడైన ఐపీఎస్ అధికారి ఆయన నాయకత్వంలోనే ఎస్ఐటి దర్యాప్తు కొనసాగు తుంది. అవసరమైతే ప్రజ్వల్ రేవణ్ణను విదేశాల్లో పట్టి బంధించేందుకు ఎస్ఐటికు అన్ని అధికారాలు కట్టబెట్టామని తెలిపారు.ప్రజ్వల్ కేసులో అనేక మంది బాధిత మహిళలు ఉండటంతో బాధితుల నుంచి స్టేట్‌మెంట్లు తీసుకునేందుకు సమయం పడుతుందని చెప్పారు. ఎస్ఐటి దర్యాప్తును తప్పుబట్టే నాయకులకు త్వరలో నిజాలు బయటపడతాయని అన్నారు.కాంగ్రెస్‌పార్టీకు ఈ కేసుకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టీకరించారు.

## జెడిఎస్ శాసనసభ్యుడు హెచ్‌డిరేవణ్ణ బెయిల్ కేసు విచారణ వచ్చే సోమవారానికి వాయిదా

బెంగళూరు,మే9,ప్రభాతవార్త ప్రతినిధి

మహిళ కిడ్నాప్‌కేసు మరియు అత్యాచారం కేసుకు సంబంధించి హాసన్‌జిల్లా హొళె నరసీపుర జెడిఎస్ ఎంఎల్ఎ హెచ్‌డి.రేవణ్ణకు బెయిల్ ఇవ్వాలా వద్దా అనే విచారణను ఇక్కడికోర్టు వచ్చే సోమవారం 13వ తేదీకు వాయిదా వేసింది.ఈకేసులో ఇప్పటికే బెంగళూరు సెంట్రల్‌జైల్లో ఖైదీగా ఉన్న రేవణ్ణకు మరోనాలుగురోజులపాటు జైలే గతి అయ్యింది.బెంగళూరులోని ప్రజాప్రతినిధుల కేసుల విచారణ కోర్టులో ఇవాళ రేవణ్ణ తరపున న్యాయవాది తన కక్షిదారుడికి వెంటనే బెయిల్ ఇవ్వాలని దేశంలోని పలు న్యాయస్థానాలు పోలీసు కస్టడీలో ఉన్న నిందితులకు బెయిల్ ఇచ్చిన ఉదంతాలను ఏకరువు పెట్టగా సర్కారు తరపున హాజరైన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ జయ్నా కొతారి ఈకేసులో తమ అభ్యంతారాలను తెలియజేసేందుకు కొంత కాలావకాశం ఇవ్వాలని న్యాయమూర్తికి మనవి చేశారు. ఎంఎల్ఎ రేవణ్ణ ఒక బాధితురాలు కిడ్నాప్ కేసులో నిందితుడిగా ఉన్నారు.ఆయనకు బెయిల్ మంజూరు చేస్తే సాక్ష్యాలను నాశనం చేసే అవకాశం ఉంది.సదరు రేవణ్ణకు రాజకీయంగా పలుకుబడి ఉండటం ఆయన రాజకీయాలను ప్రభావితం చేసే కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి కావటంతో ఎంతమాత్రం బెయిల్ ఇవ్వకూడదని జయ్నాకొతారి వాదించారు.ఈయన కుమారుడిపై పెద్ద సంఖ్యలో మహిళలపై ఆత్యాచారం విడియోలను తీశారనే అరోపణలు ఉండటంతో ప్రజ్వల్‌ను అరెస్ట్ చేసే వరకు ఆయన తండ్రీకు బెయిల్ ఇవ్వకూడదని మనవి చేశారు.రేవణ్ణ తరపున ప్రఖ్యాత క్రిమినల్ లాయర్ సివి.నాగేశ్ వాదించారు. ఇరు పక్షాల న్యాయవాదుల వాదనలను విన్న జడ్జి రవీంద్ర కట్టిమని కేసును వచ్చే 13తేదీకు వాయిదా వేశారు.దీంతో రేవణ్ణను పోలీసులు పరప్పన అగ్రహారకు తీసుకువెళ్లారు.ఈయనకు అక్కడ ఖైదీనెంబర్ 4567 నెంబర్‌ను కేటాయించారు.

## ప్రజ్వల్ రేవణ్ణ కేసును సిబిఐకు అప్పగించాలి

- గవర్నర్‌కు కుమారస్వామి మనవి

బెంగళూరు,మే9,ప్రభాతవార్త ప్రతినిధి


రాజ్‌భవన్‌లో గవర్నర్ మనవి పత్రం సమర్పించిన కుమారస్వామి తదితరులు.

అశ్లీల విడియోల కేసును దర్యాప్తు చేస్తున్న ఎస్ఐటి వలన తమకు న్యాయం దక్కదని చెప్పిన జెడిఎస్ అధ్యక్షుడు ఈకేసును సిబిఐకు అప్పగించాలని గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌కు మనవి చేశారు.ఆయన గురువారం బెంగళూరులో విలేకరుల సమావేశం జరిపిన తరువాత జెడిఎస్ శాసనసభ్యులతో కలసి రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌కు మనవి పత్రం సమర్పించారు.ప్రజ్వల్ రేవణ్ణ కేసులో నిందితులకు శిక్ష పడాల్సిందే అని చెప్పారు.అయితే ఈకేసును ఎస్ఐటి ఏకపక్షంగా దర్యాప్తు చేస్తోంది.కర్ణాటక సర్కారు వత్తిళ్లకు లోనవు తున్న ఎస్ఐటి వలన తమకు ఈకేసులో న్యాయం దక్కదని గ్రహించే సిబిఐ విచారణకు కోరుతున్నట్లు చెప్పారు.కేసు గురించి తమకు అనేక అనుమానాలు ఉన్నాయని చెప్పారు.ఈ కేసులో కాంగ్రెస్ నాయకులు కూడా భాగస్వాములు ఉండటంతో కేసును సిబిఐకు అప్పగిస్తే నిజాలు బయట పడతాయని చెప్పారు. అంతకుముందు విలేకరుల సమావేశంలో మాట్లాడిన జెడిఎస్ అధ్యక్షుడు తాను ఒక్కలిగ కమ్యూనిటీ హీరో కావాలని కోరుకోవటం లేదన్నారు.కాంగ్రెస్ నాయకులే ఈ కేసును అల్లారు.తమకు అనుకూలంగా కేసును పక్కదోవ పట్టిస్తున్నారు.కాంగ్రెస్ నాయకులకు బిజెపి జెడిఎస్ దోస్తీ పట్ల భయం పట్టుకుంది.అందుకే తమ పొత్తును దెబ్బతీసేందుకు కాంగ్రెస్ నాయకులు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.జెడిఎస్ బిజెపి పొత్తు కు ప్రజ్వల్ రేవణ్ణ కేసు అడ్డంకీ కాదని చెప్పారు.

## గదగలో స్నేహితుల మధ్య గలాటా ఒక యువకుడు హత్య

గదగ,మే9,ప్రభాతవార్త ప్రతినిధి


గదగ పట్టణంలో బుధవారం రాత్రి ఒక పార్టీకు వెళ్లిన ముగ్గురు యువకుల బృందం పార్టీలో మద్యం సేవించిన తరువాత ఇంటికి వెళుతూ గొడవ పడ్డారు.ముగ్గురు మధ్య జరిగిన గొడవలో ఒక యువకుడిని ఇరువురు యువకులు పగిలిన సీసాతో పొడిచి హత్యచేసి పరారయ్యారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు గదగకు చెందిన సుభాష్ నాయక(28)హత్యకు గురైన యువకుడు.తాగినమత్తులో మాటామాటా పెరిగి యువకుడి హత్యకు దారితీసిందని పోలీసులు తెలిపారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు మిగతా ఇరువురు యువకుల కోసం గాలిస్తున్నారు.





# స్వతంత్రులు సామాన్యులు కాదు.. దడ పుట్టిస్తారు

## గెలవకున్నా.. గెలుపోటములను శాసిస్తారు!

(ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్): ఎన్నికల్లో స్వతంత్రులు, గుర్తింపు లేని ఇతర పార్టీల అభ్యర్థులు ప్రధాన పార్టీల అభ్యర్థులకు దడ పుట్టిస్తున్నారు. పలు స్థానాల్లో ఫలితాలపై ప్రభావం చూపిస్తున్నారు. రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో ఆరు లోక్‌సభ నియోజకవర్గాలలో గెలుపోటముల మధ్య తేడా చాలా స్వల్పంగా ఉంది. ఆయా నియోజకవర్గాలలో ఎక్కువ మంది స్వతంత్రులు బరిలో నిలవడం ప్రధాన పార్టీల అభ్యర్థుల ఓట్లపై ప్రభావం చూపించినట్లు తెలుస్తోంది. ప్రధాన రాజకీయ పార్టీల వ్యతిరేకత ఓట్లను స్వతంత్ర అభ్యర్థులు పొందడంతో ఫలితాలు, లేదంటే మెజారిటీలు తారుమారవుతాయన్న భావన ఏర్పడింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ 41.71 శాతం ఓట్లు సాధించగా, కాంగ్రెస్ 29.78 శాతం, బిజెపి 19.65 శాతం, ఎంఐఎం 2.8శాతం ఓట్లు పొందాయి. స్వతంత్రులు 3.17శాతం ఓట్లు కైవసం చేసుకున్నారు. స్వతంత్ర, గుర్తింపు లేని ఇతర చిన్న పార్టీలు కలిసి 1.7శాతం ఓట్లు సాధించాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 1.84 కోట్ల ఓట్లు పోలైతే ఇందులో స్వతంత్ర అభ్యర్థులు సాధించిన ఓట్లు 5.86 లక్షలు ఉన్నాయి. కొన్ని ఉదాహరణలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో విజేతగా నిలిచిన బిజెపి అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌కు 45.20శాతం ఓట్లు రాగా, రెండో స్థానంలో నిలిచిన టిఆర్ఎస్‌అభ్యర్థి కల్వకుంట్ల కవితకు 38.53శాతం ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థికి 6.51శాతం ఓట్లు దక్కాయి. ఆ ఎన్నికల్లో ఇక్కడ ఎక్కువ మంది స్వతంత్ర, గుర్తింపు లేని చిన్న పార్టీల తరఫున అభ్యర్థులు పోటీలో నిలవగా, వారందరికీ కలిపి దాదాపు 9శాతంఓట్లు లభించాయి. విజేతకు లభించిన మెజారిటీ ఓట్ల కంటే, కాంగ్రెస్‌కు పడిన ఓట్ల కంటే స్వతంత్రులకు పడిన ఓట్లు ఎక్కువశాతం ఉండటం గమనార్హం. దీంతో వీరు ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపు ఓటములపై ప్రభావం చూపించారన్న భావన వ్యక్తమైంది. జహీరాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి బీబీ పాటిల్ (41.57శాతం), కాంగ్రెస్ అభ్యర్థి మదన్‌మోహన్‌రావు (40.97శాతం)కు వచ్చిన ఓట్ల మధ్య తేడా 0.6 శాతమే. ఆ ఎన్నికల్లో స్వతంత్ర, ఇతర గుర్తింపు లేని పార్టీల అభ్యర్థులు 3.5శాతం ఓట్లు సాధించారు. మల్కాజిగిరి స్థానంలోనూ ఇదేపరిస్థితి. అప్పట్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డి 38.61 శాతం ఓట్లు సాధిస్తే, ప్రస్తుత ఎమ్మెల్యే, అప్పటి టిఆర్ఎస్‌నఅభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి 37.91 శాతంఓట్లు సాధించారు. ఇద్దరి మధ్య ఓట్ల వ్యత్యాసం 0.7శాతమే. ఇక్కడ స్వతంత్ర, ఇతర చిన్నపార్టీల అభ్యర్థులు 2.6శాతానికి పైగా ఓట్లు సాధించారు. చేవెళ్ల నియోజకవర్గంలో జి.రంజిత్‌రెడ్డి 40.59శాతం ఓట్లు సాధించగా, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి 39.49 శాతం ఓట్లు పొందారు. ఇద్దరి మధ్య ఓట్ల తేడా 1.1శాతమే. ఇక్కడ స్వతంత్రులు, ఇతర గుర్తింపులేని చిన్న పార్టీల అభ్యర్థులు ఈ తేడా కన్నా మూడింతల ఎక్కువ ఓట్లు సాధించడం గమనార్హం. నల్లగొండలో కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 44.73శాతం ఓట్లు లభిస్తే, ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి వేమిరెడ్డి నర్సింహారెడ్డికి 42.54 శాతం ఓట్లు వచ్చాయి. వీరి మధ్య ఓట్ల వ్యత్యాసం 2.19 శాతం కాగా. ఇక్కడా స్వతంత్రులు, ఇతర గుర్తింపులేని పార్టీల అభ్యర్థులు దాదాపు 6శాతం ఓట్లు సాధించారు. భువనగిరిలో నాటి కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, టిఆర్ఎస్‌నఅభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ మధ్య ఓట్ల తేడా 0.43 శాతం కాగా, ఇక్కడ స్వతంత్ర అభ్యర్థులు సాధించిన ఓట్లు 4శాతానికి పైగా ఉన్నాయి. ఈ సారి (2024) ఎన్నికల్లో గుర్తింపు లేని ఇతర పార్టీల అభ్యర్థులు 68, స్వతంత్రులు 285 మంది పోటీ చేస్తున్నారు. వీరి ప్రభావం ప్రధాన పార్టీల అభ్యర్థుల మెజారిటీలపై, గెలుపోటములపై ఎంత వరకు పనిచేసిందో తెలుసుకునేందుకు జూన్ 4వ తేదీ వరకు వేచిచూడాలి.





### 2019 కన్నా పెరిగిన అభ్యర్థులు

గత లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుతం బరిలో నిలిచిన అభ్యర్థుల సంఖ్య పెరిగింది. మే 13న జరిగే ఎన్నికల్లో 525 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. 2019లో 645 మంది నామినేషన్లు వేస్తే ఈ దఫా 893 మంది వేశారు. గడచిన ఎన్నికల్లో 142 మంది నామినేషన్లు తిరస్కరణకు గురైతే ఈ దఫా ఆ సంఖ్య 268కు పెరిగింది. గతంలో 60 మంది ఉపసంహరించుకుంటే ఈసారి వంద మంది ఉపసంహరించుకున్నారు. గతంలో 443 మంది తుది పోటీలో ఉంటే ఆ దఫా 82 మంది పెరిగారు. 2019 ఎన్నికల్లో నిజామాబాద్ నియోజకవర్గం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. నిజామాబాద్ జిల్లాలో రైతులు అధికంగా పసుపు పండిస్తారు. స్థానికంగా పసుపు బోర్డు ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌ను ఎవరూ పట్టించు కోవడం లేదని నిరసిస్తూ రైతులు భారీగా పోటీలో నిలవడంతో అభ్యర్థుల సంఖ్య 185 మందికి చేరింది. దీంతో పసుపు రైతుల గోడు వెలుగులోకి వచ్చింది. ఈ సారి అత్యధికంగా సికింద్రాబాద్‌లో 45మంది, అత్యల్పంగా ఆదిలాబాద్‌లో 12 మంది పోటీ చేస్తున్నారు.

# కందుకూరులో కనుమరుగైన వారసత్వ రాజకీయాలు

(ప్రభాతవార్త / వలేటివారిపాలెం) కందుకూరు నియోజకవర్గంలో దశాబ్దాలుగా నడుస్తున్న వారసత్వ రాజకీయాలకు కాలం చెల్లింది. రానున్న ఎన్నికల్లో అధికార ప్రతిపక్ష పార్టీల నుంచి కొత్త అభ్యర్థులు తెరమీదకి వచ్చారు. కాంగ్రెస్‌కి కంచుకోటగా ఉన్న కందుకూరులో పాగా వేయడానికి టీడీపీ పావులు కదుపుతుంది. వైసీపీ మాత్రం పట్టు నిలుపుకోవడానికి అన్ని ప్రయత్నాలు ముమ్మరం చేస్తుంది.

**1952లో నియోజకవర్గం ఏర్పాటు:**

నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజకవర్గం 1951లో ఏర్పడింది. 1952 నుంచి ఇప్పటికి 15సార్లు ఎన్నికలు జరిగాయి. సుమారు 75ఏళ్ల రాజకీయ జీవితంలో వివిధ రాజకీయపార్టీల నుంచి అభ్యర్థులు పోటీ చేసినప్పటికిని కాంగ్రెస్ 8సార్లు, వైసీపీ 2సార్లు, టీడీపీ 5సార్లు గెపుపొందారు. ప్రధానంగా ఇప్పటివరకు జరిగిన ఎన్నికలు దాదాపుగా రెండు కుటుంబాల మధ్యనే నడిచాయి. వ్యక్తులు ఎవరైనా కాంగ్రెస్, వైసీపీ నుంచి పోటీచేసిన అభ్యర్థులే ఎక్కువసార్లు విజయం సాధించారు. 2014వరకు దివి, 2019వరకు మాగుంట కుటుంబీకుల మధ్య రాజకీయాలు నడిచాయి. ప్రస్తుతం ఆ రెండు కుటుంబాలు పలు కారణాల వలన పోటీనుంచి వైదొలగాయి. 1952లో కాంగ్రెస్ అభ్యర్థి నలమోతు చెంచురామానాయుడు, 1955లో కాంగ్రెస్ అభ్యర్థి దివి కొండయ్యచౌదరి గెలుపొందారు. ఆ తరువాత 1962లో దివికొండయ్య చౌదరి స్వతంత్రపార్టీపై పోటీ చేశారు. చెంచురామానాయడు కాంగ్రెస్ అభ్యర్థిగా 1672 ఓట్లుతో గెలిచారు. 1967లో మరలా కాంగ్రెస్ అభ్యర్థిగా చెంచురామానాయుడు విజయం సాధించారు. 1972లో ప్రస్తుత ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి తండ్రిగారైన ఆదినారాయణరెడ్డి ఇండిపెండెంటు అభ్యర్థిగా రాజకీయ రంగప్రవేశం చేసి గెలుపొందారు. 1978లో జనతాపార్టీ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి దివి కొండయ్య చౌదరి చేతిలో ఓటమి చెందారు. 1983 ఎన్నికల్లో ఆదినారాయణరెడ్డి ఇండిపెండెంటుగా పోటీ చేసి గెలిచారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి దివి కొండయ్యచౌదరి, టీడీపీ నుంచి గుత్తా వెంకటసుబ్బయ్యలు పోటీ చేయడం గమనార్హం. ఆతరువాత జరిగిన బైఎలెక్షన్‌లో ఆదినారాయణ రెడ్డి కాంగ్రెస్ నుంచి పోటీచేసి గెలుపొందారు. 1989లో మహీధర్ రెడ్డి తన తండ్రి ఆదినారాయణ రెడ్డి వారసుడుగా రాజకీయరంగ ప్రవేశం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. టీడీపీ అభ్యరి మోరుబోయిన మాలకొండయ్యపై మహీధర్ రెడ్డి గెలుపొందారు. 1994లో త్రిముఖ పోటీ జరిగింది. కాంగ్రెస్ అదిష్టానం మహీధర్ రెడ్డికి టికెట్ నిరాకరించింది. ప్రముఖ లాయర్ బట్టరుశెట్టి కొండయ్యకు కట్టబెట్టింది. ఇండిపెండెంటు అభ్యర్థిగా మహీధర్‌రెడ్డి నిలిచి గెలుపొందారు. మరలా 1999లో కాంగ్రెస్ మహీధర్‌రెడ్డికి టికెట్ ఇచ్చింది. టీడీపీ అభ్యర్థి శివరామ్‌పై పోటీచేసి మహీధర్ రెడ్డి గెలుపొందడం గమనార్హం. 2004లో 7879ఓట్ల తోనూ, 2009లో 4243 ఓట్లతోమహీధర్‌రెడ్డి గెలిచారు. 2014లోవైసీపీటికెట్ పోతుల రామారావును వరించింది. టీడీపీఅభ్యర్థిగా దివి శివరామ్ పోటీచేశారు. కాగా పోతుల రామారావు 3806 ఓట్లతో గెలిచారు. ఆ తరువాత పోతుల రామారావు టీడీపీలోచేరారు. దీంతో2019 జరిగిన ఎన్నికలలో వైసీపీ మహీధర్‌రెడ్డి, టీడీపీ నుంచి పోతుల రామారావులు పోటీ చేయగా మహీధర్‌రెడ్డి 14936ఓట్లతో గెలిచారు. తాజాగా రెండు పార్టీలనుంచి కొత్త అభ్యర్థులు రంగంలోకి వచ్చారు. వారసత్వ రాజకీయాలు కనుమరుగయ్యాయి. టీడీపీ నుంచి ఇంటూరి నాగేశ్వరరావు, వైసీపీ నుంచి బుర్రా మధుసూదన్ యాదవ్‌లు బరిలో ఉన్నారు.





# చిత్తూరులో హోరాహోరీ!

(ప్రభాతవార్త - చిత్తూరు) జిల్లా కేంద్రం చిత్తూరు అసెంబ్లీ స్థానంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీల మధ్య రసవత్తరమైన పోరు సాగుతోంది. ప్రస్తుతం వైకాపా చేతిలోవున్న చిత్తూరును చేజిక్కించుకోవడానికి తెలుగుదేశం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. 2019 ఎన్నికల్లో ఇక్కడి నుండి వైకాపా అభ్యర్థిగా ఆరణి శ్రీనివాసులు ఎమ్మెల్యేగా 30వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో వైకాపా అధిష్ఠానం ఆయనకు టిక్కెట్ నిరాకరించడంతో ఆయన జనసేనలో చేరి తిరుపతి అసెంబ్లీ స్థానం నుండి పోటీకి సిద్ధమయ్యారు. చిత్తూరు నుండి వైకాపా అధిష్ఠానం ఎంసి విజయానందరెడ్డిని అభ్యర్థిగా ఖరారు చేసింది. తెలుగుదేశం గురజాల జగన్మోహన్ నాయుడును అభ్యర్థిగా ఖరారు చేసింది. చిత్తూరులో వీరిద్దరూ విజయంకోసం పోటా పోటీగా ఎత్తులు, పైఎత్తులు వేసుకొంటూ ముందుకు సాగుతున్నారు. తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్మోహన్ ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలన్న పట్టుదలతో ఇదివరకు పార్టీకిదూరమైన ప్రతిఒక్కరినీ కలిసి తన విజయంకోసం పనిచేసేలా ఒప్పించడంలో విజయం సాధించారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సికె బాబు,ఎఎస్‌మనోహర్‌లతోపాటు మాజీ మేయర్ కఠారి హేమలత, తెలుగుదేశం నాయకులు కాజూరుబాలాజీ తదితరులను తన విజయం కోసం క్షేత్రస్థాయిలో పనిచేసేలా ఒప్పించగలిగారు. మరోవైపు వైకాపా అభ్యర్థిఎంసి విజయానందరెడ్డి ఎన్నికలను దృష్టిలో వుంచుకొని చిత్తూరు ప్రజానీకం కోసం గత మూడేళ్లుగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వంఅమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయి ప్రజల్లో మంచి ప్రభావం చూపిస్తుండటంతో ఈఎన్నికల్లో ఎలాగైనా వైకాపా విజయం సాధిస్తుందని వైకాపా శ్రేణులు భావిస్తున్నారు. మరోవైపు ఎన్నికల పోల్ మేనేజ్‌మెంట్‌లో మంచి అనుభవం వున్న మాజీ ఎమ్మెల్యేలు సికె బాబు,ఎఎస్ మనోహర్‌లు తెలుగుదేశంవైపు వుండటంతో పోలింగ్ రోజు తెలుగుదేశంకు అనుకూలమయ్యే అవకాశంవుంటుందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. చిత్తూరు అసెంబ్లీ స్థానం పరిధిలో రాజకీయాలను ఒకసారి పరిశీలిస్తే 1989 నుండి 2009 వరకు 2004 మినహాయించి ఇక్కడి నుండి మాజీఎమ్మెల్యే సికె బాబు ఎమ్మెల్యేగా ఎన్నికవుతూ వచ్చారు. 1989లో ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా సికె బాబు విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన సికె బాబుకు 44,972 ఓట్లు లభించగా తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసిన సి.హరిప్రసాద్‌కు 26,986 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఆర్.గోపినాథ్‌కు 25,991 ఓట్లు లభించాయి. 1994ఎన్నికల్లో కాంగ్రెస్‌అభ్యర్థిగా సికెబాబు, తెలుగుదేశం అభ్యర్థిగా ఎఎస్ మనోహర్, ఎండిఎంకె అభ్యర్థిగా ఎస్‌కెబక్కర్‌లు పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగాసికె బాబుకు 46,709ఓట్లు, తెలుగుదేశం అభ్యర్థి ఎఎస్ మనోహర్‌కు 44,629ఓట్లు, ఎడిఎంకె అభ్యర్థి ఎస్ఎ బక్కర్‌కు 11,222 ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సికె బాబు తన సమీపప్రత్యర్థి తెలుగుదేశం అభ్యర్థి ఎఎస్ మనోహర్‌పై 2,080 ఓట్ల తేడాతో విజయం సాధించి ఎమ్మెల్యే అయ్యారు. 1999 లో జరిగిన ఎన్నికల్లో ఇక్కడి నుండి మళ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే సికె బాబు, తెలుగుదేశం అభ్యర్థిగా ఎఎస్ మనోహర్ పోటీపడ్డారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సికె బాబుకు 62,999 ఓట్లు లభించగా తెలుగుదేశం అభ్యర్థి ఎఎస్ మనోహర్‌కు 48,702 ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికల్లో మళ్లీ సికె బాబు సమీప తెలుగుదేశం అభ్యర్థి ఎఎస్ మనోహర్‌పై 14,297 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి ఎమ్మెల్యే అయ్యారు. ఆపై జరిగిన 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే సికె బాబుకు ఆ పార్టీ అధిష్ఠానం అభ్యర్థిత్వం నిరాకరించడంతో సికె బాబు ఇండిపెండెంట్‌గా బరిలో నిలవగా తెలుగుదేశం అభ్యర్థిగా ఎఎస్ మనోహర్ మరోసారి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిఎఎస్ మనోహర్‌కు 58,788 ఓట్లు లభించగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే సికె బాబుకు 54,900 ఓట్లు లభించాయి. ఎఎస్ మనోహర్ 3,888ఓట్ల తేడాతో విజయం సాధించి మొదటి సారి అసెంబ్లీ గడప తొక్కారు. 2009లో రాష్ట్రంలో కొత్తగా ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భవించడంతో చిత్తూరునుండి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికె బాబు, ప్రజారాజ్యం అభ్యర్థిగా ఆరణి శ్రీనివాసులు, తెలుగుదేశం అభ్యర్థిగా పి.బాలాజీలు పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌అభ్యర్థి సికె బాబుకు 46,094, ప్రజారాజ్యం అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు 44,384 ఓట్లు, తెలుగుదేశం అభ్యర్థి పి.బాలాజీకి 30 వేల ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సికె బాబు 1,710 ఓట్ల మెజార్టీతో విజయంసాధించారు. తరువాత రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ఆవిర్భవించడంతో 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిగా దివంగత టిటిడి ఛైర్మన్ డికె ఆదికేశవులు సతీమణి డిఎ సత్యప్రభ, వైకాపా అభ్యర్థిగా ఆరణి శ్రీనివాసులు పోటీ పడ్డారు. ఈఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి డిఎసత్యప్రభకు 73,430ఓట్లు లభించగా వైకాపా అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు 66,631 ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి డిఎ సత్యప్రభ 6,779ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2019లో వైకాపాఅభ్యర్థిగా ఆరణి శ్రీనివాసులు, తెలుగుదేశంఅభ్యర్థిగా ఎఎస్.మనోహర్, జనసేనఅభ్యర్థిగా దయారాంలు పోటీపడ్డారు. ఈ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు 91,206ఓట్లు లభించగా తెలుగుదేశం అభ్యర్థి ఎఎస్.మనోహర్‌కు 51,238ఓట్లు, జనసేన అభ్యర్థి దయారాంకు 4,204ఓట్లు లభించాయి. ఈఎన్నికల్లో వైకాపా అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు 39,968ఓట్ల మెజార్టీతో విజయంసాధించి ఎమ్మెల్యే కావాలన్న కోరికను నెరవేర్చుకున్నారు. ప్రస్తుతం వైకాపా నుండి ఎంసి విజయానందరెడ్డి తెలుగుదేశం నుండి గురజాల జగన్మోహన్ నాయుడు ఈ ఎన్నికల్లో తలపడుతున్నారు. వీరిద్దరు ప్రత్యక్ష ఎన్నికల్లో తొలిసారి తలపడుతుండటంతో ఎవరికి వారు విజయం కోసం వ్యూహాలు రచించి అమలు చేసుకొంటూ ముందుకు వెళ్తున్నారు. వైకాపా అభ్యర్థి ఎంసి విజయానందరెడ్డికి మద్దతుగా గతంలో తెలుగుదేశం పార్టీలో కీలకంగా వున్న బిసీ నాయకుడు రావూరి ఈశ్వర్‌రావు పని చేస్తుండగా తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్మోహన్ నాయుడుకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యేలు సికెబాబు, ఎఎస్ మనోహర్, మాజీ మేయర్ కఠారి హేమలతలు కష్ట పడుతున్నారు.





# తణుకులో చరిత్ర పునరావృతం అవుతుందా!

(ప్రభాతవార్త / తణుకు) రాష్ట్ర రాజకీయాల్లో ఇటీవల మంత్రి కారుమూరి నాగేశ్వరరావు హాట్ టాపిక్ ఆయ్యారు. తుఫాను సమయంలో ఓ రైతును ఆయన ఎర్రిపప్ప అన్నారనే వ్యాక్య తుఫానును మించి దుమారంలేపింది. తణుకు నియోజకవర్గం ఉమ్మడి పశ్చిమలో ఏకైక పారిశ్రామిక నగరం. స్వర్గీయ ముళ్ళ పూడి హరిశ్చంద్ర ప్రసాద్ ఆంధ్రా షుగర్స్ అంతర్జాతీయంగా పేరుపడటంతో చరిత్రలో తణుకు తళుక్కని మెరిసింది. ఇక్కడతయారు చేసే రాకెట్ ఇంధనం కూడా శ్రీహరి కోటలో ముఖ్యమైన స్థానాన్ని పొందింది. రాజకీయాలలో కూడా తణుకు గతం నుండి కూడా ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందింది. కేంద్ర క్యాబినేట్‌లో సహాయ మంత్రిగా పనిచేసిన బోళ్ళా బుల్లిరామయ్య తదితరులు తణుకుకు ఎంతో పేరు తెచ్చారు. ఈ మండలంలోని దానేశ్వరిదేవి ఆలయం ఆధ్యాత్మికంగా పేరు పొందింది. గోస్తని నది ఈ ప్రాంత పాడిపంటలకు నెలవు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి తణుకు ప్రత్యేక అవార్డులను కూడా పొందింది. తణుకులో 2019 ఎన్నికల్లో ప్రస్తుత వైసిపి అభ్యర్థి కారుమూరి నాగేశ్వరరావు 40.3శాతం ఓట్లను సాధించగా తెలుగుదేశం అభ్యర్థిగా ఆరిమిల్లి రాధాకృష్ణ 73,780 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. జనసేన నుండి పసుపులేటి వెంకటరామారావు 31,961 ఓట్లు పొందారు. 1.2శాతం ఓట్ల మెజారిటీతో నాగేశ్వరరావు 75,975 ఓట్లు పొందారు. 2024 ఎన్నికల్లో నాగేశ్వరరావు, రాధాకృష్ణ ముఖాముఖిని తలపడుతున్నారు. కారుమూరి జగన్ మార్కును అందించిన సంక్షేమాన్ని నమ్ముకున్నారు. రాధాకృష్ణకు జనసేనతో పాటు చంద్రబాబు ఆరు సూత్రాల పథకం వైసిపిపై వున్న వ్యతిరేకత కలిసి వస్తాయని గెలుపు నల్లేరుమీద నడకేనని ఆ వర్గాలు భావిస్తున్నాయి. దీనికి తోడు గతం ఓటమి తాలూకు సానుభూతి కూడా మెండుగా వుంటుందన్నారు. ఈ బ్యాలెట్‌లో 13మంది బరిలో వున్నారు. రాధాకృష్ణ 2014లో విజయం సాధించగా

### ఆరిమిల్లిని ఆదరిస్తారా..మంత్రిని గట్టెక్కిస్తారా..

గత ఎన్నికల్లో జనసేన ముక్కోనపు పోటీ ఇవ్వటంతో రెండవసారి ఎన్నికల్లో ఆయనకు ఓటమి తప్పలేదు. గతం నుండి కూడా ముళ్ళపూడి వేసిన పూనాదితో తణుకు పసుపునే నిలబెట్టింది. సైకిల్ జోరును టీడిపి ఆవిర్భావం నుండి 9 సార్లు ఎన్నికలు జరిగితే ఆరుసార్లు సైకిల్ దూసుకుపోయింది. 2004 ఎన్నికల్లో రాజశేఖర్‌రెడ్డి పాదయాత్రతో కాంగ్రెస్ జెండాను ఎగురవేసింది. ముఖాముఖిగా జరిగిన పోటీలో అత్యధిక సార్లు పసుపు జెండాయే జైత్రయాత్ర కొనసాగించింది. ముక్కోనపు పోటీలో మాత్రం కారు మూరి గెలుస్తూ వచ్చారు. జనసేనకు రావల్సిన టికెట్‌ను ఆరిమిల్లి దక్కించుకోవడంతో జనసేన నాయకుల్లోను, కార్యకర్తల్లోను కొంత అసంతృప్తి లేకపోలేదు అభ్యర్థిని ఖరారుచేసే సమయంతో మాత్రం జనసేన నుండి పవన్ కళ్యాణ్‌కు తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. అసంతృప్తి నేతలను బుజ్జగిస్తూ ఆరిమిల్లి, పార్టీ హైకమాండ్ ముందుకు వెళ్ళారు. ఈ ఎన్నికల్లో కారుమూరికి ఆరిమిల్లికి ముఖాముఖి పోటీ జరుగుతుంది. గెలుపు చరిత్ర పునరావృతం అవుతుందా? కారుమూరి దానిని బ్రేక్ చేస్తారా? అనేది జూన్ 4 మధ్యాహ్నం జాతకం చెబుతుంది.





# శింగనమలలో సిగపట్లు..

(ప్రభాతవార్త బ్యూరో / అనంతపురం) అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గ శాసనసభకు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు రసవత్తరంగా మారాయి. వైసీపీఅభ్యర్థి ఎం.వీరాంజినేయులు, టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి మధ్య నువ్వానేనా అన్నరీతిలో పోటీనెలకొంది. ఇద్దరు అభ్యర్థుల తరుపున ఆయాపార్టీల నాయకులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. టిడిపి అభ్యర్థిగా బరిలో దిగిన బండారు శ్రావణి 2019లో జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయింది. మళ్లీ ఈఎన్నికల్లో టిడిపి తరుపున బరిలో దిగి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగిన వీరాంజినేయులు ఒక టిప్పర్‌డ్రైవర్ మొదటి సారి పోటీచేస్తున్నారు. వీరాంజినేయులు తండ్రి సర్పంచుగా, వీరాంజినేయులు సతీమణి, ఏపి నాటక అకాడమి ఛైర్మన్‌గా పనిచేశారు. శింగనమల శాసనసభ స్థానంలో శింగనమల, పుట్లూరు, యల్లనూరు, బుక్కరాయ సముద్రం, నార్పల, గార్లదిన్నె మండలాలు ఉన్నాయి. తరిమెల నాగిరెడ్డి, నీలం సంజీవరెడ్డి లాంటి ఉద్దండులు పుట్టిన శింగమల నియోజకవర్గంలో రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉంది. 2014 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి యామినిబాల, వైసీపీ అభ్యర్థి జొన్నలగడ్డ పద్మావతిపై 4,584 ఓట్ల మెజార్టీతో గెలుపొందింది. 2019ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి జొన్నలగడ్డ పద్మావతి టిడిపి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీపై 46,242ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించింది. 2024 ఎన్నికల్లో వైసీపీ, టిడిపి అభ్యర్థులుగా మాదిగ సామాజికవర్గం వారే బరిలో ఉన్నారు. మాజీమంత్రి డాక్టర్ శైలజానాథ్ కూడా శింగనమల స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగాబరిలో ఉన్నారు. 2004,2009 ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున డా.శైలజానాథ్ శింగనమల నుంచి గెలుపొంది అప్పట్లో విప్‌గా, మంత్రిగా కూడా పని చేశారు. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనకు కాంగ్రెస్ కారణమని ఓటర్లు మిగతా నియోజకవర్గాల తరహా ఇక్కడ కూడా కాంగ్రెస్‌ను ఆదరించడంలేదు. డా.శైలజానాథ్‌కు 2014 లోనూ, 2019లలో 2వేల ఓట్లలో పలనే రావడం గమనించదగ్గ విషయం. ఈ ఎన్నికల్లో డా.శైలజానాథ్ కాంగ్రెస్ బరిలో ఉన్నప్పటికీ ప్రధాన పోటీ మాత్రం, టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి, వైసీపీ అభ్యర్థి జొన్నలగడ్డ పద్మావతి మధ్య ఉందని చెప్పవచ్చు. టిడిపి అభ్యర్థిగా బరిలోదిగిన బండారుశ్రావణి గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి తరచూ నియోజకవర్గంలో పర్యటిస్తూ పార్టీ కార్యకర్తలతో పనిచేస్తూ వచ్చింది. టిడిపిద్విసభ్య కమిటీసభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడులు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారుశ్రావణి మధ్య చాలాకాలం వర్గ విభేదాలు నడిచాయి. పార్టీ కార్యక్రమాలు వేరువేరుగా నిర్వహిస్తూ వచ్చారు. చివరకు బండారుశ్రావణికే టికెట్టు రావడంతో మొదట్లో అసంతృప్తి వ్యక్తమైనప్పటికి ప్రస్తుతం అందరూ కలిసి టిడిపిఅభ్యర్థి విజయంకోసం పనిచేస్తున్నారు. తెలుగుదేశంపార్టీ మేనిఫెస్టో, వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ఈ ఎన్నికల్లో తమకు అనుకూలంగా పని చేస్తాయని టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి ధీమాతో ఉంది. టిడిపి సీనియర్ నాయకులైన ద్విసభ్య కమిటీసభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు తదితర నాయకులు చిదంబరి, కృష్ణమూర్తి తదితర నాయకులు బండారు శ్రావణి విజయం కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నారు. వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగిన ఎం.వీరాంజినేయులు కూడా ప్రజల్లో వస్తున్న స్పందన చూసి తన విజయానికి దోకాలేదని ధీమాతో ఉన్నారు. శింగనమల వైసీపీ టికెట్ విషయంలో మొదట్లో అసంతృప్తులు చెలరేగాయి. రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి ప్రతిపాదించిన ఎం.వీరాంజినేయులుకే టికెట్‌దక్కింది. ఈవిషయంలో సాంబశివారెడ్డి తీరును వ్యతిరేకిస్తూ కొందరునాయకులు అసంతృప్తిగళం వినిపించారు. రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అసంతృప్తి వాదులకు ప్రత్యేకంగా నచ్చజెప్పి ఏదైనా పని ఉంటే నాదగ్గరుకు సైతం రావచ్చని చెప్పడంతో వైసీపీ సీనియర్ నాయకులు, ద్వితీయశ్రేణి నాయకులందరూ వీరాంజినేయులు విజయం కోసం పని చేస్తున్నారు. యల్లనూరు, పుట్లూరు మండలాల్లో తమ వర్గీకులకు కూడా తమ మద్దతుదారులకు కూడా ఎమ్మెల్యేపెద్దారెడ్డి ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి వీరాంజినేయులును గెలిపించాల్సిందేనంటూ ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి తదితర నేతలందరూ వీరాంజినేయులు విజయం కోసం పని చేయడం వల్ల వైసీపీలో జోష్ కనిపిస్తోంది. శింగనమల నియోజకవర్గంలో 2,44,919 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 1,21,731మంది ఉండగా, మహిళా ఓటర్లు 1,23,154 మంది, ఇతరులు 25 మంది ఉన్నారు. పోలింగ్ స్టేషన్లు 293 ఉన్నాయి. వైసీపీ అభ్యర్థి ఎం.వీరాంజినేయులు తదితర వైసీపీ నేతలు మాత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలేతమ గెలుపుకు కారణం అవుతాయని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కూడా తమకుసానుకూలం అవుతాయని చెబుతున్నారు. టిడిపిఅభ్యర్థి బండారుశ్రావణి, ఇతర టిడిపినేతలు మాత్రం తెలుగుదేశంపార్టీ ఎన్నికల మేనిఫెస్టో పేరుతో పలు వరాలు ఇచ్చాయని, అవి జనంలోకి వెళ్లాయని, తమకు అనుకూలంగా ఫలితం వస్తుందంటున్నారు.







10-5pg-I-8exHMNWJQEBPRCK.qxd:10-5pg-I-8exHMNWJQEBPRCK.qxd 10/05/24 12:24 AM Page 1



# నేరస్తులే మోడీ పరివార్

## మహిళా సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యం

### ఎఐసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబ

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** మోడీ పరివార్‌లో దేశసంపదను దోచుకొనే అదానీ, అంబానీ వంటి నేరస్తులే ఉన్నారని ఎఐసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ప్రజ్వల్ రేవణ్ణ వేలమంది మహిళలను బలత్కారంచేసి అనుభవించారని వాటిని వీడియోలుగా చిత్రీకరణ కూడా చేశారని ఆవేదన చెందారు. ప్రజ్వల్‌రేవన్న కోసం దేశ ప్రధానమంత్రి ప్రచారం చేయడం సిగ్గుచేటని ఆమె అన్నారు. మహిళా క్రీడాకారులను లైంగికంగా వేధించిన బ్రిజ్‌బూషణ్ కుటుంబానికి లోక్‌సభ సీటు ఇచ్చింది మోడీ ప్రభుత్వం అని ఆమె గుర్తుచేశారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆమె అన్నారు. తెలంగాణ మహిళలు చైతన్య వంతులు లైంగిక వేధింపులకు గురిచేసే వారికి సీటు ఇచ్చిన బిజెపికి బుద్ధిచెబుతారని ఆమె అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఐదువందల రూపాయలకు మహాలక్ష్మీ పథకం కింద గ్యాస్ సిలెండర్ ఇచ్చారని ఆమె తెలిపారు. మహిళా సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆమె తెలిపారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పాంచ్‌న్యాయ్ పచ్చీస్ గ్యారెంటీలను అమలు చేస్తుందని ఆమె తెలిపారు.


గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎఐసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబ

# తెలంగాణ నుంచి సొంతూళ్లకు ఏపి ఓటర్లు

## రెండు రాష్ట్రాల ఆర్టీసీలు ప్రత్యేక బస్సులు ఏర్పాటు

### అయినా రైళ్లను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త :** ఈనెల 13న తెలంగాణలో లోక్‌సభ ఎ న్నికలు, పొరుగు రాష్ట్ర మైన ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు జరుగ నున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో స్థిరపడిన ఏపీ వాసులు ఓటు వేసేందుకు తమ ఇళ్లకు చేరుకునేందుకు సిద్ధమవుతున్నారు. దీనికి తోడు వరుసగా మూడు రోజుల పాటు సెలవులు కూడా కలసి రావడంతో రెండు చోట్ల ఓటు హక్కు కలిగిన ఆంధ్రా ప్రజలు తమ సొంత రాష్ట్రానికి వెళుతున్నారు. ఏపీలో అసెంబ్లీ ఎన్నికల పోరు రసవత్తరంగా సాగుతుండటంతో ప్రతీ ఓటుకు ప్రాధాన్యం పెరుగుతోందనీ, అందుకే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నివసించే ప్రజలు ఆంధ్రాకు తరలిపోతున్నాని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కాగా, ఏపీలో ఎన్నికలు ఇంకా నాలుగు రోజులు ఉండగానే ఆంధ్రా వైపు వెళ్లే బస్సుల్లో జనం కిక్కిరిసి పోతున్నారు.

నెల రోజుల ముందే రైల్వే రిజర్వేషన్లు ముగియడంతో వందల సంఖ్యలో వెయిటింగ్ లిస్టులు దర్శనమివ్వడం పట్ల ఓటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రాష్ట్రాల ఆర్టీసీలు పదుల సంఖ్యలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినప్పటికీ సీట్లన్నీ నిండిపోయాయి. అదనపు బస్సులు నడపలేమని ఏపీఎస్‌ఆర్టీసీ చేతులెత్తేసిన కారణంగా ఆంధ్రా ప్రజలు తమ సొంత రాష్ట్రానికి వెళ్లడానికి రైళ్లను ఆశ్రయిస్తున్నారు. మరోవైపు, ఎన్నికల సీజన్ కావడం, ఏపీఎస్‌ఆర్టీసీ తగినన్ని బస్సులు నడపకపోవడంతో ప్రైవేట్ బస్సుల యజమానులు టికెట్ ధరలు పెంచినట్లు ప్రయాణికులు చెబుతున్నారు. ఇదే అదనుగా విజయవాడకు వెళ్లేందుకు ప్రతీ నిమిషాలకో ప్రత్యేక సర్వీసు నడపడంతో పాటు ముదుగా బుక్ చేసుకున్న వారికి టికెట్ ధరపై 10 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ఇప్పటికే టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ ప్రకటించారు. ఇదిలా ఉండగా, గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ జిల్లాలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదైంది. హైదరాబాద్ జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలలో కేవలం 46.68 శాతం ఓటింగ్ మాత్రమే నమోదైంది. ఏపీ ప్రజలు ఎక్కువగా నివసించే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఓటింగ్ శాతం 60లోపే ఉంది. దీనికితోడు ఈసారి ఓటింగ్ సోమవారం జరగుతుంది. పోలింగ్ సోమవారం జరుగ నుండగా, దానికి రెండురోజుల ముందు రెండో శనివారం, ఆదివారం వరుస సెలవులు వస్తున్నా యి. బసవ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఐచ్ఛిక సెలువులు లభిస్తాయి.

# తెలంగాణలో కాంగ్రెస్‌కు కనిష్టంగా 13 ఎంపి సీట్లు

## శ్రీకాంత్‌చారి కుటుంబాన్ని విస్మరించిన బిఆర్ఎస్

## కొత్త రేషన్‌కార్డులు, కొత్త ఇళ్లు ఎన్నికల తరువాత..

## పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** శ్రీకాంతచారి ఆత్మబలిదానానికి చలించి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని బిఆర్ఎస్ మాత్రం శ్రీకాంతా చారి తల్లికి అన్యాయం చేసిందని లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో 13ఎంపి సీట్లు కాంగ్రెస్ గెలుచు కోబోతుందని తెలంగాణ అమరవీరులను విస్మరించిన బిఆర్ఎస్‌కు అసలు ఎంపి సీట్లే రావని సాగునీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. గాంధీ భవన్‌లో హుజూర్‌నగర్ నుంచి బిఆర్ఎస్‌కు చెందిన పలువరు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శ్రీకాంత చారీ తల్లి శంకరమ్మతో పాటు పలువరు చేరారు. ఎఐసిసి ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షీ, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కండువా కప్పి స్వాగతం పలికారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లా డుతూ శంకరమ్మ నాపై పోటీ చేసినా వ్యక్తిగత వైరంలేదని ఏఐసిసి సూచనల మేరకు ఇతర పార్టీల నాయకులను ఆహ్వానిస్తున్నామన ఆయన తెలిపారు. హుజుర్‌నగర్‌లో బిఆర్ఎస్ పూర్తిగా ఖాళీ అయిందని ఆయన ప్రకటించారు. బిఆర్ఎస్ జనాలను మోసంచేసి మళ్ళీగెలవాని చూస్తున్నదని ఆయన అన్నారు. తెలంగాణకు మోడీచేసింది ఏమీలేదని మోడీ తెలంగాణకు ఏంచేశారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. రిజర్వేషన్ రద్దుపై బిజెపి అనేకసార్లు మాట్లాడినారని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. రాష్ట్రంలో ఒక్కనిమిషం కరెంటు పోతలేదని ఆయన చెప్పారు. మా ప్రభుత్వం మొత్తం సిఎం నుంచి మొదలు కొని అందరం ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని గడీలలో దాక్కోవడంలేదని ఆయన చెప్పారు. రాష్ట్రంలో 25లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు,. ఎన్నికలు కాగానే రేషన్ కార్డులు అర్హులైన వారికి ఇళ్ళు కట్టిస్తామని తెలిపారు. తడిసిన ధాన్యం ఎంఎస్‌పి ధరకు కొనుగోలు చేస్తామని చెప్పారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని తెలిపారు. బిఆర్ఎస్ ఒక్కసీటుగెలువదు బిజెపి మూడు సీట్లు, ఎంఐఎం ఒకసీటు, మేం 13సీట్లు గెలుస్తున్నామని ఆయన ఎన్నికల ఫలితాలు ప్రకటించారు. నల్లగొండ ఎంపి స్థానం దేశంలోనే అత్యంత అధిక మెజార్టీతో కాంగ్రెస్ గెలువ బోతుందని ఆయన తెలిపారు. శ్రీకాంతచారీ తల్లి శంకరమ్మ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మాకు అన్యాయం చేసింది, మీరు కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేయండని కోరారు.


గురువారం గాంధీభవన్‌లో శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుతున్న ఎఐసిసి ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షీ, చిత్రంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు

# పంటల బీమాకు రూ.3 వేల కోట్లు

## రైతు కమిషన్ ఏర్పాటు

## గ్రామాన్ని యూనిట్‌గా చేసే అవకాశం

## స్టేట్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీలో మార్పులు

## వ్యవసాయ శాఖ ప్రతిపాదనలు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** వచ్చే వానాకాలం సీజను నుండి కేంద్రం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్‌బివై) పంటల బీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేసేందుకు వ్యవసాయ శాఖ కసరత్తు చేస్తోంది. దీనికి సంబంధించిన విధివిధాలు, మార్గదర్శకాలను రూపొందించే పనిలో వ్యవసాయ శాఖ అధికారులు నిమగ్నమయ్యారు. ఇందుకుగాను రైతులు చెల్లించాల్సిన బీమా ప్రీమియంలో 50 శాతం మేర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటాగా వానాకాలం, యాసంగి సీజన్లకు 3,000 కోట్ల రూపాయల మేర భరించాల్సి ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ముందుగా రైతు కమిషన్‌ను ఏర్పాట్లు చేయాలని ఆలోచన చేస్తున్నారు. అంతేకాకుండా గతంలో ఏర్పాటు చేసిన స్టేట్ లెవల్ కో ఆర్డినేషన్ కమిటీ ఆన్ క్రాప్ ఇన్సురెన్స్‌లో మార్పులు చేసి సలహాలు, సూచలను స్వీకరించేందుకు సిద్ధమవుతున్నారు. అయితే పంట నష్టాన్ని ఇప్పటి వరకూ మండలం యూనిట్‌గా తీసుకుని అంచనా వేసేవారు. దీనిపై పలు విమర్శలు, అభ్యంతరాలు రావడంతో ఇప్పుడు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అలాగే వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి ఒక శాస్త్రవేత్తను ఈ కమిటీలో చేర్చాలనే దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిసింది. కాగా తెలంగాణలో మళ్లీ ఫసల్ బీమా యోజన పథకంలో చేరుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. రైతులకు రక్షణగా నిలిచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు బీమా పరిహారం అందనుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కాగా గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో కొంత కాలం పాటు ఈ పథకాన్ని అమలు చేసింది. ఇందులో భాగంగా 2019-20 సంవత్సర కాలానికి తెలంగాణలో 10.34 లక్షల మంది రైతులు ఈ పథకంలో చేరితే ప్రకృతి వైపరీత్యాల కారణంగా అప్పట్లో పంటలు నష్టపోయిన 3.24 లక్షల మందికి పంటల బీమా పరిహారం అందింది. తదుపరి దాన్ని నిలిపివేసింది. అప్పటి నుండి రాష్ట్రంలో పంటల బీమా పథకం ఏదీ అమల్లో లేకుండా పోయింది. ఫలితంగా అకాల వర్షాలు, వడగండ్ల వానలు, కరువు పరిస్థితులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు బీమా పరిహారం లేకుండా పోయింది. తాజాగా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో చేరుతుండటంతో ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలు, రైతులను కాపాడే వీలు కలుగనుంది.

# దేవాలయ భూములు అన్యాక్రాంతం కానీయొద్దు


## అధికారులకు ఆ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ ఆదేశం

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు ఎండోమెంట్ కమిషనర్ కార్యాలయంలో ఆమె ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో దేవాదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావుతో పాలు పలువురు అడిషనల్ కలెక్టర్లు, జాయింట్ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, ప్రధాన దేవాలయాల ఈవోలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న దేవాలయాల భూముల వివరాలను సేకరించి ఆ భూములు అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అదే విధంగా ఇది వరలో అన్యాక్రాంతమైన దేవాలయ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

వేసవి తీవ్రత దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో భక్తులకు తగిన మౌలిక సదుపాయాలు, తాగు నీరు, గ్రీన్ మ్యాట్స్, కార్పెట్స్, భక్తులకు ఎండ ప్రభావం తగులకుండా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే, దేవాలయ నిధులు దుర్వినియోగం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా ఆమె ఆదేశించారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.

10-5Pg-II-1exHMNWJQEVRS.qxd:10-5Pg-II-1exHMNWJQEVRS.qxd 10/05/24 12:43 AM Page 1

వాసులు గత వారంరోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

అనంతపురం : fb.com/vaartha

Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

10-5-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 100 పేజీలు: 8+8 వెల: 6.50

## కవిత, కేజ్రీవాల్‌పై నేడు ఇడి ఛార్జిషీట్ దాఖలు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహాడ్ జైల్లో వున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితలపై శుక్రవారం నాడు ఈడీ అధికారులు సిబిఐ ప్రత్యేక కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయనున్నారు. దీనిపై సిబిఐ ప్రత్యేక కోర్టుకు గురువారం నాడు ఈడీ అధికారులు సమాచారం అందించారు. గత మార్చి నెల 15వ తేదీన కవితను, 21వ తేదీన కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేయడం తెలిసిందే.
అనంతరం కొన్ని రోజులు తమ కస్టడీలో వుంచుకుని విచారించి దీని తరువాత ఇద్దరిని తీహాడ్ జైలుకు తరలించడం విదితమే.




# ఐదేళ్ల భవిష్యత్తుకు మీ ఓటు

- మాయలతో వస్తున్న చంద్రబాబును నమ్మకండి
- వైఎస్సార్సీ గెలిస్తేనే సంక్షేమ పథకాలు
- కల్యాణ దుర్గం బహిరంగ సభలో సిఎం జగన్
- ఉవ్వెత్తున ఎగసిన జనసంద్రం



జనసంద్రమైన కళ్యాణదుర్గం



సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

**కళ్యాణదుర్గం, మే 9 ప్రభాతవార్త** ఈ ఎన్నికలు ఎమ్మెల్యేలను, ఎంపిలను గెలిపించుకోవడానికి కాదు, మన ఐదేళ్ల భవిష్యత్తు బాగుండాలంటే మీకు మంచిచేసిన ప్రభుత్వాన్ని అశీర్వదించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మీ బిడ్డ చేసిన మంచిని గుర్తించి ఓటు వేసి నవరత్నాల పథకాలు కొనసాగించేందుకు ప్రజలు సిద్ధం కావాలని, పొరపాటు చేస్తే మన పథకాలు ముగింపేనన్న సత్యాన్ని గుర్తుంచుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కళ్యాణదుర్గం వాల్మీకి సర్కిల్‌లో భారీ బహిరంగ సభలో ఎన్నికల శంఖారావం పూరించారు. నియోజకవర్గవ్యాప్తంగాజనంతో కళ్యాణదుర్గం జనసము ద్రమైంది. ఈ సంద ర్భంగా హెలి ఎ్యాడ్ నుండి ప్రత్యేక బస్సులో పట్టణ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించగా, జైజగన్ అంటూ పార్టీ పతాకాలు పట్టుకుని కార్యకర్తలు, జనం నీరాజం పట్టారు. అనంతరం బసుపై ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక నుండి అయన ప్రసంగిస్తూ 59 నెలల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని, 99శాతం మ్యానిఫెస్టో హామీలను నెరవేర్చామని, 2.31లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని, అక్క,చెల్లెమ్మలకు నేరుగా రూ.2.70లక్షల కోట్ల సంక్షేమ పథకాలను బటన్ నొక్కి ఖాతాల్లోకి జమచేసి, అర్థిక స్వాలంభన కల్పించామన్నారు. విశ్వ సనీయతకు అర్థం చెప్పింది మీ బిడ్డే. పాంశాలల రూపు రేఖలు మార్చామని, విద్యకు పెద్దపీట వేసి ఇంగ్లీషు మాద్యమంలో బోధనతో రేపటి పౌరుల భవిష్యత్తుకు బంగారు బాటల వేసామన్నారు. అక్క చెల్లెమ్మల కోసం అసరా,చేయూత, సున్నా వడ్డీ, కాపునేస్తం, ఈబిసి నేస్తం అమలు చేసామని, అక్కచెల్లెమ్మల పేరునే 31 లక్షల ఇళ్లపట్టాలు ఇచ్చి, 22 లక్షల ఇళ్ల నిర్మాణాలు కడుతున్నామన్నారు. అవ్వాతాతలకు ఇంటి వద్దకే రూ.3వేల పెన్షన్,సంక్షేమ పథకాలు, పౌరసేవలు అందిస్తున్నామన్నారు .పెట్టుబడి సాయంతో రైతన్నలకు తోడుగా నిలిచామని, పగటిపూటే 9 గంటల ఉచిత విద్యుత్,సకాలంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు,పంట నష్టపోతేఇన్‌పుట్ సబ్సిడీలు అందిస్తున్నా మన్నారు. పేదవాడి ఆరోగ్యం కోసం పరితపించి అరోగ్య సురక్ష పథకాల ద్వారా వైద్యుల సేవలు, అరోగ్యశ్రీ ద్వారా రూ.2 5లక్షల మేరకు చికిత్సలు అందిస్తున్నామన్నారు. 14 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా చేసానని చెప్పుకుంటున్న చంద్రబాబు పేరు చెబితే ఒక్క పథకమైనా గుర్తుకు వస్తుందా అన్నారు. 2014లో విభజన రాష్ట్రంలో అధికారమిస్తే 600 హామీలతో మ్యానిఫెస్టో ప్రకటించి ఒక్కటైనా అమలు

>>2




# ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటా

- మైనార్టీ ఓట్ల కోసం టిడిపి నాటకాలు
- ఉర్దూను అధికార భాష చేశాం
- ఏడుగురు మైనార్టీలకు ఎమ్మెల్యే, నలుగురికి ఎమ్మెల్సీలుగా అవకాశం
-175 సీట్లలో 4 శాతం రాజకీయ రిజర్వేషన్ ఇచ్చాం, కర్నూలు సభలో సిఎం జగన్



గురువారం కర్నూలు బహిరంగసభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్, హాజరైన అశేష ప్రజానీకం

**కర్నూలుకలెక్టరేట్,మే9,ప్రభాతవార్త:** సంక్షేమ పథకాల అమలులో ముస్లిం మైనార్టీల రిజర్వేషన్లను 4శాతం అమలు చేస్తామని ముస్లిం మైనార్టీలకు అండగా నేనుంటానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం మేము సిద్ధం బహిరంగ సభల్లో భాగంగా గురువారం కర్నూలు నగరంలో స్థానిక వైఎస్సార్ విగ్రహం సర్కిల్ నుండి బహిరంగ సభలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఆరు నూరైనా నూరు ఆరైనా మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్ ఉండి తీరాల్సి ందేనని ఇది వైఎస్సార్ బిడ్డ మాటని ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం తాను ఎంత దూరమైనా పోరాడుతానని వారికి అండగా ఉంటానని తెలిపారు. మైనార్టీల రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెబుతున్న బీజేపీతో చంద్రబాబు నాయుడు చేతులు కలిపారని మైనార్టీలకు వ్యతిరేకంగా చంద్రబాబు నాయుడు ఉన్నారని కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కల్లబొల్లి కబుర్లు చెబుతూ ముస్లిం మైనార్టీలను మోసం చేస్తున్నారని చంద్రబాబుది ఊసరవెల్లి రాజకీయమని ఆయన ధ్వజమెత్తారు. 4శాతం రిజర్వేషన్ల అంశం, సీఏఏ

>>2

# ఈ ఎన్నికలు కీలకం

## రాజ్యాంగాన్ని రద్దుచేసేందుకు బిజెపి వ్యూహం
## ఎన్‌డిఏ హయాంలో పెరిగిన పేదరికం
## సిపిఎం అగ్రనేత సీతారాం ఏచూరి



**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ భవిష్యత్తులో 2024 ఎన్నికలు కీలక పరిణామంగా ఉంటాయని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తెలిపారు. పదేళ్ళ భారతీయ జనతాపార్టీ పాలనలో దేశంలో పేదల బ్రతుకు తెరువు కష్టంగా మారిందన్నారు.దీనిపై ఎన్నికల ప్రచారంలో మోడీ మాట్లాడటంవ లేదన్నారు.ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా గురువారం విజయవాడ బాలోత్సవ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి ప్రణాళిక జరుగుతోందన్నారు. పెట్టుబడుదారులకు, ధనవంతులకు అనుకూలరీతిలో కేంద్రం వ్యవహారిస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం దగ్గర జవాబుదారీతనం లేదన్నారు.తాము ఇచ్చిన చాలా ఫిర్యాదులకు ఎకనాలెడ్జిమెంట్ కూడా లేదన్న ఆయన 42 శాతం గ్రాడ్యుయేట్లు మనదేశంలో నిరుద్యోగులుగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీడీపీ దారుణంగా పడిపోయింది. పేదరికం పెరుగుతోంది. వినాశకాలే విపరీత బుద్ది అన్న రీతిగా ఉంది. దేశంలోని ప్రతీదీ అదానీకి ఇచ్చాడు ప్రధాని మోడీ అంటూ మండిపడ్డారు. సైనికులు అనే జైహింద్ కాస్తా జియో హింద్ అయిపోయిందని ఆరోపించారు ఏచూరి.. బ్లాక్ మని టెంపోలో వెళ్తుంటే..ఈడీ ఏం చేస్తోందని నిలదీశారు. మతోన్మాద ఘర్షణలను రెచ్చగొట్టే వ్యాఖ్యానం ఎక్కువ జరుగుతోంది. ఇండియలైన్స్ కాదు అండియలైన్స్ అని పిలవాలని ఎద్దేవా చేశారు. స్థానిక పార్టీలతో పొత్తు పెట్టుకున్న చోట మాత్రమే బీజేపీ కొంత లాభపడే అవకాశాలున్నాయి. స్థానిక పార్టీల ఓట్లును బీజేపీ వినియోడించుకుంటుందని విమర్శించిరు. ఇక, ప్రధాని నరేంద్ర మోడీ ఎలక్టోరల్ బాండ్స్ కొనకపోతే ఈడే, సీబీఐను ప్రయోగించారని ఆరోపించారు. మనీలాండరింగ్‌ను ఎల్క్టోరల్ బాండ్స్ పేరుతో కుంభకోణాలను లీగలైజ్ చేశారు. మోడీ అని మండిపడ్డారు. డబుల్ ఇంజన్ సర్కార్, బుల్డోజర్ పాలిటిక్స్ యూపి, మణిపూర్ లలో చూశాం ఏం జరుగుతోందో..అని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, రాజ్యాంగం మతం గురించి మాట్లాడదు. వెనుకబడిన తనం ఎవరికైనా ఉండచ్చు..కానీ కులం, మతంలో ఉండదని స్పంష్టం చేశారు. ఇక, బీజేపీ ఎన్నికలను తనంతట తాను నెగ్గలేదు సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరిజోస్యం చెప్పారు .నల్లధనం లేకుండా చెస్తానని చెప్పిన మోడీ ఇప్పుడు అదానీ,అంబానీలు కాంగ్రెస్‌కు నల్లడబ్బుడ ఇస్తున్నారని చెబుతున్నారు.అంటే దేశంలో నల్లడబ్బు ఉందని మోడీనే మాట్లాడటం లేదని మండిపడ్డారు.దేశంలో ఉన్న పోర్టులు,మౌలిక సదుపాయాలు ప్రాజెక్టులన్ని అదనీ,అంబానీకి మోడీ ఇచ్చారన్నారు,అంటే రూ.17వేల కోట్లు ఆస్తి ఉన్న అదానీ మోడీ అండతో ఇప్పుడు కుబేరుడుగా మారాడన్నారు.ఉత్తర భారతంలో బిజెపికీ సీట్లు తగ్గుతున్నాయని,ఇండియా కూటమికి పెరుగుతున్నాయన్నారు.ఎన్నికల బాండ్లు పేరుతో మోడీ అవినీతిని చట్టబద్దం చేసాడన్నారు.నష్టాల్లో ఉన్న కంపెనీలన్ని మోడీ బ్యాండ్లు కొన్నాయన్నారు.ఈ విధంగా రూ.వందల కోట్లు బిజెపికి వచ్చాయన్నారు.అవినీతిని చట్టబద్దం చేసిన నేతగా మోడీ చరిత్రలో నిలుస్తారన్నారు.ఆయన ప్రభుత్వ పతనం ఎంతో దూరంలో లేదన్నారు.

# ఉచిత రేషన్‌తో బతుకులు బాగుపడవు : ప్రియాంకగాంధీ



**రాయ్‌బరేలి, మే 9 :** ఇప్పటికే మూడు దశల లోకసభ ఎన్నికలు పూర్త య్యాయి. మరో నాలుగు దశల్లో వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ తరుణంలో కాంగ్రెస్ నాయకురాలు, లోక్‌సభ ఎలక్షన్ స్టార్ క్యాంపెయినర్ ప్రియాంకగాంధీ గురువారం బిజెపిని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్‌గాంధీ పోటీ చేసే ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బలేరిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రియాంకగాంధీ మాట్లాడుతూ.. ఆత్మనిర్భర్ భారత్ మీద విరుచుకుపడ్డారు. కేంద్రం అందించే ఐదు కిలోల రేషన్‌తో ప్రజల బతుకులు

>>2

# బాబు వాగ్దానాలు అమలు చేయలేనివి: సజ్జల



**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:**విపక్షాల మాదిరిగా దగాకోరు మాటలు,అమలుగాని వాగ్దానాలతో తమ పార్టీ ప్రజల మధ్యకు వెళ్ళడం లేదని ఏపీ ప్రభుత్వ సలహాదారులు,వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.గత ఎన్నికల సందర్భంలో తమ ముఖ్యమంత్రి జగన్ నవరత్నాలు పథకాలు అమలు చేస్తామన్నారు.99శాతం వాగ్దానాలు అమలు చేసారు.ఇప్పుడు నవరత్నాలుప్లస్‌తో తొమ్మిది హామీలతో ఎన్నికల్లోకి వస్తున్నారన్నారు.మంచి జరిగిందంటేనే ఓటేయమని సీఎం జగన్ ధైర్యంగా చెప్పుతున్నారన్నారు.,గురువారం తాడేపల్లి వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్ళలో ఏం చేసామో ఎప్పటికప్పుడు చెబుతునే ఉన్నామన్నారు.ఇంకా నాలుగు రోజుల్లో ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారు.రాష్ట్రాభివృద్ధిపై ప్రతిపక్షాలకు అవగాహనలేదన్నారు.అభివృద్ధి జరుగలేదని చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారు. గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా పౌర సేవలు అందిస్తున్నామన్నారు.రెండేళ్ళ కరోనా సంక్షోభం ఉన్నా సంక్షేమ పథకాలు ఆపలేదన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి,మార్పు వాళ్ళకు కనిపించడం లేదన్నారు. ప్రతి సచివాలయం పరిధిలోను రూ.20కోట్లు నుంచి రూ.30కోట్లు సంక్షేమం అందిందన్నారు.బాబు హాయంలో డ్వాక్రా రుణాలు రద్దు చేయలేదన్నారు.సున్నా వడ్డీ ఆపేసారన్నారు.పేదల కుటుంబాలు బాగుపడేలా సంక్షేమ పథకాలు అందించామన్నారు.16లక్షల మంది మహిళలకు చేయూత పథకం ద్వారా సాయం అందించామన్నారు.మహిళలకు రూ.75వేల చేయూతను కల్పించామన్నారు. పేదలు వారి కాళ్ళమీద వారు నిలబడేలా ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. మహిళల

>>2

# అందని ఉద్యమ ఫలితాలు

- కాపులను వెన్నుపోటు పొడిచిన వైఎస్సార్సీప్రభుత్వం
- సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలి
- కాపు రిజర్వేషన్ పోరాట సమితి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉద్యమం చేసి సాధించుకున్న ఫలాలు నేడు కాపు కులాలకు అందకుండా పోతున్నాయని, కాపులకు వెన్నుపోటు పొడిచిన వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడాలని రాష్ట్ర కాపు రిజర్వేషన్ పోరాట సమితి సభ్యులు పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల కోసమే టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి జత కలిశాయని దానికి అందరూ సహాకరించాలని రాష్ట్ర కాపు జేఏసీ నేతలు కోరారు. గురువారం కాకినాడ రమణయ్య పేటలోని రాష్ట్ర కాపు జేఏసి కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసు స్వగృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాపు జేఏసి కన్వీనర్ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, రాష్ట్ర కాపు జేఏసి నాయకులు ఆకుల రామకృష్ణ, ఆరేటి ప్రకాష్ ఇంకా కాపు జేఏసి నాయకులు మాట్లాడారు. కాపు జేఏసి నాయకత్వంలో ఉద్యమం చేసి సాధించుకున్న ఫలాలు నేడు కాపు కులాలకు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్లో 2వేల కోట్ల కేటాయింపు, ఐదు శాతం ఈడబ్ల్యూఎస్, రిజర్వేషన్ ఫలాలు అందడం లేదన్నారు. కాపులకు బీసీ రిజర్వేషన్లు అంశం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోనిదేనని కేంద్ర పభుత్వం ప్రకటించినా సీఎం జగన్ వాటిని ముందుకు తీసుకెళ్లలేదన్నారు. కాపు కులాలకు లక్ష రూపాయలు సబ్సిడీతో 2 లక్షల రూపాయల రుణ సదుపాయం కల్పించారన్నారు.

# కుప్పంతో పోటీపడి మంగళగిరిని అభివృద్ధి చేస్తా

## - నా మెజార్టీ తగ్గించేందుకు రూ.300ల కోట్ల దోపిడి సొమ్ము పంపారు
## - అధికారంలోనికి వచ్చిన వెంటనే అమరావతి పనులు ప్రారంభిస్తాం
## - మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్

**మంగళగిరి,మే 9,ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికల్లో మీ అందరి ఆశీసు స్సలతో ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఎంత అభివృద్ధి చేస్తానో ఆలోచించండి,పేదరికం లేని మంగళగిరి నా లక్ష్యం,కుప్పంతో పోటీపడి మంగళగిరిని అభివృద్ధికి కేరాఫ్‌గా మారుస్తా అన్నారు.



**--ఓటుకు రూ.10వేలు ఇస్తారట...అదంతా మీడబ్బే**

మంగళగిరిలో నా మెజార్టీ తగ్గించేందుకు జగన్ రూ.300కోట ్ల దోపిడి సొమ్ము పంపారు.ఓటుకు 10వేలు ఇస్తారట,తీసుకొ ండి అదంతా మీ డబ్బే,విద్యుత్ చార్జీలు,ఆరి ్టసీ చార్జీలు,చెత్తపన్ను వంటి రకరకాల పేరుతో జగన్ ఒక్కో కుటుంబం నుంచి రెండున్నరలక్షలు కొట్టేశారు.బిడ్డల భవిష్యత్ మీ ఓటుపైనే ఆధారపడి ఉంది.ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటా, మరో 40ఏళ్ళు రాజకీయాల్లో ఉండాలని వచ్చా.అయిదేళ్ళ తర్వాతి మీతో శభాష్ అన్పించుకుంటా,రాబోయే ఎన్నికల్లో తనను అత్యధికి మెజార్టీతో గెలిపించాలని లోకేష్ కోరారు.

**--బిడ్డల భవిష్యత్తుకు లోకేష్‌ను గెలపించండి : సుహాసిని**

ఇక్కడి పరిస్థితులు చూశాక ఐదేళ్ళుగా ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారో అర్థమవుతోందని నందమూరి సుహాసిని పేర్కొన్నారు.మీ పిల్లల భవిష ్యత్తు కోసంయువనేత లోకేష్‌ను ఎన్నికల్లో ఆశీర్వదించండి,రాబోయే మూడు రోజులే కీలకం,మంగళగిరి పసుపు జెండా ఎగరాలి,లా ్యండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజలు భూములు కొట్టేయడానికి వైసీపీ పెద్దలు ప్రయత్నిస్తున్నారు.

తాను మంగళగిరి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాక కుప్పం నియోజకవర్గంతో పోటీపడి మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని యువనేత నారా లోకేష్ చెప్పారు.గత పదిరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా యువగళం సభలో పాల్గొంటూ నియోజకవర్గానికి దూరంగా ఉన్న లోకేష్ గురువారం తల్లి భువనేశ్వరీతో కలసి కురగల్లు రచ్చబండ కార ్యక్రమంలో పాల్గొన్నారు.ఇప్పుడు కుప్పం,హిందూపూర్,మంగళగిరి నియోజకవర్గాల నడుమ పోటీ నడుస్తుంది.ఎక్కువ మెజార్టీ ఎక్కడ వస్తుందనే విషయంలోనే మా మధ్య ప్రధానపోటీ నెలకొందని లోకేష్ చమత్కరించారు.ఇక్కడ చేపట్టిన 29అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు కుప్పంలో కూడా అమలు చేయాలని అమ్మ కోరుతున్నారన్నారు.ఐదేళ్ళుగా సొంత కుటుంబ సభ్యుడిలా నియోజకవర్గ ప్రజలకు వెన్నంటి నిలిచి సేవలందించాను.పాతికేళ్ళు అధికారం అనుభవించిన మురుగుడు హనుమంతరావు కుటుంబం,ఆళ్ళ రామకృష్ణారెడ్డి నేను చేసి సేవా కార్యక్రమాల్లో 10శాతమైనా చేశారా? కురగల్లు ప్రజలు ఆర్కేకు మెజార్టీ ఇచ్చి గెలిపిస్తే ఇక్కడి ప్రజల ఇళ్ళపైకా ప్రొక్లెయినర్లు పంపాడు,ఆ సమయంలో నేను కోర్ ్టకెళ్ళి స్టేతెచ్చి ప్రజలకు అండగా నిలిచాను.ఎమ్మెల్యే ఆర్కే అయిదేళ్ళుగా నియోజకవర్గాన్ని గాలికొదిలేశారు.

**--మూడు ముక్కలాటతో అమరావతి నాశనం**

సీఎం జగన్మోహనరెడ్డి మూడు ముక్కలాటతో అమరావతిని సర్వనాశనం చేశారు.రాష్ట్రం కోసం భూములిచ్చిన రైతులకు కనీసం కౌలు డబ్బు కూడా అందించకుండా ఇబ్బంది పెట్టారు.అధికారంలోనికి రాగానే యుద్ధప్రాతిపదికన రాజధాని పనులు ప్రారంభిస్తాం,మంగళగిరి బిడ్డలకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పిస్తాం,గత ప్రభుత్వ హాయాలో ఆటోనగర్‌లో నేను ఏర్పాటుచేసిన కేర్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో 580మంది పనిచేస్తున్నారు.నన్ను మంగళగిరి

**--యువనేత దృష్టికి కురగల్లు వాసుల సమస్యలు**

కురగల్లు రైతుల పలు సమస్యలను యువనేత లోకేష్ దృష్టికి తెచ్చారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కౌలు బకాయిలు ఇప్పించాలి,స్మశానవాటిక లేక ఇబ్బంది పడుతున్నాం.చనిపోయిన వారికి గౌరవప్రథంగా అంతిమ సంస్కారాలు నిర్వహించలేకపోతున్నాం.అధికారంలోనికి వచ్చిన వందరోజుల్లో రాజధాని రైతులకు కౌలు బకాయిలు చెల్లిస్తాం,అధికారులతో మాట్లాడి టిడ్కో లబ్ధిదారుల సమస్య పరిష్కరిస్తాం,రాబోయే ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని యువతనే లోకేష్ కోరారు.

**--లోకేష్ దృష్టికి నిడమర్రు ప్రజల సమస్యలు**

నిడమర్రు లో జరిగిన రచ్చబండలో స్థానికులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు.కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందని వితంతు పెన్షన్‌ను కట్‌చేశారు.మంగళగిరి ఐటి కంపెనీలు తీసుకురావాలి,ప్రస్తుత ప్రభుత్వాసుపత్రిని 10పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలని విన్నవించారు.యువనేత లోకేష్ స్పందిస్తు

రూ.3వేల పెన్షన్‌ను రూ.4వేలకు పెంచుతాం.రాజధానికి భూలిచ్చిన రైతులకు న్యాయం చేస్తాం.

మంగళగిరిగి కి ఐటి కంపెనీలు తెచ్చి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తాం,పశువుల హాస్పటల్,ప్రభుత్వాసుపత్రి విస్తరణ అంశాన్ని పరిశీలిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:09/05/24

| DAY - SINGAM SERIES Dr No:238 | DAY - KUIL SERIES Dr No:238 |
|---|---|
| 1st Prize Rs.100000/- 838139 | 1st Prize Rs.100000/- 133378 |
| 2nd Prize Rs.7000/- 39432 | 2nd Prize Rs.7000/- 44023 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01188 07069 18606 27874 34505 | 00576 07574 29233 29402 52893 |
| 74221 76047 86380 95754 95819 | 58932 72771 76344 78249 80810 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1877 2856 3212 3642 3801 4283 6279 | 1318 1357 1928 1943 2827 4340 6261 |
| 6303 8596 9915 | 7979 8221 9738 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0334 1409 1442 2106 3058 6334 6690 | 0408 0429 1019 3868 5150 6567 6690 |
| 6758 9478 9827 | 7652 8413 9286 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0288 1741 3282 5240 6217 7910 9333 | 0156 1619 2803 4352 6203 7234 8895 |
| 0373 1862 3346 5256 6250 8115 9348 | 0166 1744 2979 4380 6262 7236 8971 |
| 0554 2172 3370 5365 6412 8192 9465 | 0198 1847 3123 4407 6338 7274 9067 |
| 0753 2182 3510 5658 6465 8216 9520 | 0251 1904 3292 4448 6441 7374 9301 |
| 0782 2289 3624 5744 6617 8302 9535 | 0366 1927 3469 4641 6461 7389 9351 |
| 0908 2304 4101 5787 6689 8459 9564 | 0544 1972 3591 4649 6518 7415 9517 |
| 1043 2312 4229 5791 6691 8568 9727 | 0683 1983 3616 4871 6524 7631 9640 |
| 1123 2415 4233 5824 6879 8577 9863 | 0831 2042 3668 4878 6552 7841 9786 |
| 1239 2669 4351 5850 6976 8610 9894 | 0931 2245 3776 5070 6836 7854 9825 |
| 1299 2712 4487 5865 7083 8656 9988 | 1065 2341 3834 5249 6866 8045 9941 |
| 1373 2965 4529 5930 7124 8679 | 1260 2471 3837 5277 7035 8120 |
| 1426 3054 4536 5933 7183 8711 | 1268 2516 3866 5350 7070 8386 |
| 1580 3120 4626 6082 7258 8878 | 1281 2547 3989 5637 7088 8446 |
| 1657 3192 4731 6139 7662 8990 | 1361 2639 4190 6080 7210 8499 |
| 1713 3226 4733 6145 7844 9182 | 1580 2746 4238 6178 7220 8873 |

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:09/05/24

| DAY - ROSA SERIES Dr No:238 | DAY - DEAR SERIES Dr No:238 |
|---|---|
| 1st Prize Rs.100000/- 371453 | 1st Prize Rs.100000/- 572491 |
| 2nd Prize Rs.7000/- 13807 | 2nd Prize Rs.7000/- 43853 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05221 13256 20369 20743 36751 | 07243 10642 16181 30467 60052 |
| 67174 90268 93435 93498 96480 | 88635 96356 97954 98725 98955 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0729 3766 5197 6016 6047 7230 8530 | 0578 1227 1436 3093 3340 5304 6183 |
| 9409 9492 9866 | 7676 9348 9653 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0800 0931 1532 1616 2245 2826 3025 | 0509 0846 1487 2868 3186 3207 5139 |
| 3065 5904 8478 | 7132 8273 9395 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0055 1410 2948 4693 5769 7292 9055 | 0007 1478 3197 4404 6591 7833 9280 |
| 0256 1501 2960 4702 6067 7433 9125 | 0016 1862 3359 4714 6631 8050 9410 |
| 0269 1580 3084 4758 6246 7474 9147 | 0142 2245 3368 4765 6667 8070 9438 |
| 0270 1700 3168 4868 6296 7478 9220 | 0147 2311 3594 4887 6786 8234 9444 |
| 0316 1735 3411 4974 6302 7516 9575 | 0290 2407 3599 5207 6897 8252 9536 |
| 0368 1809 3510 4998 6328 7709 9795 | 0391 2460 3626 5832 7068 8317 9618 |
| 0445 1925 3596 5117 6559 7896 9835 | 0424 2534 3667 5948 7089 8366 9765 |
| 0624 1986 3941 5130 6615 8024 9841 | 0440 2617 3697 5957 7133 8704 9856 |
| 0654 1993 4072 5260 6676 8113 9846 | 0573 2733 3756 6129 7160 8734 9879 |
| 0840 2139 4145 5335 6903 8369 9896 | 0592 2958 3936 6159 7251 8742 9929 |
| 1069 2219 4451 5426 6964 8425 | 0699 2976 3961 6248 7359 8748 |
| 1183 2641 4519 5521 7074 8470 | 0729 2986 3972 6337 7542 8845 |
| 1233 2753 4547 5588 7173 8586 | 0909 3027 4008 6438 7589 8995 |
| 1283 2770 4572 5659 7219 8708 | 1174 3034 4020 6455 7634 9172 |
| 1393 2856 4626 5719 7258 8792 | 1217 3096 4263 6457 7792 9210 |

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:09/05/24

| DAY - THANGAM SERIES Dr No:238 | DAY - VAIRAM SERIES Dr No:97 |
|---|---|
| 1st Prize Rs.100000/- 957346 | 1st Prize Rs.50000/- 218171 |
| 2nd Prize Rs.7000/- 32344 | 2nd Prize Rs.7000/- 88329 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09002 23077 23927 36674 59406 | 02643 21344 25416 30368 48694 |
| 69844 83326 92321 98009 98361 | 58055 76119 78704 88965 92941 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2046 2855 3075 5035 6052 6605 7024 | 0791 1147 1525 1538 2423 2781 4023 |
| 7205 8454 9151 | 9325 9483 9809 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0051 0401 1139 2906 4973 5685 6708 | 0243 4108 6908 6940 7230 7461 7868 |
| 6900 7524 9804 | 9025 9222 9384 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0032 1591 2894 3778 6043 7240 8915 | 0101 1174 2247 4110 5549 7205 8759 |
| 0324 1799 3003 3962 6166 7304 8919 | 0107 1253 2521 4254 5550 7243 8821 |
| 0410 1848 3034 4057 6316 7521 9209 | 0114 1317 2642 4326 5594 7272 8837 |
| 0565 1865 3148 4547 6322 7561 9217 | 0303 1381 2730 4492 5750 7400 8863 |
| 0601 2102 3159 4630 6343 7613 9333 | 0512 1521 2992 4538 5990 7445 8927 |
| 0618 2144 3250 4836 6366 7630 9421 | 0659 1530 3041 4540 5994 7454 8944 |
| 0619 2182 3311 5125 6532 7764 9429 | 0691 1566 3291 4542 6134 7732 8998 |
| 0873 2284 3356 5194 6543 7777 9888 | 0693 1682 3361 4637 6323 7752 9354 |
| 1075 2286 3541 5332 6552 8082 9927 | 0765 1716 3409 4638 6525 7834 9693 |
| 1210 2608 3580 5334 6671 8129 9955 | 0872 1903 3511 4931 6683 7920 9839 |
| 1236 2637 3588 5367 6737 8143 | 0933 2041 3519 5066 6856 8311 |
| 1290 2754 3602 5394 6838 8363 | 0991 2062 3812 5383 6934 8361 |
| 1310 2767 3628 5424 6847 8422 | 1022 2139 3831 5479 7003 8495 |
| 1386 2815 3651 5763 7023 8632 | 1061 2157 3914 5522 7032 8596 |
| 1399 2861 3686 5893 7176 8842 | 1108 2198 3985 5530 7146 8714 |

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:09/05/24

| DAY - NALLANERAM SERIES Dr No:238 | DAY - MANI SERIES Dr No:97 |
|---|---|
| 1st Prize Rs.50000/- 722337 | 1st Prize Rs.50000/- 697942 |
| 2nd Prize Rs.7000/- 65749 | 2nd Prize Rs.7000/- 49581 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04144 08602 31849 46391 53413 | 02974 18201 22430 30803 43416 |
| 56774 60751 72023 79011 84738 | 46547 79714 84006 93789 94140 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0203 2435 4618 5462 6452 6483 6909 | 0666 1552 1976 3462 4838 5501 5610 |
| 7308 8501 8997 | 6993 8637 9897 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1323 1539 1616 1673 3109 4156 4360 | 1343 1624 2636 2963 3195 6361 7156 |
| 6002 7791 9410 | 7336 7548 9568 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0109 1408 3225 4307 5683 7411 9204 | 0148 1501 3482 5270 6738 8051 9329 |
| 0148 1461 3305 4352 5784 7472 9218 | 0320 1546 3577 5276 6783 8142 9517 |
| 0170 1519 3424 4443 5957 7516 9247 | 0329 1580 3622 5421 6794 8149 9605 |
| 0177 1576 3426 4497 6016 7743 9460 | 0376 1787 3662 5550 6820 8518 9611 |
| 0294 1744 3428 4550 6074 7862 9500 | 0424 2036 3945 5557 7095 8537 9631 |
| 0323 1968 3475 4606 6190 7962 9560 | 0526 2173 4279 5588 7238 8620 9727 |
| 0500 2044 3528 4782 6207 7972 9720 | 0563 2415 4325 5759 7359 8700 9817 |
| 0601 2161 3550 5060 6277 8016 9775 | 0568 2509 4329 5820 7410 8796 9829 |
| 0764 2413 3690 5077 6487 8169 9817 | 0637 2602 4560 6174 7598 8815 9890 |
| 0826 2542 3710 5080 6717 8196 9843 | 0736 2730 4599 6175 7676 8898 9956 |
| 0945 2560 3890 5105 6721 8509 | 0772 2864 4720 6268 7806 9096 |
| 1056 2750 3909 5143 6791 8699 | 0775 2911 4723 6300 7874 9221 |
| 1068 2955 3998 5365 6874 8796 | 1312 2990 4886 6435 7969 9223 |
| 1157 3022 4030 5414 7170 8981 | 1316 3067 5097 6521 7996 9293 |
| 1233 3044 4180 5567 7356 9042 | 1442 3366 5175 6641 7997 9322 |

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:09/05/24

| DAY - KUMARAN SERIES Dr No:238 | DAY - VISHNU SERIES Dr No:238 |
|---|---|
| 1st Prize Rs.50000/- 445145 | 1st Prize Rs.50000/- 352859 |
| 2nd Prize Rs.7000/- 21354 | 2nd Prize Rs.7000/- 37480 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09367 23217 23930 35590 41074 | 08578 08761 11192 16382 19781 |
| 42944 46300 47366 84215 96766 | 24105 31484 51547 62897 99824 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1089 1118 4456 4593 4724 5827 6257 | 0676 3619 4526 5585 5665 6334 6473 |
| 7811 8759 9853 | 8361 9276 9839 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0197 0989 3600 4670 5627 6384 7915 | 2379 5383 5560 5723 5994 6933 7654 |
| 8195 9787 9883 | 8356 8687 9631 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0196 1457 2806 3904 5086 7017 8632 | 0246 2063 3347 5174 6079 8034 8881 |
| 0540 1604 2835 4018 5123 7117 8833 | 0470 2068 3560 5220 6105 8144 9216 |
| 0668 1694 2844 4110 5141 7249 8937 | 0625 2220 3632 5245 6108 8169 9296 |
| 0802 1727 2882 4217 5178 7486 9002 | 0689 2304 3663 5283 6174 8290 9493 |
| 0898 1737 2884 4391 5223 7699 9077 | 0694 2321 3954 5416 6180 8297 9591 |
| 0905 1763 3065 4432 5280 7714 9643 | 0719 2691 3963 5455 6187 8331 9704 |
| 0926 1862 3133 4442 5476 7736 9645 | 0851 2779 3964 5507 6226 8481 9756 |
| 0939 2031 3141 4520 5542 7817 9793 | 0897 2921 4048 5562 6476 8492 9762 |
| 0985 2086 3244 4530 5675 8012 9830 | 1007 2928 4282 5587 6534 8514 9833 |
| 0990 2088 3246 4580 5825 8240 9869 | 1446 3041 4491 5607 6557 8532 9991 |
| 1011 2145 3341 4585 5931 8346 | 1474 3058 4650 5615 6683 8577 |
| 1063 2201 3354 4717 6098 8375 | 1536 3122 5005 5638 6808 8627 |
| 1342 2280 3392 4950 6703 8407 | 1551 3164 5095 5764 7617 8741 |
| 1382 2545 3630 4954 6752 8433 | 1918 3236 5122 5876 7847 8831 |
| 1399 2597 3785 5072 6995 8578 | 1931 3278 5126 5892 8001 8866 |

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:09/05/24

| SWARNALAXMI SERIES Dr No:238 | DAY - LION SERIES Dr No:97 |
|---|---|
| 1st Prize Rs.50000/- 598367 | 1st Prize Rs.50000/- 475983 |
| 2nd Prize Rs.7000/- 51273 | 2nd Prize Rs.7000/- 65683 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13484 16477 24789 39461 47697 | 16343 21659 28568 32341 44724 |
| 56885 63458 73542 85745 97602 | 59850 63406 71653 88559 95628 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1877 2373 2401 2774 5750 6120 6971 | 2506 3296 3543 5542 5964 5987 6602 |
| 7597 8286 9136 | 7853 8193 9289 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1216 1698 5408 7569 7653 7718 7989 | 0585 0815 0929 1251 1880 3424 3814 |
| 8995 9599 9675 | 4808 5560 9048 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0269 1382 2493 5026 5736 7849 9267 | 0021 1120 2919 4284 6148 7635 8703 |
| 0382 1467 2786 5028 5740 7997 9305 | 0056 1395 3004 4291 6172 7891 8887 |
| 0437 1479 3329 5051 5899 8073 9336 | 0150 1670 3114 4419 6306 7966 8934 |
| 0503 1559 3341 5110 6205 8100 9467 | 0239 1758 3249 4425 6369 7984 8983 |
| 0512 1832 3528 5175 6254 8551 9514 | 0268 1795 3281 4436 6425 8039 9103 |
| 0559 1837 3839 5215 6361 8666 9590 | 0342 1867 3351 4505 6628 8180 9267 |
| 0576 1942 3960 5234 6380 8734 9687 | 0357 2118 3367 4552 6718 8211 9328 |
| 0746 2002 4022 5277 6658 8747 9815 | 0384 2308 3402 5061 6734 8329 9354 |
| 1075 2022 4027 5327 6912 8758 9838 | 0638 2468 3662 5375 6836 8376 9548 |
| 1182 2073 4212 5417 6944 8821 9987 | 0664 2539 3673 5765 6928 8415 9793 |
| 1233 2227 4243 5426 6972 9069 | 0689 2589 3778 5771 7011 8448 |
| 1297 2387 4499 5549 7074 9097 | 0690 2626 3911 5861 7036 8517 |
| 1366 2432 4594 5583 7152 9118 | 0766 2649 4016 6003 7352 8612 |
| 1373 2461 4867 5594 7249 9139 | 0814 2716 4048 6059 7477 8628 |
| 1377 2473 4944 5626 7665 9192 | 1075 2848 4268 6076 7536 8652 |



# ఉత్తరాంధ్ర ఆత్మగౌరవాన్ని జగన్ తాకట్టుపెట్టారు

## - జగన్ తప్పుడు ప్రచారం నమ్మొద్దు, నేనొస్తే రెట్టింపు సంక్షేమం
## - పట్టాదారు పాసుపుస్తకాల్లో ఉండాల్సింది జగన్ బొమ్మకాదు రాజముద్ర
## - కూటమి అధికారంలోకి రాగానే హోంగార్డుల జీతాలు పెంచుతా: చంద్రబాబు

**విశాఖపట్నం, మే 9, ప్రభాతవార్త** వైసిపి అవినీతి, అరాచక, దోపిడి ప్రభుత్వానికి మే 13న ప్రజలు ఉరివేయాలని టిడిపి అధినేత నారాచంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. గురువారం నగరంలో సీతమ్మపేట కూడలిలో నిర్వహించిన బహిరంగ సభ నిర్వహించిన ప్రజాగళం బహిరంగసభలో చంద్రబాబునాయుడు పాల్గొని మాట్లాడుతూ మేం అధికారంలోకి రాగానే బాదుడు లేని సంక్షేమం అందిస్తామన్నారు. పిల్లలకు ఉద్యోగాలు కలి ్పస్తామని, ఉత్తరాంధ్రకుబొత్స ఏంచేసారని విశాఖను విజయసాయిరెడ్డి, వైవిసుబ్బారెడ్డిలు దోచుకుంటుంటే నోరు మెదపకుండా వాళ్ళకు బొత్స ఊడిగంచేసారని దుయ్యబట్టారు. ఉత్తరాంధ్ర..టిడిపికి కంచుకోట..ఉత్తరాంధ్రపై టిడిపికి ప్రత్యేక ప్రేమ ఉందని .ఉత్తరాంధ్రలో ఎక్కువగా బిసీ ఉన్నారని .ఉత్తరాంధ్ర ఆత్మగౌరవాన్ని బొత్స తాకట్టుపెట్టారని దుయ్యబట్టారు. సొంతచెల్లి చీరరంగు గురించి మాట్లాడే అన్నా ఉన్నాడా అని అడిగారు. అప్పుడు కోడికత్తి డ్రామ, ఇప్పుడు గులకరాయి డ్రామా అడి ప్రజలను మరోసారి మోసం చేయ్యాలని చూస్తూన్నారని చెప్పారు. రాజకీయ రైడీలను వదిలిపెట్టేది లేదని చెప్పారు. వైకాపా నేతలకు విశాఖ ఆస్తులపైనే ప్రేమ ప్రజలపై కాదని ఆయన ఆరోపించారు. విశాఖలో అనేక భూకబ్జాలకు పాల్పడ్డారని తన జీవితంలో తప్పు చేయలేని అందుకే భయపడనని అన్నారు. జైలులో ఉన్నప్పుడు నన్ను చంపేందుకు ప్రయత్నించారని రఘురామకృష్ణరాజును వేధించి హింసించారని తెలియజేశారు. మీ ఓటు పిల్లల భవిష్యత్తు కోసమని గుర్తుపెట్టుకోవాలని మూడో సారి మళ్లీ ప్రధాని అయ్యేది మేదీనే అని ఆయన స్పష్టం చేశారు.

**-మోడీ గురించి మాట్లాడే ధైర్యం జగన్‌కి ఉందా?**

మోడీ అవినీతిపరుడని బొత్స మాట్లాడుతున్నారు. మోడీ గురించి బొత్స కాదు..ధైర్యం ఉంటే జగన్ మాట్లాడాలని . మరుసటిరోజు జగన్ ఎక్కుడుంటారో చూడండిఅని బటన్ నొకి ్క ప్రజలకు జగన్ ఇచ్చింది ఎంత..జగన్ తిన్నదెంత అని అడిగారు ఐదేళ్ళలో ప్రజల జీవన ప్రమాణాలు ఏమైనా పెరిగాయా జగన్ చెప్పవన్నీ అబద్దాలే..ఎప్పుడూ నిజంమాట్లాడరు అని తెలిపారు. సంక్షేమానికి పుట్టినిల్లు టిడిపి, అన్న క్యాంటీన్, పండుగ కానుకలు, చంద్రన్న భీమావంటి 1100 సంక్షేమ పథకాలు అమలుచేసాం అని కానీ జగన్‌రూ.10 ఇచ్చి రూ.100 దోచుకుంటున్నారు. జగన్ మ్యానిఫెస్టోలో పాత అంశాలే పెట్టి తన చేతకానితనాన్ని నిరూపించుకున్నాడని తెలిపారు. టిడిపి హయాంలో ఒక్కసారి కరెంట్ చార్జీలు పెంచలేదు. నేడు 9సార్లు కరెంట్ చార్జీలు పెంచారని మద్యనిషేధంపై జవాబు చెప్పి జగన్ ఓటు అడగాలని .నాడు రూ.60 ఉన్న క్వాటర్‌బాటిల్ నేడు రూ.200కి అమ్ముతున్నారు. ఈ డబ్బంతా జగన్ జేబులోకి వెళ్తున్నాయి. నిత్యావసరాలు, పెట్రోల్ ధరలు ఎందుకు పెంచారో చెప్పాలి? జగన్‌కి ఓటడిగే అర్హతలేదు. జగన్‌రెడ్డిని నకిలీరత్నాలు ప్రజల జీవితాలను మార్చేందుకే సూపర్‌సిక్స్ తెచ్చామన్నారు. ఐదేళ్ళు అద్భుతంగా పనిచేసి ప్రజల రుణం తీర్చుకుంటా. డ్వాక్రా సంఘాలు, పొదుపుసంఘాలుపెట్టింది నేనే. మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చింది టిడిపినే. మహిళలను ఆర్థి కంగా బలోపేతం చేసే భాధ్యత నాదేనని చంద్రబాబు హామి ఇచ్చారు. కేంద్రంలో మోదీ గ్యారంటీలు , ఇక్కడ సూపర్‌సిక్స్ ఉన్నాయని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తామని ఆయన హామి ఇచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వం రాగానే తొలి సంతకం మోగా డీఎస్సీ పైనే అని ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఎన్డీఏ ప్రభుత్వం రాగానే నైపుణ్యగణన చేస్తాం అని తెలియజేశారు. రూ200 ఉన్న పింఛన్‌లు రూ.2 వేలు చేసింది తానేనని ఒటన్‌నొక్కదానికి సీఎం అవసరం లేదని విలాసం కోసం రిషికొండకు సీఎం జగన్ బొడిగుండు కొట్టారని ఆయన చెప్పారు. రిషికొండ పై రూ 500 కోట్లు పెట్టి విలాసవంతమైన నివాసం కట్టుకున్నారని పేదలను కనీసం చూడలేదని ఆయన తెలియజేశారు. తాను టిడ్కో ఇళ్లు కడితే రంగుల పిచోళ్లు రంగులు వేసుకున్నారుని ఇళ్లు ఇప్పటికీ పంపిణీ చేయ్యలేదని , వైసీపీ ప్రభుత్వం అమరావతిని సర్వనాశినం చేసిందని ,పోలవరం పూర్తి చేసి,నదులు అనుసంధానం చేస్తే తెలిపారు. జగన్ హాయంలో 24శాతం నిరుద్యోగిత పెరిగిందని ఆరోపించారు. ప్రజల ఆస్తులపై జగన్ ఫోటో ఏమిటని ప్రశ్నించారు.

జగన్ కు అహంకారం పెరిగి దేవుడికంటే గోప్పవాడినని ఆయన అనుకుంటున్నారని చెప్పారు. ప్రజల భూములు కొట్టేయాలని జగన్ చూస్తూన్నారని తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ చట్టం కాదని జగన్ ల్యాండ్ గ్రాబింగ్ చట్టం అని ఆయన ఆరోపించారు.

మన ఆస్తులు అమ్ముకోవాలన్నాజగన్ అనుమతి తీసుకోవలసి వస్తూందని ఆయన తెలియజేశారు. ఎన్డీఏ ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దుపైన దృష్టిసాదిస్తానని తెలిపారు.

# సామాన్యుల గొంతుకే రాజ్యాంగం

**కేంద్రంలోకి రాగానే 50 శాతం రిజర్వేషన్లు**

**దేశవ్యాప్తంగా కుల గణన జరుపుతాం**

**దేవుళ్ల పేరుతో డ్రామాలు**

**నర్సాపూర్ జనజాతర సభలో సిఎం రేవంత్**

**సంగారెడ్డి బ్యూరో, మే 9, ప్రభాతవార్త:** భారత దేశంలో పేదలు, దళితులు, ఆదివాసీలు, కార్మి కులు, కర్షకులకు హక్కులు కల్పించింది డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే అని, అది సామాన్య ప్రజల గొంతుక అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. గురువారం మెదక్ జిల్లా నర్సాపూర్‌లో నిర్వ హించిన జన జాతర సభకు ఆయన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి హాజరై ప్రసం గించారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం లేనప్పుడు ఎవరికీ ఏ హక్కులు లేవని, పేద లకు, సామాన్యులకు రాజ్యాంగం ద్వారానే శక్తి దొరికిందన్నారు. మన కోసం, మన హక్కుల కోసం లక్షలాది మంది ప్రాణత్యాగం చేసి అంబేద్కర్ లాంటి వారు రాజ్యాంగాన్ని రూపొందిస్తే పెద్దపెద్ద బీజేపీ నాయకులు దాన్ని సమూలంగా మార్చేస్తామని బహిరంగంగానే చెప్తున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించే అవసరం ప్రతి ఒక్క భారతీయుడిపై ఉందని, ఆ బాధ్యత మల్లికార్జున ఖర్గే, నేను, రేవంత్‌రెడ్డి తదితరులం తీసుకున్నామన్నారు. మీకు దక్కిన అన్ని హక్కులు రాజ్యాంగం వల్లనే వచ్చాయని, దాన్ని మార్చేసి రిజర్వేషన్లు తొలగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ జూన్ 7న అధికారంలోకి రాగానే 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా తెలంగాణలో ఏ విధంగా జరిగిందో అదేవిధంగా దేశవ్యాప్తంగా కుల గణన చేపడతామన్నారు. దళితులు, గిరిజనులు, ఆది వాసీలు, కార్మికులు, కర్షకులు ఎంత శాతం ఉన్నారో తెలియజేసినప్పుడే వారు తమ శక్తిని గుర్తిస్తారన్నారు. పదేళ్ల మోడీ పాలనలో 20 శాతం మంది, 20 మంది వ్యాపారస్తు మాత్రమే బాగుపడ్డారన్నారు. ప్రస్తుతం దేశంలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, మోడీ ప్రభుత్వం ఒక్క ఉద్యోగాన్ని భర్తీ చేయలేకపోయిందన్నారు. ఆగస్టు 15 నాటికి 30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. మన దేశంలోనే అత్యధికంగా ఉండే ధాన్యం, చెరుకు పంటలకు మోడీ సరైన ధర ఇవ్వలేదన్నారు. తాము అధికారంలోకి రాగానే కనీస మద్దతు ధరను అమలు చేస్తామన్నారు. ఉపాధి హామీ కూలీలకు దినసరి వేతనం రూ.400 చేయడంతో పాటు ఆశా, అంగన్వాడీ ఉద్యోగుల జీతాలను రెట్టింపు చేస్తామన్నారు. ఇప్పటికే రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో రూ.500 లకే గ్యాస్ సిలిండ్, 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, 200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి పథకాలు అమలవుతున్నాయన్నారు. అంతేకాకుండా ఆగస్టు 15 లోపు రాష్ట్రంలో రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామన్నారు. దేశానికి సైనికుల్లా మీకోసం ఢిల్లీలో సైనికుడిలా పనిచేస్తానన్నారు. తెలంగాణకు ఏది అవసరం అయినా ఢిల్లీ నుంచి నేను చేయిస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్‌కు దేశంలోనే ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఇందిరమ్మను ప్రధానిని చేసిన ఘనత మెదక్ ప్రజలదని, ఇందిరమ్మ హాయాంలోనే పరిశ్రమల ఏర్పాటు జరిగిందన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే బీజేపీకి దేవుళ్ల గుర్తుకొస్తున్నారని, రాముడి పేరుతో డ్రామాలు చేస్తున్నారన్నారు. కోట్లు తీసుకొని బీఆర్ఎస్ వెంకట్రామిరెడ్డికి టికెట్ కేటాయించిందని, ఒక్క ఉద్యమకారుడు జిల్లాలో దొరకలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించి ఆ పార్టీలను బుద్ధి చెప్పాలన్నారు.

# ఉచిత రేషన్‌తో బతుకులు బాగుపడవు : ప్రియాంకగాంధీ

>> బాగుపడవని పేర్కొన్నారు. ఉద్యోగం కావాలా? ఐదు కేజీల రేషన్ కావాలా? అని ఎవరైనా అడిగితే.. తప్పకుండా ఉద్యోగాన్నే కోరుకుంటారని ఆమె పేర్కొన్నారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ప్రియాంక గాంధీ అన్నారు. తమ సమస్యలను గురించి తెలుసుకుని, వాటిని పరిష్కారం చూపాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం నిరుద్యోగం కోసం ఏమి చేసింది. ఎక్కువగా ఉన్న ధరలను తగ్గించడానికి ఏమైనా చర్యలు తీసుకుందా? రైతులకు, కూలీలకు ఏమైనా సహాయం చేసిందా అని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు.

# బాబు వాగ్దానాలు అమలు చేయలేనివి: సజ్జల

>> పేరు మీదూ 31లక్షల ఇళ్ళ నట్టాలు అందించామన్నారు.కియాను మించిన పరిశ్రమలు చాలా వచ్చాయి.ఇంకా వస్తునే ఉన్నాయి,దేశ జీడీపీలో ఏపీ వాటా 4.82 శాతానికి పెరగడం అభివృద్ధి కాదా ? అంటూ సజ్జల ప్రశ్నించారు.మేము ఏదీ అమలు చేయని వాగ్దానం చేయలేదు. చేస్తామన్నవి చేసామన్నారు. ప్రజలు ఈ ఎన్నికల్లో మాతో ఉంటారు. అమిత్‌షా, ప్రధాని మోడీ మాటలు పట్టించుకోరన్నారు.

# ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటా

>> అంశంలో తమ పార్టీ ధోరణి ఎప్పటికి మారదని జగన్ స్పష్టం చేశారు. ముస్లిం మైనార్టీలకు ఇచ్చే రిజర్వేషన్లల్లో అన్ని వర్గాల వారికి ఇవ్వడంలేదని కేవలం ఆర్థికంగా వెనుకబాటు, బడుగు, బలహీన వర్గాల వారికి మాత్రమే 4శాతం రిజర్వేషన్ అమలు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ ఐదేళ్ల పరిపాలనలో మైనార్టీలకు చేసిన అభివృద్ధి గురించి తెలుపుతూ ఉర్దూను రెండవ అధికార భాషగా ప్రకటించామని రాజకీయ ఎదుగుదల కోసం నలుగురు మైనార్టీలకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చామని, ఏడుగురు మైనార్టీలకు ఎమ్మెల్యేలుగా అవకాశం ఇచ్చామని అలాగే పొలిటికల్ రిజర్వేషన్ 4శాతంలో భాగంగా 175 సీట్లల్లో 4శాతం అభ్యర్థులకు అవకాశం ఇచ్చిన పార్టీ వైఎస్సార్‌సీపీ అని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. కర్నూలులో ముస్లిం మైనార్టీ ఓటింగ్ శాతం అధికంగా ఉన్నందున అనుభవజ్ఞుడైన రిటైర్డ్ కలెక్టర్ ఏఎండి ఇంతియాజ్ అహమ్మద్‌ను గెలిపించుకోవాలని ప్రజలకు విన్నవించారు.

# ఐదేళ్ల భవిష్యత్తుకు మీ ఓటు

>> చేసారా అంటూ నిలదీశారు. రైతులు ఎంతో నమ్మకంతో రుణమాఫీ చేస్తానంటే నమ్మితే చేశాడా అంటూ నిలదీశారు. పొదుపు సంఘాల రుణమాఫీ కూడా చేయలేక అడపడచులను మోసం చేశారన్నారు. అడబిడ్డ పుడితే రూ.25వేలు డిపాజిట్లు, ఇంటింటికీ జాబు, లేకుంటే నిరుద్యోగభృతి, పేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చాడా అంటూ నిలదీశారు. కొత్త మోసాలతో సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ అచరణ యోగ్యంకాని మ్యానిఫెస్టోతో ప్రజలను అధికారం కోసం మోసం చేసేందుకు కూటమి కట్టి కుట్ర చేస్తున్నాడన్నారు. బాబు జీవితమంతా కుట్రలు, మోసాలు, దోచుకోవడం, దాచుకోవడమేనని,చంద్రబాబు దగ్గర దొంగ డబ్లు దండిగా ఉందని, ఎన్నికల్లో ఓట్ల కోసం డబ్బులిస్తే వద్దనకుండా తీసుకోవాలని, అయితే ఓటేసే ముందు మీకు ఎవరివల్ల మంచి జరిగిందో భార్య, బిడ్డలతో చర్చించి మీకు మీ బిడ్డ మంచి చేసి ఉంటే అశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.జగనన్న ఇంతకాలం పేదల కోసం అమలు చేసిన నవరత్నాల పథకాలు, గ్రామ సచివాలయ వాలంటరీ సేవలు కొనసాగాలంటే పేదవాడి భవిష్యత్తు కోసం పోలింగ్ కేంద్రంలో ఫ్యాను గుర్తుపై రెండు భటన్లు నొక్కాలని సూచించారు. కళ్యాణదుర్గం అభ్యర్థిగా విజ్ఞానంతుడు, మంచివాడు, బిసి వర్గానికి చెందిన తలారి రంగయ్యను, అనంతపురం ఎంపి అభ్యర్థి శంకర్‌నారాయణలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.రాష్ట్రంలో కూడా 175కు 175, ఎంపిలు 25కు 25 స్థానాఉ గెలవాల్సి ఒందేనని హార్షధ్వనాల మద్య ప్రకటించారు.ఈ కార ్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు బోయ తిప్పేస్వామి, ఎల్.ఎం.మోహన్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

10-5Pg-II-3exHMNWJQE.qxd:10-5Pg-II-3exHMNWJQE.qxd 10/05/24 12:45 AM Page 1



# భూసేకరణ ప్రకటన ఉపసంహారణపై దాఖలైన పిల్ విచారణ వాయిదా

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టులో భూసేకరణ ప్రకటన ఉపసంహారణపై దాఖలైన పిల్ విచారణ వాయిదా పడింది. రాజధాని అమరావతి పరిధిలోని వివిధ గ్రామాల్లో భూసేకరణ ప్రకటనను ఉపసంహరిస్తూ గుంటూరు జిల్లా కలెక్టర్ ఈ ఏడాది ఫిబ్రవరి 28న ఇచ్చిన నోటిఫికేషన్లను సవాలు చేస్తూ 'అమరావతి రాజధాని సమీకరణ రైతుసమాఖ్య' ఉపాధ్యక్షుడు ఉప్పలపాటి సాంబశివరావు, రాజధాని రైతు పరిరక్షణ సమితి సంయుక్త కార్యదర్శి ధనేకుల రామారావు హైకోర్టులో దాఖలు చేసిన పిల్ పై విచారణ వేసవి సెలవుల తర్వాతకు వాయిదా పడింది. ఈ వ్యాజ్యం హైకోర్టు సీజే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు బుధవారం విచారణకు రాగా..కొంతమంది రైతుల తరపున సీనియర్ న్యాయవాది కేఎస్ మూర్తి స్పందిస్తూ తమ భూములు తీసుకున్నందుకు సొమ్ము చెల్లించాలని ప్రభుత్వాన్ని, సీఆర్‌డీఏను కోరామన్నారు. సొమ్ము చెల్లించడంలో విఫలమైనందును భూసేకరణ ప్రకటనను ఉపసంహరించుకోవాలని కోరామని, ఈ రైతుల తరపున ఇంప్లీడ్ పిటిషన్ వేశామని చెప్పారు. దానిని అనుమతించాలని కోరారు. పిటిషనర్లు/రాజధాని రైతు సంఘాల తరపున సీనియర్ న్యాయవాది ఉన్నం మురళీధరరావు స్పందిస్తూ..ఇంప్లీడ్ పిటిషన్‌ను అనుమతిస్తే తమకు అభ్యంతరం లేదన్నారు. అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ఈ కేసులో ప్రభుత్వం తరపున వాదించారు. అయితే ఆయన వాదన మధ్యలోనే ఈ వ్యాజ్యాన్ని వేసవి సెలవుల తర్వాతకు వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. ఇంప్లీడ్ పిటిషన్‌ను అనుమతించింది.

# సంక్షేమ పథకాల నిధుల నిలిపివేత కేసులో తీర్పు రిజర్వు చేసిన హైకోర్టు

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్నికల కోడ్ ఉన్నందున సంక్షేమ పథకాలు ఆపేయాలంటూ ఎలక్షన్ కమీషన్ ఇచ్చిన ఆదేశాలపై పలువురు లంచ్‌మోషన్ పిటిషన్లు దాఖలు చేసారు. దీనిపై గురువారం విచారణ జరిపిన హైకోర్టు ఎన్నికల సంఘం వివరణ తరువాత తీర్పును రిజర్వు చేసింది. ఇప్పుడు సంక్షేమ పథకాలను వాయిదా వేయడం వలన లబ్దిదారులు నష్టపోతారని, ఒక విధాన క్రమంలో చివరి విడుత నిధులను నిలిపివేయడం సరికాదని పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదించారు. జనవరి– మార్చి మధ్యంలో ఆయా సంక్షేమ పథకాలకు బటన్లు నొక్కినప్పుడు ఎన్నికల ముందు నిధులు ఎలా విడుదల చేస్తారని విచారణ సందర్భంగా ఈసీ తరపు న్యాయవాది వాదించారు. ఈ విషయంలో మొదట తాము నిధులు జూన్ ఆరు తరువాత విడుదల చేయాలన్నమని, ప్రభుత్వ విజ్ఞప్తితో పోలింగ్ ముగిసిన తరువాత విడుదలకు అనుమతినిచ్చామని ఈసీ వివరించింది. ఈ అంశంలో కొన్ని సాంకేతిక ఇబ్బందులు ఉండవచ్చుననే విషయం గ్రహించాలని పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదించారు. ఈసీ ప్రభుత్వం నుంచి ఈ విషయంలో సమాధానం రాబట్టలని, అయినప్పటికి నిధుల విడుదలను నియంత్రించడం, లబ్దిదారుల హక్కులకు భంగం కలిగించడమని పిటిషనరు తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు.

# నిజామాబాద్ ఎంపి అభ్యర్థిగా స్థానికుడైన మండవకు ఇవ్వాల్సింది

## రేణుకాచౌదరి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** నిజామాబాద్ ఎంపి టికెట్ టి.జీవన్‌రెడ్డికి అనవసరంగా ఇచ్చారని స్థానికుడైన మండవ వెంకటేశ్వరావుకు ఇచ్చి ఉండా ల్సిందని రాజ్యసభ ఎంపి రేణుకా చౌదరి అభిప్రాయపడ్డారు. జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీ గా ఉన్నారని గుర్తు చేసుకున్నారు. మండవ వెంకటేశ్వరావు ఖమ్మం నుంచి పోటీ చేయాలనుకుంటే కార్యకర్తలు ఒప్పుకోలేదని ఆమె తెలిపారు.

ఖమ్మం పొంగులేటి వియ్యంకుడు రామసహాయం రఘురామారెడ్డికి కేటాయించారు. జీవన్‌రెడ్డికి రెండు సీట్లు కేటాయించినట్లు అయిందికదా అని ఆమె ఒక మీడియా సంస్థతో మాట్లాడుతూ తన అభిప్రాయం వ్యక్తపరిచారు.



# రెండు అమెరికా విశ్వవిద్యాలయాలతో ఎఎన్యూ ఎంఓయు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే 9,ప్రభాతవార్త :** వరి స్ట టీని అమెరికాలోని టెక్సాస్ వెస్లియాన్ విశ్వవిద్యాలయ ఇంటర్నేషనల్ అడ్మిషన్ కోఆర్డినేటర్ జూలిస్మిత్ బృందం గురువారం సందర్శించారు. విశ్వవిద్యాలయంలోని సైన్స్ కళాశాల్లోని కంప్యూటర్ సైన్స్ విభాగాన్ని సందర్శించారు. అక్కడి స్మార్ట్‌క్లాస్ రూమ్‌లు, లేబరేటరీలు, ఇతర సదుపాయాలను పరిశీలించారు. విభాగంలోని 3డి ల్యాబ్‌తో సహా 200కెపాసిటీ కంప్యూ ్యటర్ ల్యాబ్‌ను పరిశీలించారు. ఫార్మసీ, ఫిజిక్స్, బుద్దిస్ట్ స్టడిస్ విభాగాలను సందర్శించి విదేశీ విద్యార్థులతో మాట్లాడారు. అంతర్జాతీయ విద్యార్థుల వసతి గృహం సందర్శించి అక్కడ సదుపాయాలను విద్యార్థుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ తో సమావేశ మయ్యారు. అమెరికాలోని లెటర్నియో యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ కోర్సు చదవడానికి నాగార్జున విశ్వవిద్యాలయం విద్యార్థులకు ఉన్న అవకాశాన్ని వివరించారు. అందులో భాగంగా రెండు విశ్వవిద్యాలయాల మధ్య విద్యార్థులు, అధ్యాపకుల పరస్పర విద్య, పరిశోధన మీద కలసి పని చేయనున్నారు. విద్యార్థులు సగం కోర్సును ఏఎన్‌యులో చదివి మిగిలిన కోర్సును ఆ విశ్వవిద్యాలయాల్లో పూర్తి చేసుకునే అవకాశం ఉన్నట్లు ప్రొఫెసర్ గుజ్జు చెన్నారెడ్డి తెలిపారు. ఈ ఎంఓయు మూడేళ్ళపాటు ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు కంప్యూటర్ సైన్స్‌లో క్లౌడ్ కంప్యూటర్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, సైబర్ సెక్యూటిరీ, డేటా అనలిటిక్స్ వంటి విభాగాల్లో ఆయా విశ్వవిద్యాలయాల్లో చదువుకునే అవకాశం లభిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆయా విశ్వవిద్యాలయాలు నాగార్జున విశ్వవిద్యాలయ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జూలి స్మీత్ విశ్వవిద్యాలయంలో విద్యా పరిశోధనలకు మంచి వాతావరణం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి. వరప్రసాద్‌మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, విదేశీ విద్యార్థుల విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ జి.చెన్నారెడ్డి, పిజీ పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఉదయ్‌కుమార్, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, సిడిసి డీన్ ప్రొఫెసర్ కె.మధుబాబు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రమీల రాణి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట వైఎస్సార్సీ కౌన్సిలర్ సాంబ షాక్

## - అనుయాయులతో టిడిపిలో చేరిన సాంబ



**జగ్గయ్యపేట, మే 9, ప్రభాతవార్త :** ఎన్నికల పోలింగ్ రోజులు దగ్గరపడుతుండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వీడ్కోలు పలుకుతున్న నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి క్యూ కడుతున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ కౌన్సిలర్ నూకల సాంబశివరావు (సాంబ) ఆపార్టీకి షాక్ ఇచ్చారు. వైఎస్ఆర్‌సి పార్టీకి రాజీనామాచేశారు. ఆరు సంవత్సరాల నుండి పార్టీ కోసం కష్టపడి చేస్తున్నాని, ఆర్యవైశ్యులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో తగిన ప్రాధాన్యత లభించటంలేదని ఆయన ఆరోపించారు. ఇంకా నలుగురు వైఎస్ఆర్‌సిపి మున్సిపల్ కౌన్సిలర్లు టిడిపి వారితో టచ్‌లో ఉన్నారని వారంతా పార్టీలోకి ఎప్పుడు వస్తారో, స్పష్టంగా తనకు తెలియదని అన్నారు. కాగా గురువారం సాయంత్రం జగ్గయ్యపేట అసెంబ్లీ అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, మాజీ మున్సిపల్ వైస్–చైర్మన్ నూకల కుమారరాజ, నాయకులు పతావుల్లా సమక్షంలో సాంబ తెలుగుదేశం పార్టీలో చేరారు. అనుయాయులతో కలిసి పట్టణ ప్రధానవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సాంబా మాట్లాడుతూ గెలుపుకోసం పనిచేస్తానన్నారు. జగన్ ముస్లింలకు ద్రోహం చేశారని, ముస్లిం కోసం కొత్తగా ఒక్క పథకం కూడా ప్రవేశపెట్టలేదని, అమలులోవున్న రంజాన్ తోఫాతో సహా పది పథకాలను రద్దుచేశారని విమర్శించారు. సిఏఏ, ఎన్ఆర్‌సి, ఎన్‌పిఆర్ చట్టాలకు అనుగుణంగా పార్లమెంట్‌లో ఓటు వేసినందుకు జగన్‌కు ఓటు వెయ్యాలా అంటూ ప్రశ్నించారు. విజ్ఞత కలిగిన ముస్లింలు ఒకసారి ఆలోచించి టిడిపి కూటమి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్‌ను గెలిపించాలని కోరారు. కాగా ఈకార్యక్రమంలో భారీ సంఖ్యలో ముస్లిం మహిళలు కూడా పాల్గొన్నారు.

# నేడు అక్షయతృతీయ శ్రీ మహాలక్ష్మి యాగం



వేదవిద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, మే 9, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో నేడు అక్షయ తృతీయ సంధర్భంగా శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు నిర్వహించే ఈ యాగంలో పాల్గొన దలచిన భక్తులు రు.1000 లు రుసుము చెల్లించి పాల్గొంటే వారికి శేషవస్త్రము, రవిక, పెద్దలడ్డు, చక్రపొంగలి, పులిహోర ప్రసాదములను అందిస్తామన్నారు. అలాగే 12వ తేదీన జగద్గురు ఆది శంకరాచార్యుల జయంతి సందర్భంగా ఉదయం 8.30 గంటలకు శ్రీ అమ్మవారి ఆలయం ఎదురుగా గల రావిచెట్టు వద్ద వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 5 గంటలకు నగరోత్సవం నిర్వహిస్తామనా ్నరు. ఈ నగరోత్సవం కనకదుర్గానటర్, కెనాల్‌రోడ్డు, వినాయకుని గుడి, రథం సెంటర్, దుర్గాఘాట్‌రోడ్డు మీదుగా కొండపైకి చేరుతుందన్నారు.

- వేదోక్తంగా దక్షిణామూర్తివరులకు పూజలు:

దుర్గమ్మ ఆలయంలోని శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో వేంచేసియున్న శ్రీ దక్షిణా మూర్తి వారికి గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలునిర్వహించారు. ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

- ఆకట్టుకున్న పార్వతి కళ్యాణం హరికథాగానం

దుర్గమ్మను నిత్యం తమ కళలతో అర్చిస్తున్న ధర్మపథంలో భాగంగా గురువారం తాడేపల్లిగూడెంకు చెందిన శారద భాగవతారిణి పార్వతి కళ్యాణం హరికథను హృద్యంగా వివరించారు. శివ వైభవం, అమ్మవారి కళ్యాణఘట్టాలను భక్తులను ఆకట్టుకునేలా వినిపించారు.

- కోర్సు పూర్తయిన వేద విద్యార్థులకు పట్టాల పంపిణీ:

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న పోరంకి వేదపాఠశాలలో వేదవిద్యను పూర్తి చేసుకున్న 8 మంది వేదవిద్యార్థులకు గురువారం ఇఓ కెఎస్ రామారావు పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పరీక్ష అధికారులుగా టిటిడి దేవస్థానంకుచెందిన రెంటచింతల సోమయాజులు, ఆగిరిపల్లి వేదపాఠశాలకుచెందిన సీనియర్‌ఉపాధ్యాయులు లక్ష్మీ నరసింహామూర్తి, పోరంకి వేదపాఠశాల ప్రధానోపాధ్యాయులు షణ్ముఖశాస్త్రి, పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న ఆలయ అభివృద్ధి పనులను ఇఓ కెఎస్ రామారావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో వివరాలు తెలుసుకున్నారు.

# బిజెపితో బిఆర్ఎస్ పోరు వల్లే కవితకు తప్పనిజైలు

## రేవంత్‌రెడ్డి బిజెపితో ములాఖత్ అయి బిఆర్ఎస్ లేకుండా చేయాలని కుట్రలు

## మాజీమంత్రి, ఎమ్మెల్యే హారీశ్‌రావు



ముస్లిం మైనార్టీల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హారీశ్‌రావు

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** బిజెపితో బిఆర్ఎస్ పోరాటం చేయడం ఫలితంగానే కెసిఆర్ కూతురు జైలుకు వెళ్లాల్సి వచ్చిందని..బిజెపితో బిఆర్ఎస్ కలిసి ఉంటే కవిత అరెస్టు అయ్యేవారు కాదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హారీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండా భూదేవి గార్డెన్‌లో గురువారం ముస్లిం, మైనార్టీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి బిజెపితో ములాఖాత్‌యై బిఆర్ఎస్ లేకుండా చేయాలని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బిజెపికే మేలు జరుగుతుందన్నారు. కెసిఆర్ సిఎంగా ఉన్న 10 యేండ్ల కాలంలో కర్ఫ్యూలు అల్లర్లు లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. రేవంత్‌రెడ్డి మంత్రి వర్గంలో ఒక్క మైనార్టీ మంత్రి లేదని..కెసిఆర్ సిఎంగా ఉన్న సమయంలో డిప్యూటి సిఎం మైనార్టీ నేతకు ఇచ్చామని గుర్తు చేశారు. సచార్ కమిటీని కాంగ్రెస్ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కెసిఆర్ పాలనలో పేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేసి అదుకున్నారని వివరించారు. రాష్ట్రంలో రెండు మూడు ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాలలను 204కు పెంచిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, బిఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షులు ఫక్రుద్దీన్, బిఆర్ఎస్ నాయకులు గుండు భూపేష్, వజీర్, మోయిజ్, వహాద్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## ఐదేళ్లలో ముందుకు సాగని అన్నమయ్యకాలిబాట అభివృద్ధి

### - కాలినడకభక్తులకు ప్రత్యామ్నాయమార్గమన్న టిటిడి పెద్దలు !



**తిరుమల,మే 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ప్రియభక్తుడు... పదకవితాపితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యులు నడచివచ్చిన కాలిబాట మార్గాన్ని అభివృద్ధి చేయాలనే తిరుమల తిరుపతి దేవస్థానమ్ ధర్మకర్తలమండలి ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైపోయింది. 2019వ సంవత్సరం నుండి ఐదేళ్ళుగా టిటిడి ధర్మకర్తల మండళ్ళు ఈ కాలిబాట అభివృద్ధి మాటలకే పరిమితంచేసిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎంతో ప్రతిష్టాత్మకంగా రెండు ప్రాజెక్టులు చేపట్టాలని ప్రతిపాదనలు రూపొందిస్తే రెండూ ఎక్కడికక్కడ అలాగే వదిలేయడం పనితీరుకు నిదర్శనం. ఒకటి అన్నమయ్యకాలిబాట మార్గం అభివృద్ధి, మరొకటి తిరుమలకు శాశ్వత తాగునీటి పరిష్కారం కోసం బాలాజీరిజర్వాయర్. ఈ రెండూ అలాగే వదిలేశారు. వేలకోట్ల రూపాయలు వార్షిక బడ్జెట్ రూపొందిస్తున్నా అవసరమైన శాశ్వత ప్రాజెక్టులపై టిటిడి గానీ ,రాష్ట్రప్రభుత్వంగానీ ప్రత్యేకదృష్టి సారించకపోవడం విచారకరం. 2019వ సంవత్సరానికి ముందునుండి దశాబ్ధకాలంగా రాజంపేట నియోజకవర్గ వైసిపి నేత ఆకేపాటి అమరనాథరెడ్డి అన్నమయ్యకాలిబాట మార్గంలో ప్రతి ఏడాది జనవరినెలలో వేలాదిమంది ఆ ప్రాంత భక్తులతో కలసి కాలినడకన తిరుమలకు చేరుకుంటారు. ఆ సమయంలో మాత్రమే ఈ మార్గంపై ప్రత్యేక కథనాలు వెలువడుతాయి. ఆ తరువాత ఈ మార్గం గురించి పట్టించుకునేవారే ఉండరనేది వినిపిస్తున్న విమర్శలు. తిరుమలకొండపై పార్వేటమండపం వద్ద నుంచి మామండూరు మీదుగా పూర్తిగా దట్టమైన అటవీప్రాంతంలోనే ఈ కాలిబాట ఉండటంతో తిరుమలకు మూడవఘాట్‌రోడ్డుగా ప్రత్యామ్నాయంగా తీర్చిదిద్దాలనే ఆలోచన చేశారు. అన్నమయ్యకాలిబాట మార్గాన్ని పూర్తిగా నడకదారి భక్తులకు వీలుగా నిర్మించాలనే యోచన దాదాపు తొమ్మిదేళ్ళుగా వస్తోంది. 2019లో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పాటై, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కడపజిల్లావాసి కావడంతో అన్నమయ్యకాలిబాట మార్గాన్ని అభివృద్ధిచేసి ,హైదరాబాద్, కర్నూలు, కడప వైపు నుండి తిరుమలకు వచ్చే భక్తులకు సులభంగా ,వీలుగా కాలిబాట మార్గాన్ని తీర్చిదిద్దాలనేది నిర్ణయం. అయితే ఈ నిర్ణయాలకు ఎక్కడికక్కడ బ్రేక్ పడుతూనే ఉంది. అదే సమయంలో 2021వ సంవత్సరంలో తుఫాన్ సంభవించి బలమైన వరదలతో తిరుమలకు ఇప్పటికే ఉన్న ఘాట్‌రోడ్డులు, కాలినడక మార్గాలు పూర్తిగా కోతకు గురవడం, కొట్టుకుపోవడం, రక్షణగోడలు ధ్వంసమవడం జరిగింది. కాలినడక మార్గాల్లో బండరాళ్ళు జారిపడ్డాయి. దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అవాంతరాలు కలగడమోగాక టిటిడికి తీవ్ర నష్టం వాటిల్లింది. ఏకంగా పదిరోజులు తిరుమల రెండోఘాట్‌ను మూసివేసి మొదటిఘాట్‌పైనే రాకపోకలు సాగించారు. ఆ తరువాత వరదలు తగ్గడంతో ఘాట్‌రోడ్లను అభివృద్ధిచేసి వాహనాలను పూర్తిస్థాయిలో అనుమతినించారు. ఆ వరదల సమయంలో తిరుమలకు ప్రత్యామ్నాయంగా మూడోఘాట్‌రోడ్డు(కాలిబాట)అవసరాన్ని టిటిడి గుర్తించింది. ఇందుకు అన్నమయ్యకాలిబాటను తీర్చిదిద్దే యోచనతో ప్రతిపాదనలు రూపొందించింది. నాలుగేళ్ళక్రిందటే తొలుత వారంరోజుల వరకు ఈ మార్గంపై పెద్దఎత్తున చర్చ మొదలైంది. అటవీప్రాంతంలో నడకదారిని పరిశీలించడం వరకే అప్పటి టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇంజనీరింగ్ వర్గాలు పరిమితమైపోయారు. అయితే అన్నమయ్యకాలిబాట అవసరాన్ని తాత్కాలికంగానే భావించారు. అటవీశాఖల నుంచి అనుమతి రావలసి వుందనికూడా తెలిపారు. స్వయంగా సుబ్బారెడ్డి, టిటిడి ఇంజనీరింగ్ అధికారులు తిరుమల పార్వేట మండపంనుండి కడప మార్గంలో శేషాచలంఅడవిలో మామండూరు, కుక్కలదొడ్డి వరకు కాలినడకన వెళ్ళి సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. కడపవైపు నుంచి తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులు అన్నమయ్యకాలిబాట మార్గం ఉపయోగపడేలా చూడాలని సూచించారు. అయితే టిటిడి అధికారులు మాత్రం కొండకు మూడోప్రత్యామ్నాయ నడకదారిగా ఉంటుందని చెప్పారు. అయితే ఈ ప్రతిపాదనలు ఎక్కడికక్కడే అటకెక్కాయి. అంతేగాక 2023-24,2024-25 టిటిడి వార్షిక బడ్జెట్‌ల ప్రతిపాదనల్లోనూ అన్నమయ్యకాలిబాట ప్రస్తావన లేకపోయింది. కేవలం డిపిఆర్‌తోనే సరిపెట్టేశారు అనే విమర్శలు వ్యక్తమవుతూన్నాయి. వేంకటేశ్వరస్వామిపై భక్తిభావంతో రాజంపేట సమీపంలోని తాళ్ళపాక నుంచి కాలినడకన తిరుమలకొండకు అన్నమయ్య నడిచి వచ్చిన మార్గాన్ని అభివృద్ధిచేయడంపై ఎవరు, ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఎలా ముందుకు వెళతారనేది చర్చ మొదలైంది.

# తిరుమలలో తప్పిపోయిన వరంగల్ భక్తురాలు



**తిరుమల,మే 9ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు దర్శనానానికి వచ్చిన వరంగల్ జిల్లా ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఓ కుటుంబ బృందం నుండి సపవాత్‌సక్రి(64)మహిళ ఆలయం వెలుపల తప్పిపోయింది. మేనెల 1వతేదీ తెల్లవారుజామున స్వామివారిని దర్శనం చేసుకున్న ఈ కుటుంబం ఆలయంవెలుపలకు వచ్చారు. అదే సమయంలో ఈ మహిళ కనిపించకుండా పోయింది. తెలంగాణారాష్ట్రం వరంగల్‌జిల్లా ఉప్పలపాడుగ్రామానికి చెందిన ఎస్.బాబునాయక్ కుటుంబంతో కలసి గతనెల ఏప్రిల్ 30న తిరుమలకు వచ్చారు. అందరూ కలసి సర్వదర్శనంలో ఆలయంలోనికి చేరుకున్నారు. మేనెల 1వతేదీ తెల్లవారుజామున 1.30గంటలకు శ్రీవారి దర్శనం ముగించుకుని వెలుపలకు వచ్చారు. వారిలో ఉన్న అతని అమ్మ సపవాత్‌సక్రి తప్పిపోయింది. ఆచూకీ కోసం తిరుమల,తిరుపతి అంతటా వెదికారు. వరంగల్‌లోని బంధువులు, కుటుంబసభ్యుల ఇళ్ళలో ఆచూకీ తెలియలేదు. దీంతో బాధితులు తిరుమలకు చేరుకుని 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఆచూకీ తెలిసిన వారు తిరుమల 1టౌన్ పోలీసులను 0877-2289027, 9440889831 నంబర్‌కు తెలియజేయాలని కోరారు.

# మే 21నుండి రిషికేశ్‌లో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు

**తిరుమల,మే 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానమ్ ఆధ్వర్యంలోని రిషికేశ్‌లో ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 21వతేదీ నుండి 29వతేదీ వరకు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు 20వ తేదీ సోమవారం సాయంత్రం సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు. 21వతేదీ మంగళవారం ఉదయం ధ్వజారోహణం ఉంటుంది. ప్రతిరోజూ ఉదయంవేళల్లో 7.30గంటల నుండి 9గంటల వరకు ,రాత్రి 7గంటల నుండి 8.30గంటల వరకుస్వామివారి వాహనసేవలు ఊరేగింపు జరుగుతుంది. కాగా తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలు జరిగే వివరాలను టిటిడి వెల్లడించింది.

ఈ సందర్భంగా తొమ్మిదిరోజులు టిటిడి అన్నమాచార్యప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక భక్తి సంగీత కార్యక్రమాలు జరగనున్నాయి. రిషికేశ్ ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో ప్రధా నంగా 21వతేదీ రాత్రి పెద్దశేషవాహనం, 25వతేదీ రాత్రి గరుడవాహనం, 26న రాత్రి గజవాహనం, 28న ఉదయం రథోత్సవం, 29న ఉదయం చక్రస్నానంతో ముగుస్తాయి.

# ఎప్ సెట్.. ఇంజినీరింగ్ పరీక్షలకు 94.3 శాతం హాజరు

## రెండు సెషన్‌లలో జరిగిన పరీక్షలు.. రేపటి వరకు కొనసాగింపు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఈఏపీ సెట్–2024కి సంబంధించిన పరీక్షల్లో భాగంగా ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్ష గురువారం ప్రారంభమైంది. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మరో రెండు రోజులపాటు పరీక్షలు కొనసాగనున్నాయి. పరీక్షలను తెలంగాణతోపాటు ఏపీలో కూడా ఈఏపీ సెట్–2024 పరీక్షలు జరుగుతున్నాయి. గురువారం జరిగిన పరీక్షలకి 94 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈఏపీ సెట్–2024కి ఇంజనీరింగ్‌కి సంబంధించి 2,55,158 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 99,890 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 3,55,393 దరఖాస్తులు వచ్చాయి. ఇంజనీరింగ్‌ను 166 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. గత ఏడాది కంటే 50 వేలకి పైగా దరఖాస్తులు పెరగడంతో గతం కంటే 20 కేంద్రాలను అధికంగా ఏర్పాటు చేశారు. తెలంగాణలోపాటు ఏపీలోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏపీలో కర్నూల్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంజనీరింగ్‌కి తెలంగాణ నుంచి 2,06,472 మంది ఏపీ నుంచి 49,071 మంది దరఖాస్తు చేసుకున్నారు. గురువారం ప్రారంభమైన ఇంజనీరింగ్ పరీక్షకి ఉదయం సెషన్‌లో తెలంగాణ నుంచి 41,364 మంది దరఖాస్తు చేసుకోగా.. 39,304 మంది హాజరు కాగా.. ఏపీలో 9614 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 8772 మంది హాజరయ్యారు. మొత్తంగా మొదటి సెషన్‌కి 50,978 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 48,076 మంది హాజరయ్యారు. వారిలో మొత్తంగా 94.3 మంది హాజరయ్యారు. రెండో సెషన్‌లో తెలంగాణ నుంచి 41,364 మందికి గానూ 39,288 మంది హాజరు కాగా.. ఏపీలో 9619 మందికి గానూ 8864 మంది హాజరయ్యారు. మొత్తంగా రెండో సెషన్‌లో 50,983 మందికి గానూ 48,152 మంది హాజరయ్యారు. రెండో సెషన్‌కి 94.4 శాతం మంది హాజరయ్యారు.

# వైద్యకళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల దరఖాస్తులకు ఆహ్వానం

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వైద్య కాలేజీల్లో ఫేజ్2 స్పెషాలిటీస్ విభాగంలో శాశ్వత ప్రాతిపదికన అసిస్టెంట్ ప్రొపెసర్ పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి కలిగిన అభ్యర్దులు మే17వ తేది లోపు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 31 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్దులు సంబంధిత స్పెషాలిటీలో ఎండి, పీహెచ్‌డీతో పాటు ఐదేళ్ళ బోధనానుభవం కుడా ఉండాలి. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు సమయంలో అవసరమైన పత్రాలను స్కాన్ చేసి ఆప్‌లోడ్ చేయాలి. నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా దరఖాస్తు రుసుము ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలి. ఇందు సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించారు. ఈ నెల17వ తేదితో ఇది ముగుస్తుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌ను నెట్‌ల శోదించి, సందర్శించాలి. ఈ పోస్టులన్నింటి పూర్తి స్దాయి రెగ్యూలర్‌గా తీసుకుంటారు. నిబందనలను అనుసరించి ప్రారంభ వేతనం ఉంటుంది. దాదాపు పోస్టులన్నింటిని మౌఖిక పరీక్ష ఆధారంగానే భర్తీ చేస్తారు. రాష్ట్రంలో వైద్య కళాశాలల్లో అన్ని ప్రత్యేక వైద్యనిపుణుతల గల వైద్యులు, బోధన సిబ్బందిని నియమించే క్రమంలో తాజా నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు.

01ATP09F_01ATP09F.qxd 09-05-2024 PM 11:37 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# ధర్మవరంలో బిజెపి అభ్యర్థి సత్యకుమార్‌కు ఎదురుగాలి

- స్థానికేతరుడని విమర్శలు
- మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వర్గం దూరం..దూరం..
- రాప్తాడుపై దృష్టిపెట్టిన పరిటాల శ్రీరామ్



కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



సత్యకుమార్

**అనంతపురం, మే 09 ప్రభాతవార్త బ్యూరో**

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం శాసనసభ స్థానంలో బిజెపి అభ్యర్థి సత్యకుమార్‌కు ఎదురు గాలి వీస్తోంది. సత్యకుమార్ నాన్‌లోకల్ కావడం, టీడీపీ క్యాడర్ మనస్ఫూర్తిగా చేయకపోవడం, మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వర్గీయులు తటస్థంగా ఉండటంతో బిజెపి అభ్యర్థి సత్యకుమార్ పరిస్థితి ఆశాజనకంగా కనిపించడం లేదు. ఎన్నికల్లో గెలవాలని భారీఎ త్తున డబ్బులు ఖర్చు చేస్తూ ద్వితీయ శ్రేణి నాయకుల్లో తమవైపు తిప్పుకునేందుకు సత్యకుమార్ జోరుగా ప్రయత్నిస్తున్నా ఆశించిన ఫలితం దక్కడం లేదని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. చేనేత వర్గాలకు మెండుగా ఉన్న ధర్మవరం పట్టణంలో కూడా సత్యకుమార్ పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. ధర్మవరం శాసనసభ స్థానంలో వైసీపీ అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నుంచి బిజెపి అభ్యర్థి సత్యకుమార్ గట్టిపోటీ ఎదుర్కొంటున్నారు. వైసీపీ అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై పలు ఆరోపనలు ఉన్నప్పటికీ స్థానికంగా ఉండటం ఆయనకు ప్లస్ పాయింట్. గుడ్‌మార్నింగ్ పేరుతో తరచూ కాలనీల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కేతిరెడ్డి యత్నిస్తూ వచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాల వల్ల ఎక్కువ మంది లబ్ధిదారులు మళ్లీ సీఎంగా జగన్‌ను చూడాలని భావిస్తుండటంతో వైసీపీకి ప్లస్ పాయింట్‌గా మారింది. ధర్మవరం శాసనసభ స్థానంలో 2,45,758 ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుష ఓటర్లు 1,23,974 మంది ఉన్నారు. మహిళా ఓటర్లు 1,21,764 మంది ఉన్నారు. ధర్మవరం శాసనసభ స్థానంలో, మున్సిపాలిటీతోపాటు ధర్మవరం రూరల్, ముదిగుబ్బ, బత్తలపల్లి, తాడిమర్రి మ ండలాలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో రైతు కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయి. ధర్మవరం స్థానం నుంచి టిడిపి తరుపున 2014లో గోనుగుంట్ల సూర్యనారాయణ పోటీ చేసి 14,211 ఓట్ల మెజార్టీలో గెలుపొందారు. 2019లో కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పోటీ చేసి 15,666 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. .ప్రస్తుత ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా సత్యకుమార్, వైసీపీ అభ్యర్థిగా కేతిరెడ్డి వె ంకటరామిరెడ్డి పోటీ చేసి తన అ దృష్ట్యాన్ని పరీక్షించుకుంటున్నారు. ధర్మవరం స్థానం టిడిపి టికెట్ మిగతా 6 లో...

# అందరికీ అందుబాటులో అనంత వెంకటరామిరెడ్డి

**- వివాద రహితుడిగా గుర్తింపు - చేసిన అభివృద్ధి.. సంక్షేమ పథకాలే.. తన విజయానికి మూలం అని ధీమా..**





ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం, మే 09 ప్రభాతవార్త బ్యూరో**

వైసీపీ సీనియర్‌నేత సిట్టింగ్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అనంతపురం అర్బన్ స్థానం నుంచి బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ తెచ్చుకుని ఓటర్ల అభిమానాన్ని చూరగొనాలని సన్నాహాలు చేస్తున్నారు. అనంతపురం నగరంలో కేంద్ర, రాష్ట్ర నిధులతో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వినూత్న రీతిలో చేపట్టిన సంక్షేమ పథకాలే తన విజయానికి దోహదం చేస్తాయని అనంత వెంకటరామిరెడ్డి ధీమాతో ఉన్నారు. అనంతపురం నగర ప్రజలకు ఎన్నో మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు ఎంతో కృషి చేశానని, ఆ పనులు కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయని ఈ ఎన్నికల్లో ఓటర్లు అందుకు కృతజ్ఞతగా రుణం తీర్చుకుంటారని ఆయన ఆశిస్తున్నారు. అనంతపురం నగర వాసులతో ఎన్నో ఏళ్లుగా అనుబంధం ఉంది. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల వారు, ప్రజా సంఘాలు, ఉద్యోగులు, ప్రజాస్వామిక వాదులతో అనంత వెంకటరామిరెడ్డి మంచి సంబంధాలు కొనసాగిస్తూ తనదైన శైలిలో ముందుకెళ్తున్నారు. అనంత వెంకటరామిరెడ్డి తండ్రి అనంత వెంకటరెడ్డి ఎంపిగా పని చేశారు. అనంత వెంకటరామిరెడ్డి కూడా కాంగ్రెస్ హయాంలో నాలుగు సార్లు ఎంపిగా పని చేసి తనదైన గుర్తింపు తెచ్చుకున్నారు. నీతి, నిజాయితీ విలువలతో కూడిన రాజకీయం చేస్తూ అనంత వెంకటరామిరెడ్డి గుర్తింపు తెచ్చుకున్నారు. అటు ఎంపిగా ఉన్నప్పుడు ఇటు అనంతపురం ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనంతపురం నగర ప్రజలతో నగరంలోని అన్ని వార్డుల ప్రజలతో మంచి సంబంధాలను పెట్టుకున్నారు. 2019 ఎన్నికల్లో అనంతపురం అర్బన్ స్థానం నుంచి అనంత వెంకటరామిరెడ్డి వైసీపీ తరుపున పోటీ చేసి ఎ మ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం రెండోసారి ఈ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా అనంతపురం అర్బన్‌స్థానంలో బరిలో దిగి తన అదృష్ట్యాన్ని పరీక్షించుకోనున్నారు. అనంత వెంకటరామిరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కరోనా వైరస్ విజ ృంబించి రోగులు అష్టకష్టాలు పడ్డారు. కరోనా విజృంబించిన సమయంలో బయటికి రావాలంటే బయపడే రోజుల్లో ధైర్యంగా బయటికి వచ్చి ఆసుపత్రిలోకి వెళ్లి కరోనా రోగులను పరామర్శించి తగిన వైద్య చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అనంత వెంకటరామిరెడ్డి కరోనా సమయంలో ముందడుగు వేసిన తర్వాత పలు నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు కూడా ఆదర్శంగా తీసుకుని వైద్య సేవలు అందించారు. అనంతపురం నగరంలో వరదలు వచ్చినప్పుడు కూడా శివారు ప్రాంత కాలనీల్లో తరచూ పర్యటించి కాలనీ వాసులకు అండగా నిలబడ్డారు. ఈ విధంగా చేసిన ఎన్నో సేవా కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఈ ఎన్నికల్లో తనకు అనుకూలంగా ఉంటాయని అనంత ఆశిస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో ఎంపిగా ఉన్నప్పుడు జిల్లా కరువు పరిస్థితులను కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారు. కరువు నివారణకు జై సల్మేర్ కూడా వెళ్లి అక్కడ పనులు ఇక్కడ చేసే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చారు. కాంగ్రెస్ హయాంలో ఎంపిగా ఉన్నప్పుడు అప్పుడు మంత్రి రఘువీరారెడ్డితో కలిసి హంద్రీనీవా పథకం కింద కాలువల్లో కృష్ణ జలాలను శ్రీశైలం నుంచి అనంతపురం జిల్లాకు తీసుకొచ్చేందుకు ఎంతో ప్రయత్నం చేశారు. కాలువల వెంట పాదయాత్ర చేస్తూ అధికారులను పరిగెత్తించారు. ఈ విధంగా ఎన్నో సేవా, అభివృద్ధి కార్యక్రమాలు చేసి అనంత వెంకటరామిరెడ్డి ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

**నగరంలో ఎన్నో అభివృద్ధి పనులు :**

అనంతపురం అర్బన్ స్థాన పరిధిలోని అనంతపురం నగరంలో జాతీయ రహదారి 42కు అనంతపురం నగరాన్ని అనుసంధానం చేస్తూ బళ్లారి బైపాస్ నుంచి టవర్‌క్లాక్ మీదుగా ఫోర్‌లైన్ బ్రిడ్జి, రహదారి విస్తరణ పనులను 311 కోట్ల రూపాయల ఖర్చుతో చేపట్టారు. ఎన్నడూ లేని విధంగా టవర్‌క్లాక్ వద్ద బ్రిడ్జిని రికార్డు సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. అదే విధంగా 90 కోట్ల ఖర్చుతో అనంతపురం నగర శివారులోని తడకలేరు నుంచి గుత్తి రోడ్‌లోని కనకదాసు విగ్రహం వరకు నాలుగు లైన్ల రహదారిని పూర్తి చేసి ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టారు. అనంతపురం నగరంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఎంతో కృషి చేశారు. తద్వారా కోవిడ్ సమయంలో ఈ ఆసుపత్రి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో అనంతపురం నగరానికి 25 కోట్ల స్పెషల్ గ్రాంట్స్ రావడంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. ఇదే విధంగా 300 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి విస్తరణ పనులు, 68.72 కోట్లతో ఫైనాన్స్ కమిషన్, ఎన్‌క్యాప్ నిధులతో ఖాజురోడ్డు, మిగతా 6 లో...

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగింపు-లేకపోతే ముగింపే

- చంద్రబాబు కొత్త మోసాలతో ప్రజలను మాయ చేస్తాడు జాగ్రత్త
- చంద్రబాబు దోచుకున్న డబ్బులు ఇస్తే తీసుకోండి ఓటు మాత్రం మీకు మంచి చేసిన వారికే వేయండి
- కళ్యాణదుర్గం పర్యటనలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వెల్లడి
- ప్రవాహంలా తరలివచ్చిన జనంతో కళ్యాణదుర్గం జన సముద్రం



సభలో మాట్లాడుతున్న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



జనసముద్రమైన కళ్యాణదుర్గం

**కళ్యాణదుర్గం, మే 9 ప్రభాతవార్త**

ఈ ఎన్నికలు ఎమ్మెల్యేలను, ఎంపిలను గెలిపించుకోవడానికి కాదు, మన ఐదేళ్ల భవిష్యత్తు బాగుండాలంటే మీకు మంచిచేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మీ బిడ్డ చేసిన మంచిని గుర్తించి ఓటు వేసి నవరత్నాల పథకాలు కొనసాగించేందుకు ప్రజలు సిద్ధం కావాలని, పొరపాటు చేస్తే మన పథకాలు ముగింపేనన్న సత్యాన్ని గుర్తుంచుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కళ్యాణదుర్గం వాల్మీకి సర్కిల్‌లో భారీ బహిరంగ సభలో ఎన్నికల శంఖారావం పూరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన జనంతో కళ్యాణదుర్గం జనసము ద్రమైంది. ఈ సందర ్భంగా హెలిప్యాడ్ నుండి ప్రత్యేక బస్సులో పట్టణ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించగా, మిగతా 6 లో...

# జగన్మోహన్‌రెడ్డి ప్రసంగం అంతా పాడిందే పాటలాగా ఉంది

**- ఉపన్యాసంలో కొత్తదనమేదీ లేదు - కళ్యాణదుర్గం వచ్చి బిటిపి పై ప్రకటన చేయకపోవడం దురదృష్టకరం - టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి కూటమి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, మే 9 ప్రభాతవార్త**

రాష్ట్రముఖ్య మంత్రి కళ్యాణదుర్గం ఎన్నికల ప్రచారానికి వచ్చి రాష్ట్రవ్యాప్తంగా చెప్పిన అంశాలనే పేర్కొన్నారని, అయన తీరు పాడిందే పాటలాగా చందంగ్రా ఉందని, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అత్యంత ప్రధానమైన బిటిపి-కుందుర్పి బ్రాంచ్ కెనాలు ద్వారా 114 చెరువులు సాగునీరు అందించే పథకం పట్ల స్పష్టత ఇవ్వకపోవడం ఈ ప్రాంత ప్రజల మనోభావాలను కించపరచినట్లు అయిందని టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. గురువారం స్థానిక టిడిపి ప్రజావేదిక క్యాంపు కార్యాలయంలో బిజెపి నేత కాపు రామచంద్రారెడ్డి, జనసేన ఇన్‌చారి ్జ బాల్యం రాజేష్, వాల్మీకి నాయకుడు వై.పి రమేష్‌తో కలసి విలేఖరుల సమావే శంలో మాట్లాడారు. కళ్యాణదుర్గంలో జగన్ ఎన్నికల ప్రచార సభ అట్టర్ ఫ్లాప్ అయిందని అన్నారు. కళ్యాణ దుర్గం ప్రాంతానికి వరప్రసాదిన అయిన జీడిపల్లి రిజర్వాయరు నుండి 114 చెరువులకు సాగునీరు అందించే పథకం ముందుకు సాగకుండా అడ్డుకున్నది వైఎస్అర్ కాంగ్రెస్ మిగతా 6 లో...

# పోలింగ్‌కు 72 గంటలు అత్యంత కీలకమైనది

**- పండుగ వాతావరణంలో, ఉత్సాహంతో ముందుకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్**



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, జిల్లా ఎస్‌పి అమిత్‌బర్దర్



ఎలక్షన్ మస్కట్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్, మే 9 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో గురువారం సాధారణ ఎన్నికలు-2024 సంబంధించి పోలింగ్‌కు ముందు 72 గంటల ప్రోటోకాల్, తదితర అంశాలపై జిల్లా ఎస్పి అమిత్‌బర్దర్‌తో కలిసి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్‌కు ముందు చివరి 72 గంటలు అత్యంత కీలకమైనదన్నారు. ఓటర్లు పండుగ వాతావరణంలో, ఉత్సాహంతో ముందుకు వచ్చి అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల కోసం అత్యంత పకడ్బంధీగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల పోలింగ్‌కు ముందు చివరి 72 గంటలు ఏం చేయాలి, ఏమి చేయకూడదు. అనుమతులపై అభ్యర్థులకు చాలా సందేహాలు వస్తాయని ఎన్నికల వేళ జిల్లాలో ఎఫ్ఎస్‌టిలు, ఎస్ఎస్‌టిలు యాక్టివేట్ చేయడం జరిగిందని, ఆ ప్రాంతాలకు చెందిన వారు వుంటే బయటకు పంపించే ప్రక్రియ మొదలవుతుందన్నారు. ఎవరు వస్తున్నారు. ఏం చేస్తున్నారు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు లాంటివన్నీ తహశీల్దార్లు పరిశీలిస్తున్నారన్నారు. ఎన్నికల కోసం జిల్లా కంట్రోల్ రూమ్, నియోజకవర్గాల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశామని, ఎలాంటి ఫిర్యాదులు వున్నా వాటికి ఫోన్ చేసి తెలియచేయవచ్చన్నారు. ఈ నెల 13న సాయంత్రం 6 గంటలకు ఎన్నికల పోలింగ్ పూర్తయితే అక్కడ నుండి 48 గంటల ముందుకు తీసుకుంటే 11వతేదీ సాయంత్రం 6 గంటల తరువాత ఎటువంటి ప్రచారాలు, ర్యాలీలు, రోడ్‌షోలు వుండవని అభ్యర్థుల వాహనాలకు ఇచ్చిన అనుమతి 6 గంటలకు మాత్రమే వుంటుందన్నారు. కేంద్ర బలగాలు స్ట్రాంగ్ రూము, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను విజిట్ చేస్తారన్నారు. వెబ్ క్యాస్టింగ్, వీడియోగ్రఫీ, మైక్రో అబ్జర్వర్, సిపిఎఫ్ లాంటి నాలుగు మెజర్స్ టీంలు వావాహనాల తనిఖీ చేస్తున్నారని ఎటువంటి డాక్యుమెంట్లు లేకుండా 50 వేలకు పైబడి డబ్బు తీసుకెళుతున్నట్లు అయితే నగదు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. స్టార్ కాంపైనర్లు లక్ష రూపాయలపైబడి తీసుకెళుతున్నట్లు అయితే అది కూడా సీజ్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 32 బ్యాంకులపై నిఘా పెట్టామని 10 లక్షలపైబడి ఏ ట్రాన్సాక్షన్ జరిగినా, లక్ష పైబడి ఏ ట్రాన్సాక్షన్ జరుగుతున్నా ఎన్నికల పరిశీలకులకు జాబితా ఇవ్వాలని ఆదేశాలు వచ్చాయన్నారు. నియోజకవర్గాల్లో ఓటు తప్ప ఇతర వుంటాయన్నారు. జిల్లాలో 2,236 పోలింగ్ కేంద్రాలు వుంటే ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ క్యాస్టింగ్‌లో కవర్ మిగతా 6 లో...

# ఎన్నికలను పక్కా ప్రణాళికతో ప్రశాంతంగా నిర్వహించడానికి సంసిద్ధంగా ఉన్నాం

**- జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు**



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ అరుణ్ బాబు,ఎస్పి

**సత్యసాయి జిల్లా ప్రతినిధి మే 09 ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికలను పక్కా ప్రణాళికతో ప్రశాంతంగా నిర్వహించ డానికి సంసిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. గురువారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులు, ఐజిలు, డిఐజిలు, ఎస్పిలు, సిపిలతో రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ నెల 13న రాష్ట్రంలో ఎన్నికలు జగనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు 72 గంటల ముందు చేయాల్సి న ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులకు సూచలనలు చేశారు. ఈ సమావేశానికి కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ అరుణ్ బాబుతో పాటు ఎస్పి మాధవరెడ్డి, డిఆర్ఓ కొండయ్య, నోడల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నిలకు సజావుగా జరిగేందుకు పక్కాప్రణాళికతో సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లాలో ఆరు నియోజకవర్గాలలో 1406204 మంది ఓటర్లు ఉన్నారని ఓటర్ స్లిప్పుఉలు 85 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు.

అన్ని పోలింగ్ స్టేషన్‌లలో 80'% వెబ్ కాస్టింగ్ విధానం అమలు చేయడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే పిఓలకు, ఏపిఓలకు శిక్షణా తరగతులు పూర్తయ్యాయని తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబందిత నొడల్ అధికారులు తదితరుల పాల్గొన్నారు.

# ధర్మవరం సీటు ఇప్పిస్తానని సూరీని, శ్రీరామ్‌ను మోసగించాడు

- దుర్బుద్ధితో ధర్మవరం సీటు దక్కించుకున్న సత్యకుమార్
- తనను వెలివేశారనడం అ'సత్య' ప్రకటన మాత్రమే
- ధర్మవరంలో దౌర్జన్యకాండ పునరావృతం కానుంది
- భాస్కరనాయుడు విమర్శ



మాట్లాడుతున్న భాస్కరనాయుడు

**ధర్మవరం టౌన్, మే 9 ప్రభాతవార్త**

ధర్మవరం ఎంఎల్ఎ సీటు ఇప్పిస్తానని గోనుగుంట్ల సూర్యనారాయణను, పరిటాల శ్రీరామ్‌ను సత్యకుమార్ యాదవ్ నమ్మించి మోసం చేసాడని వెంకయ్యనాయుడు బావమరది భాస్కరనాయుడు ఆరోపించారు. వారిరువురికీ కాదని తాను మధ్యలో దూరి రూ.100 కోట్ల పార్టీ ఫండ్ ఇచ్చి సీటు దక్కించుకున్నారని ఆయన వాపోయారు. మంగళవారం ధర్మవరంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్యాకేజీలు తీసుకోవాల్సి న అవసరం తనకు లేదని, ఒక వేళ ప్యాకేజీలు తీసుకోవాలనుకుంటే నెల్లూరు జిల్లాలో చాలా తీసుకోవచ్చన్నారు. తన ఇంట్లో నమ్మకంగా ఉండటంతో తన మేనకోడలును ఇచ్చి పెళ్ళి చేశానని, అయితే నాయుడు కుటుంబానికీ తమకు కాకుండా చేశారని ఆయన వాపోయారు. తన కుటుంబాన్ని సర్వనాశనం చేశాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాయుడును తిట్టనితిట్టు తిట్టకుండా తిట్టినది సత్యకుమారేనని, ఆ నింద తనమీద వేశారని ఆయన వాపోయారు. పార్టీలో గొప్పవాడుగా చెప్పుకుంటున్న సత్యకుమార్ ప్రొద్దుటూరులోని చేనేత కుటుంబాలకు చేసిందేమీలేదని, అయితే ధర్మవరం చేనేతలకు ఏదో చేస్తానని నమ్మించడం సిగ్గుగా ఉందన్నారు. ధర్మవరంలో దౌర్జన్యాలు పునరావృతం అవుతాయనడానికి తనమీద ఈ రోజు జరిగిన ఈ దాడే నిదర్శనమన్నారు. సత్యకుమార్ ఎంఎల్ఎ అయితే ధర్మవరంలో గతంలో ఉన్న అశాంతి తిరిగిచోటుచేసుకుంటుందని ఆయన అన్నారు. ఎంఎల్ఎ కాగానే ఎవరికి కనపడడని, ఎవ్వరి ఫోనూ ఎత్తడని, ప్రశ్నించిన వారిని నోటికి వచ్చినట్లు మాట్లాడతాడని ఆయన తెలిపారు. తనకు సత్యకుమార్ చేసిన అన్యాయాన్ని ధర్మవరం ప్రజలకు తెలిజేసేందుకే తాను వచ్చినట్లు తెలిపారు. సత్యకుమార్ చేసిన ఆటలు బయట పెడితే దేశ బహిష్కరణ చేస్తారని చెప్పారు. బిజెపి తప్పుడు నిర్ణయం తీసుకుని సత్యకుమార్‌ను పార్టీలోకి తీసుకుందని ఆయన ఆక్షేపించారు. పార్టీలో ఎంతోమంది గొప్పవారు ఉండగా సత్యకుమార్‌కు ప్రాధాన్యత ఇవ్వడంతోనే పార్టీకి చెడ్డపేరు వస్తోందని ఆయన తెలిపారు. వెంకయ్యనాయుడు తనను వెళివేశారని అనడం అ'సత్య' ప్రకటనేనని ఆయన కొట్టిపారేశారు. వెంకయ్యనాయుడు కుటుంబానికీ తమకు ఉన్న సన్నిహిత సంబంధాలను స్పష్టం చేసే పలు ఫోటోలను ఆయన చూపారు. సత్యకుమార్ ఎలక్షన్ కోసం ధర్మవరం రాలేదని, కలెక్షన్స్ కోసం మాత్రమే వచ్చినట్లు ఆయన తెలిపారు. ధర్మవరం ప్రజలు అర్థం చేసుకుని ఆలోచించి ఓటు వేయాలని ఆయన చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు.

**Name of the Constituency-156: MADAKASIRA (SC)**
**Name of the candidate : M.S.RAJU**

| Sl. No | | | |
|---|---|---|---|
| 1. | | Criminal antecedents | |
| | a. | Nature of the offences | 1. Sec.188, 341 IPC<br>2. Sec.151 of Cr.P.C.<br>3. Sec.353, 341, 188 r/w 34 IPC<br>4. Sec.188, 143, 341, 153(a) r/w 149 IPC<br>5. Sec.341 r/w 34 IPC<br>6. Sec.341, 188 r/w 34 IPC<br>7. Sec. 341, 188 r/w 34 IPC<br>8. Sec143, 188, 448, 353, 290 r/w 149 of IPC & 32 of P A 1861<br>9. Sec.151 of Cr.P.C<br>10. Sec.341, 188 r/w 34 IPC<br>11. Sec.341 r/w 34 IPC<br>12. Sec.188 of IPC<br>13. Sec147, 148, 323, 324, 342, 364, 307, 384, 506 r/w 149 of IPC<br>14. Sec. 188 IPC r/w 252 Cr.P.C<br>15. Sec.183, 341 r/w 34 IPC<br>16. Sec.341, 188 r/w 34 IPC<br>17. Sec 188 IPC<br>18. Sec.188, 341 r/w 34 IPC<br>19. Sec.188, 295-A, 341 r/w 34 IPC<br>20. Sec.153, 505, 509 r/w 34 IPC<br>21. Sec.341, 188 r/w 34 IPC<br>22.Sec.353, 341, 188 r/w 34 IPC<br>23. Sec.341, 188 r/w 34 IPC<br>24. Sec.341 r/w 34 IPC<br>25 to 45 Under Section 151 of Cr.P.C.<br>46. Sec.341 r/w 34 of IPC<br>47. & 48 Sec. 151 of Cr.P.C.<br>49. Sec.341 r/w 34 IPC<br>50. Sec.341 r/w 34 IPC<br>51. Sec. 151 of Cr.P.C.<br>52. Sec. 3(1) (r) of SC ST (POA) Act. |
| | b. | Case no. | 1.FIR No.248/2023<br>2.FIR No.2/2023<br>3.FIR No.2872022<br>4.FIR No.233/2021<br>5.FIR No.106/2023<br>6.FIR No.145/2023<br>7.FIR No.206/2022<br>8.FIR No.316/2022<br>9.FIR No.111/2022<br>10.FIR No.11/2023<br>11.FIR No.303/2019<br>12.FIR No.214/2016<br>13. CC No. 71/2018<br>14. STC No.183/216<br>15. STC No.409/2019<br>16. STC No.536/2023<br>17. FIR No. 53/2017<br>18. CC No. 1077/2023<br>19. CC No. 889/2022<br>20. CC No.889/2022<br>21. PT 824/2023<br>22. PT CC No.484/2023<br>23. CC No.904/2023<br>24. CC No.145/2023<br>25. FIR No.226/2012<br>26. FIR No.451/2016<br>27. FIR No.251/2011<br>28. FIR No.337/2020<br>29. FIR No.120/2017<br>30. FIR No.287/2018<br>31. FIR No.378/2018<br>32. FIR No.112/2011<br>33. FIR No.391/2010<br>34. FIR No.242/2019<br>35. FIR No.239/2019<br>36. FIR No.108/2020<br>37. FIR No.244/2019<br>38. FIR No.37/2016<br>39. FIR No.41/2012<br>40. FIR No.8/2012<br>41. FIR No.57/2017<br>42. FIR No.251/2015<br>43. FIR No.127/2011<br>44. FIR No.207/2012<br>45. FIR No.269/2023<br>46. FIR No.106/2023<br>47.FIR No. 67/2023<br>48. FIR No. 121/2011<br>49. FIR No.106/2023<br>50. FIR No. 145/2023<br>51. FIR No.2/2023<br>52. FIR No.494/2020 |
| | c. | Name of the Court | 1 to 52 Not Applicable |
| | d. | Whether charges have been framed or not (Yes/No) | Except in Sl No. 13 to 16, 18 to 24 charge sheets are not filed. In Sl No. 25 to 45 Action was dropped |
| | e. | Date of conviction, if any | NA |
| | f. | Details of punishment undergone, if any | NA |
| | g. | Any other information required to be given | NA |
| 2. | | The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications. Achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words) | The criminal cases foisted against the candidate are politically motivated. |
| 3. | | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | The candidate is a senior Party worker. Most of the criminal cases are foisted for political reasons more particularly between the period of 2019 to 2024. |

## ఎన్నికల వేళ టిడిపిలోకి కీలక నేతల చేరిక

**- రాజీవ్‌కాలనీ ఎంపిటిసి-2 రహమత్‌బి టిడిపిలో చేరిక - ఆమెతోపాటు మరో 150 కుటుంబాలు పార్టీలో చేరిక - సాదరంగా ఆహ్వానించిన దగ్గుపాటి ప్రసాద్ - టిడిపితోనే అభివృద్ధి సాధ్యం.. అందుకే ఈ వలసలు**

అనంతపురం అర్బన్, మే 09 ప్రభాతవార్త

ఎన్నికల వేళ తెలుగుదేశ పార్టీలోకి కీలక నేతలు చేరికతో ఆ పార్టీలో జోష్ మరింత పెరిగింది. ఎన్నికలకు మరో మూడు రోజులు మాత్రమే ఉన్న నేపథ్యంలో కొన్ని డివిజన్ల గ్రామాల్లో ప్రభావితం చేసే నాయకులు తెలుగుదేశంపార్టీలోకి చేరుతున్నారని అనంతపురం అర్బన్ కూటమి అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పేర్కొన్నారు. తాజాగా గురువారం రాజీవ్‌కాలనీకి చెందిన ఎంపిటిసి-2 రహమత్‌బి అనంతపురం అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఆమెతోపాటు మరో 150 కుటుంబాల వారు కూడా పార్టీలో చేరారు. అర్బన్‌కార్యాలయంలో వీరికి ఆయన కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా రహమత్‌బి మాట్లాడుతూ.. కూటమి విడుదల చేసిన మేనిఫెస్టోపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యరకమంలో మాజీ మేయర్ స్వరూప, టిడిపి నాయకులు లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కండువాలను కప్పి ఆహ్వానిస్తున్న దగ్గుపాటి ప్రసాద్, మాజీ మేయర్ స్వరూప

## ఉప్పెనలా సాగుతున్న ప్రణయ్‌రెడ్డి విజయసంకల్ప యాత్ర

**- మీ గ్రామాలను అభివృద్ధి చేశాం ఆశీర్వదించండి**
**-విజయ సంకల్ప యాత్రలో ప్రణయ్‌రెడ్డి**

కూడేరు, మే 09 ప్రభాతవార్త

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని జయపురం, చోళ సముద్రం కొర్రకోడు గ్రామాలలో గురువారం యువనేత ప్రణ య్‌రెడ్డి విజయ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఎన్నికల ప్రచా రంలో భాగంగా ఇల్లు ఇల్లు తిరుగుతున్నప్పుడు యువనేత ప్రణ య్‌రెడ్డికి ప్రజలు నుంచి అనూహ్య స్పందన లభించింది. అనంతరం రోడ్ షో నిర్వహించారు. ఈ రోజు నిర్వహణలో జయపురం చోళ సముద్రం గ్రామాల నుంచి పెద్ద ఎత్తున గజమాల సన్మానంతో అడుగడుగునా మహిళలు పూల వర్షం కురిపించిన పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ప్రణయ్‌రెడ్డి రోడ్‌షోలో మాట్లాడుతూ.. జ యపురం, చోళ సముద్రం కొర్రకోడు గ్రామాలను జగన్ సారథ్యంలో ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అందులో భాగంగా చోళసముద్రం పంచాయితీలోని జయప్రదం గ్రామాలలో డిబిటి ద్వారా 16,97,30,000కోట్లు రూపాయలను అలాగే నాన్ డిబిటి ద్వారా 4,37,57,000 మొత్తం వెరసి 21,37,57,000 అభివృద్ధి కార్యక్రమాలు అందించినట్లు తెలిపారు. ఈ పథకాలు ఇలాగే కొనసాగాలంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎమ్మెల్యేగా విశ్వేశ్వర్‌రెడ్డిని, ఎంపిగా మాలగుండ్ల శంకర్ నారాయణను గెలిపించాలని కోరారు. అనంతరం టిడిపి నుంచి పలువురు వైకాపా పార్టీలో చేరారు. వీరికి ప్రణయ్‌రెడ్డి కండువాలను వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి నారాయణరెడ్డి, మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, వైస్ ఎంపిపి దేవాంజినేయులు, సింగల్ విండో ప్రెసిడెంట్ వడ్డే గంగాధర్, జడ్పిటిసి భర్త హరీష్, చోళసముద్రం మాజీ సర్పంచు గంగాధర్, స్థానిక ఎంపిటిసి నాగభూషణ, కొరకోడు సర్పంచు చంద్రశేఖర్ యాదవ్, జయపురం ఎ ర్రిస్వామి, ఎరుకుల సంజీవరాయుడు, హెచ్.సంజీవ్, హరినాథ్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



గజ మాలతో సత్క రిస్తున్న దృశ్యం

## మేలు చేసిన జగన్‌ను గెలిపించండి

**- ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయండి**
**- వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజినేయులు**

.శింగనమల, మే 09 ప్రభాతవార్త

.ప్రజలకు మేలు చేసిన సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాం జినేయులు అన్నారు. గురువారం ఆయన నియోజకవర్గ పరిధి లోని పుట్లూరు మండలం, ఎ.కొండాపురం గ్రామంలో మన ఊరికి మన వీరా కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులతో కలిసి గడపగడపకు వైఎస్ఆర్ ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అవ్వా తాతలను ఆత్మీయంగా పలకరిస్తూ జగన్ అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో సీరియల్ నెంబర్ 3లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. పేద ప్రజలకు మేలు చేసే విధంగా సీఎం జగన్ చేపట్టిన కార్యక్రమాలను చంద్రబాబు అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవ్వాతాతలకు ఇవ్వాల్సిన పెన్షన్లను కడా అడ్డుకుని వారి కడుపు కొట్టారన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి జరుగుతుంటే వాటిని జీర్ణించుకోలేక జగన్‌పై లేని పోని ఆరోపణలు చేస్తూ నీచమైన రాజకీయాలకు పాల్పడుతు న్నారన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బిజెపిలు ఎన్ని కుట్రలు చేసినా వైఎస్ జగన్‌వైపు ప్రజలు ఉన్నారని గుర్తు చేశారు. మంచి చేస్తున్న జగన్‌ను ప్రజలు గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారన్నారు. ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలు సిద్ధంగా ఉన్నార న్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



వృద్ధులకు మేనిఫెస్టోను తెలియజేస్తున్న వీరాంజినేయులు

## పాత్రికేయుడిపై దాడిని ఖండించిన వెంకటశివుడు యాదవ్

అనంతపురం, మే 9 ప్రభాతవార్త బ్యూరో

కళ్యాణదుర్గంలో గురువారం సీఎం పర్యటనలో ఈనాడు పాత్రికేయుడు రమేష్‌పై వైసీపీ గుండాలు దాడి చేయడం అత్యంత దారుణం, ఇతనిపై దాడి చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ డిమాండ్ చేశారు. ఇలా జర్నలిస్టులపై దాడి చేసిన వారిని ఎవ్వరినీ వదిలి పెట్టడం, జూన్‌లో ఎన్‌డిఎ ప్రభుత్వం రాగానే జర్నలిస్టుల భద్రతకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైసీపీ పాలనలో ప్రజలు, మీడియాపై దాడులు నిత్య కృత్యం అయ్యాయని, అధికారం పోతుందనే అక్కసుతోనే వైసీపీ మూకలు దాడులకు తెగబడటం దారుణం. మొన్ననే రాప్తాడులో జరిగిన సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణపై కూడా ఇలాగానే దాడి ఘటన మరువకముందే ఇప్పుడు ఈనాడు పాత్రికేయుడిపై దాడి జరగడం శోచనీయం. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా కూడా వైసీపీ గౌడీ మూకలు రెచ్చిపోవడం ప్రజలు గమనిస్తున్నారని గుర్తు చేశారు. ఎన్నికలు ముగిశాక జగన్‌లండన్‌కు పారిపోవడం ఖాయమన్నారు.



వెంకటశివుడు యాదవ్

## అభివృద్ధిని వివరిస్తూ.. సంక్షేమాన్ని తెలియజేస్తూ..

**- పేదలంటే చంద్రబాబుకు చిన్న చూపు - వైఎస్ఆర్‌సిపి అభ్యర్థి వీరాంజినేయులు - నీలం పల్లి గ్రామంలో విస్తృతంగా ఎ న్నికల ప్రచారం**

శింగనమల, మే 09 ప్రభాతవార్త

ఐదేళ్ల వైఎస్ఆర్‌సిపి పాలనలో ప్రతి కుటుంబానికి అందించిన సంక్షేమాన్ని వివరిస్తూ ఆయా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులను తెలియజేస్తూ.. శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజి నేయులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని బుక్క రాయ సముద్రం మండలం, నీలంపల్లి గ్రామంలో మన ఊరికి, మన వీర కార్యక్రమంలో భాగంగా గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ఐదేళ్లలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మంచిని వివరిస్తూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఈవియం మిషన్‌లో సీరియల్ నెంబర్ 3 వద్ద ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌తోనే రాష్ట్రానికి ప్రజానీకానాకి మ ఏలు అన్నారు. అన్ని ప్రనాంతాలతోపాటు అన్ని వర్గాలప్రజలు బాగుండాలన్నదే సీఎం జగన్ తపన అన్నారు. ఆ దిశగా తన పాలన కొనసాగించి అందరి మన్ననలు పొందారన్నారు. 2019 ఎ న్నికల మేనిఫెస్టోలో 99శాతంపైగా హామీలను అమలు చేసి ధైర్యంగా ఓట్లు అడిగే దమ్మున్న నాయకుడు వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన అన్నారు. 2014 ఎ న్నికల మేనిఫెస్టోలో 600 పైగా హామీలు ఇచ్చి వాటిని ఒక్కశాతం కూడా నెరవేర్చని చంద్రబాబు కూడా ఓట్లు అడిగేందుకు వస్తున్నారని ఎవరికి ఓటు వేయాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. నమ్మకంగా మంచి చేసిన వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డికి అండగా నిలవాలని, సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు, వాలెంటరీ వ్యవస్థ ద్వారా పింఛన్ దారుల వద్దకే పథకాలు అందించిన ఘనత వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వానికి దక్కిందన్నారు. టిడిపి హయాంలో ఏ ఒక్క సర్టిఫికెట్ కావాలన్నా, రుణం కావాలన్నా, అభివృద్ధి పనులు జరగాలన్నా, పథకం అందాలన్నా అప్పటి జన్మభూమి కమిటీలు, నాయకులు, అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగితే కాని వచ్చేవి కావని గుర్తు చేశారు. నేడు వైకాపా ప్రభుత్వంలో కూర్చున్న చోటుకి పథకాలు వస్తున్నాయన్నారు అప్పటి టిడిపి పాలనకు ఇప్పటి వైకాపా పాలనకు తేడా గమనించాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుఏకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయుకలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



మహిళలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న వీరాంజినేయులు

## అభివృద్ధి కావాలంటే టిడిపికి ఓటు వేయండి

**- నగర వాసులకు బుల్లితెర నటుల పిలుపు - ఓల్డ్ టౌన్‌లో రోడ్ షో.. ప్రజల నుంచి అనూహ్య స్పందన - కార్తీక దీపం ఫేమ్ అర్చన, సీరియల్‌నటులు భవాని, విక్రమాదిత్య రెడ్డి ప్రచారం**

అనంతపురం అర్బన్, మే 09 ప్రభాతవార్త

అభివృద్ధి కావాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని బుల్లితెర నటులు అనంతపురం నగర వాసులకు పిలుపునిచ్చారు. కార్తిక దీపం ఫేమ్ అర్చన, సీరియల్ నటులు భవానీ, విక్రమాదిత్యరెడ్డి రెండవ రోజు నగరంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహి ంచారు. అనంతపురం అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ సతీమణి, దగ్గుపాటి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో వారు ప్రచారం చేశారు. ఓల్డ్ టౌన్‌లోని పవర్ ఆఫీస్, మార్కెట్ వీధి, నీలం టాకీస్ పరిసర ప్రాంతాల్లో రోడ్ షో నిర్వహించారు. ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మహిళా నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీరియల్ నటులను చూసేందుకు జనం భారీగా తరలి వచ్చారు. దీంతో ఓల్డ్ టౌన్ ప్రాంతంలో సందడి కనిపించింది. ఈ సందర్భంగా వారు మాటాడుతూ.. రాష్ట్రం అభివృద్ధి వైపు పయనించాలన్నా, యువతకు ఉద్యోగాలు రావాలన్నా తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఎంతో మంచి మనిషిగా గుర్తింపు ఉన్న దగ్గుపాటి ప్రసాద్‌ను గెలిపిస్తే కచ్చితంగా అభివృద్ధి చేస్తారన్నారు. మరోవైపు దగ్గుపాటి శ్రీలక్ష్మి మా ట్లాడుతూ.. మరో మూడు రోజుల్లో ఎన్కిలు జరగనున్నాయని, ప్రజలంతా ఇప్పటికే టిడిపికి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారన్నారు. అందుకే తమ ప్రచారానికి ఈ స్థాయిలో స్పందన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ బలిజ సంఘం యువజన అధ్యక్షులు తొండపాటి రమేష్, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లి, ఐఎంఎం బాషా , టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

## జగన్‌ను మరోసారి సీఎం చేసుకుందాం

అనంతపురం కల్చరల్, మే 09 ప్రభాతవార్త

రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించి పేద, మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపర్చడానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా ఆశీర్వదించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర రజక విధ్య, ఎస్సీ సాధన సమితి ప్రధాన కార్యదర్శి, రజక సంఘాల పోరాట సమితి కో కన్వీనర్, న్యాయవాది హనుమన్న పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని గుల్జార్‌పేటలోని తన వ్యక్తిగత కార్యాల యంలో మీడియా సమావేశం ఏర్పాటుచేసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కాంట్రాక్ట్‌లో సైతం రిజర్వేషన్లను కల్పించి అభజవృద్ధికి పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో రజక అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యదర్శి రంగనాథ్, రజక హక్కుల పోరాట సమితి అధ్యక్షులు హరికృష్ణ, నాయకులు శివానంద, సుధాకర్, కంసలి శివ, అంజి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రజక సంఘం నేతలు

## ఎన్నికల చివరి రోజుల్లో కూడా ఆగని వలసలు

**- ఇది వైసీపీ ఓటమికి సంకేతమన్న పరిటాల సునీత, శ్రీరామ్‌లు**

అనంతపురం, మే 9 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు నియోజకవర్గంలో ఎన్నికల వేళ కూడా వైసీపీ నుంచి టిడిపిలోకి వలసలు ఆగడం లేదని ఇది వైకాపా ఓటమికి నిదర్శనమని మాజీ మంత్రి పరిటాల సునీత, టిడిపి యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు గురువారం విలేకర్లతో మాట్లాడుతూ.. 85 కుటుంబాలు వైసీపీనుం చి టిడిపిలోకి చేరారు. అనంతపురం క్యాంపు కార్యాలయంలో పరిటాల సునీత సమక్షంలో చెన్నేకొత్తపల్లి మండలం యర్రంపల్లి, నరసింగరాయుని పల్లి, చిన్నమొగలాయిపల్లి, న్యామద్దెల గ్రామాల నుంచి 30 కుటుంబాలు వారు పార్టీలో చేరారు. పరిటాల శ్రీరామ్ సమక్షంలో కనగానపల్లి మండలం దాదులూరు, ఆత్మకూరు మండలం, గొరిదిండ్ల, వి.డి.తండా, సిద్దరాంపురం, బి.యాలేరు, తలుపూరు గ్రామాల నుంచి 45 కుటుంబాల వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే పరిటాల సిద్ధార్థ సమక్షంలో అనంతపురంరూరల్ మండలం, సిండికేట్ నగర్ కొడిమి గ్రామాల నుంచి 10 కుటుంబాల వారు పార్టీలో చేరారు. వీరికి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఇక మీరు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. మీకు పరిటాల కుటుంబం అండగాఉంటుందని వారు భరోసా ఇచ్చారు.



పార్టీలో చేరిన వారితో పరిటాల సునీత, శ్రీరామ్‌లు

## అభివృద్ధికి ఓటు వేయ్యండి

**- ఎన్నికల ప్రచారంలో తోపుదుర్తి శైలజారెడ్డి**

రాప్తాడు, మే 9ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో హిందూపురం ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ, రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తోపుదుర్తి శైలజారెడ్డివిజ్ఞప్తి చేశారు. రాప్తాడు మండల పరిదిలో గాండ్లపర్తి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆడబిడ్డలా తోపుదుర్తి శైలజానారెడ్డిని అక్కున చేర్చుకున్నారు. ఆప్యాయంగా పకలరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, నియోజకవర్గంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోమండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటి సిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, గృహ సారధులు, మండల నాయకులు, కార్యకర్తలు అభిమా నులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న తోపుదుర్తి శైలజారెడ్డి

# అభివృద్ధి, సంక్షేమమే వైసీపీ ఎజెండా

## - కూటమికి ఓటమి తప్పదు - అర్బన్ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, మే 9 ప్రభాతవార్త

ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమమే వైసీపీ ఎజెండాగా ప్రజల వద్దకు వెళ్తున్నామని అనంతపురం అర్బన్ఎ మ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని పాతూరు, కూరగాయల మార్కెట్‌లో గురువారం ఎమ్మెల్యే అనత వెంకటరామిరెడ్డిప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వ్యాపారుల వద్దకు వెళ్లి వైసీపీకి ఓటు వేసి ఆశీర్వదించాలని వ్యాపారులను కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రా ధాన్యతనిచ్చారన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజల గుమ్మం ముం గిటకే సంక్షేమ పథకాలు అందించారన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో అర్బన్ నియోజకవర్గంలో రూ.1045 కోట్ల అభివృద్ధిని చేపట్టామ న్నారు. వ్యాపారుసల శ్రేయస్సు కోసం మార్కెట్‌లో ప్రత్యేక సౌకర్యాలు కల్పించామన్నారు. చిరు వ్యాపారులకు తోడుగా రుణాలను అందించి సహకారం అందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యేగా తనకు ఎంపి అభ్యర్థి శంకర్ నారాయణలకు ఫ్యాన్ గు ర్తుకు ఓటు వేసి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.



మార్కెట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అనంత

# ఇది అనంత నగరమా.. చిన్న పల్లెటూరా..?

## - డ్రైనేజీ, త్రగునీరు, వీధి లైట్లు లేని కాలనీలు ఉన్నాయి - ఎమ్మెల్యే అనంత చేసిన అభివృద్ధి ఇదేనా - మేము వచ్చాక ఈ పరిస్థితిని మొత్తం మార్చేస్తాం.. దగ్గుపాటి ప్రసాద్ - ప్రచారంలో పాల్గొన్న సీనియర్ నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం, జకీవుల్లా

అనంతపురం అర్బన్, మే 9 ప్రభాతవార్త

అనంతపురంలోని కొన్ని కాలనీలు చూస్తుంటే.. ఇది నగరమా.. లేక పల్లెటూరో అర్థం కావడం లేదని అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గురువారం సాయంత్రం 39వ డివిజన్‌లోని లక్ష్మినగర్ ప్రాంతంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జకీవుల్లా, సీనియర్ నాయకుడు గడ్డం సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. కాలనీ వాసులు పెద్ద ఎత్తున దగ్గుపాటికి స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ.. భారీ పూల హారాలు వేస్తూ తమ అభిమానం చాటుకున్నారు.

కాలనీల్లో ఇంటింటా తిరుగుతూ మేనిఫెస్టో గురించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ.. గడ్డం సుబ్ర హ్మణ్యం లాంటి సీనియర్ నాయకులు నన్ని ఆశీర్వదించడానికి రావడం సంతోషంగా ఉందన్నారు. తమకు ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తు ంటే.. తాము ఎప్పుడో గెలిచామనిపిస్తోందన్నారు. కచ్చితంగా టిడిపి అధికార ంలోకి వస్తుందని, ఈ సమస్యలన్నీ పరిష్కరించి నగరానికి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామన్నారు. అలాగే పరిశ్రమలు కూడా తీసుకొచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌస్ మొహిద్దీన్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజశ్విని, చంద్రదండు రాష్ట్ర అధ్యక్షుడు ప్రకాష్‌నాయుడు, మాజీ కార్పొరేటర్ వడ్డే భవాని, టిడిపి నాయకులు చేపల హరి, మోహన్‌కుమార్, నెట్టెం బాలకృష్ణ, లక్ష్మినాయుడమ్మ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

# ముస్లిం రిజర్వేషన్లు కొనసాగాలంటే వైసీపీని గెలిపించుకుందాం

## - మహ్మద్ ఇక్బాల్‌కు రాజకీయ గుర్తింపు ఇచ్చింది సీఎం జగనే - నగర మేయర్ వసీం

అనంతపురం సిటీ, మే 9 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కొనసాగాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం వల్ల సాధ్యం అవుతుందని నగర మేయర్ వసీం పేర్కొన్నారు. నగరంలోని కోవూరు నగర్‌లో గురువారం మేయర్ వసీం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్‌గుర్తుకుఓటు వేసి ఎమ్మెల్యేగా అనంత వెంకటరామిరెడ్డిని, ఎంపిగా శంకర్‌నారాయణలనుగెలిపించాలని ప్రజలను కోరారు. ఈస ందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. మరోమారు కేంద్రంలో అధికారంలోకి వస్తే మత పరమైన రిజర్వేషన్లు రద్దు చేస్తామని బిజెపి ముఖ్య నేతలు అమిత్‌షా, కిషన్‌రెడ్డిలు బహిరంగంగానే చెబుతున్నారన్నారు. అయితే వైసీపీని వీడి టిడిపిలో చ ఏరిన మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ ముస్లిం రిజర్వేషన్లకు వచ్చిన డోకా లేదని చెబుతున్నారని, ఇదే మాట బిజెపి నేతలతో చెప్పించ గలరా అని ఆయన ప్రశ్నించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అందిస్తే ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆ రిజర్వేషన్లను కొనసాగిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో సైతం 4 శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తామని ఇప్పటికే నంద్యాల సభలో స్పష్టం చెప్పారన్నారు.కూటమిలోని టిడిపి, జనసేన, బిజెపిలకు ఓటు వేస్తే 4 శాతం రిజర్వేషన్లు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని, ప్రతి ముస్లిం మైనార్టీ ఆలోచించి ఓటు వేయాలని, వైసీపీని గెలిపించుకోవాలని ఆయన సూచిం చారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే అనంత వెంకటరామిరెడ్డిని గెలిపించుకుంటే నగరం మరింత అభివృద్ధిచెందుతుందని ఆయన పేర్కొన్నారు. మహ్మద్ ఇక్బాల్‌కు ముఖ్యమంత్రి జగన్ రాజకీయ ప్రాధాన్యత కల్పించి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని, ఓడిపోయినప్పటికీ ఎమ్మెల్సీని చేసి కాల పరిమితి ముగిసిన కొనసాగించి రాజకీయ గుర్తింపును ఇచ్చార న్నారు. గతంలో ముస్లిం ద్రోహి చంద్రబాబు అన్న ఇక్బాల్‌కు నేడు చంద్ర బాబు ఎలా ముద్దయ్యారని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌ని మరోమారు సీఎంగా చేసుకుందామని అన్ని వర్గాల ప్రజలు ఫ్యాన్‌గు ర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ఎంపిలను గెలిపిచాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ విభాగం జిల్లా కార్యదర్శి షేక్ ఖాజా, నాయకులు చంద్ర, దాదు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికలప్రచారం నిర్వహిస్తున్న నగర మేయర్‌మహ్మద్ వసీం

# టిడిపికి రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లులాంటివి

పుట్టపర్తి రూరల్ మే 09 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీకి రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ల లాంటివని పుట్టపర్తి నియోజకవర్గ టిడిని ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూ రరెడ్డి పల్లె వెంకటకృష్ణకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు.గురువారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మణపల్లి తాంతాలో పల్లె సింధూరరెడ్డి,పుట్టపర్తి రూరల్ గ్రామాలైన రాచువారిపల్లి,కప్పలబండ,పంచాయితీ పరిధిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా యువనాయకుడు పల్లె కిషోర్‌రెడ్డికి గ్రామస్తులు పూల వర్షం కురిపించి,బాణాసంచా కాలుస్తూ అపూర్వ స్వాగతం పలికారు,ఈ సందర్భంగా పల్లె సింధూర, కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లి వైసిపి ప్రభుత్వం వస్తే ప్రజా దోపిడి తప్పదని ఆయన ప్రజలను హెచ్చరించారు.

రాష్ట్రంలో ప్రజలకు అభివృద్ధి ,ఊచపి వైసిపిని చిత్తుచిత్తుగా ఒడించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.ప్ర జాలకు అభివృద్ధి చేసే టిడిపి సైకిల్ గుర్తుకు ఓటు వేసి నియో జకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డిని,పార్లమెంటు అభ్యర్థి బికె పార్ధసా రధిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. చంద్రన్న ముఖ్య మంత్రి అయితేనే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలు ఉపాధి లభిస్తాయని తెలిపారు. పుట్టపర్తి నియోజ కవర్గంలో అవినీతి పాలన రాజ్యమేలుతోందని వాటికి చరమ గీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు.గత టిడిపి హాయాంలో మాజి మంత్రి పల్లె రఘు నాథ్‌రెడ్డి చేసిన అభివృద్ధి తప్పితే,ప్రస్తుత వైసిపి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమ న్నారు. శ్రీధర్‌రెడ్డి వల్ల పుట్టపర్తి నియోజక వర్గంలో కొత్తగా వసూళ్ళ సంస్కృతి వచ్చిందని గుర్తుచే శారు.ఇలాంటి సంస్కృతి పోవాలంటే టిడిపి అధికారంలోకి రావాలని మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థి ంచారు.ఈ కార్యక్రమంలో టిడిపి. జనసేన, బిజెపి నాయ కులు,కార్య కర్తలు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న పల్లె సింధూరరెడ్డి,కృష్ణకిషోర్‌రెడ్డి

# ఎన్నికల ప్రక్రియ పకడ్బంధీగా అమలు చేయాలి

## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా వీడియోకాన్ఫరెన్స్

అనంతపురం కలెక్టరేట్, మే 9 ప్రభాతవార్త

ఏపి సచివాలయం కాన్ఫరెన్స్ హాల్ నుండి గురువారం 13న రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు 72 గంటల ముందు చేయాల్సిన ఏర్పాట్లు, బందోబస్తు విస్తరణ ప్రణాళిక అమ లు అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు, ఐజిలు, డిఐజిలు, సిపిలు, ఎస్పిలతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి హాల్ నుండి వీడియోకాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్, అనంతపురం రేంజి డిఐజి డాక్టర్ షేముషిబాజ్పాయి, జిల్లా ఎస్పి అమిత్‌బర్దర్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల నియంత్రణపై అధికారులందరూ అప్రమత్తంగా వుండాలని ఎన్నికల కమీషన్ ఆదేశాలు ఇచ్చారు. ప్రశాంత వాతావరణంలో ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా చక్కటి వాతావరణంలో ఏర్పాట్లలో జిల్లా అధికారులు వుం డాల న్నారు. ఈ వీడియో కాన్ఫ రెన్స్‌లో డిఆర్ఒ జి. రామకృష్ణారెడ్డి, నోడల్ అధికా రులు వెంకటేశ్వర్లు, ఖుష్బూ కొఠారి, రఘునాథరెడ్డి, వరలక్ష్మి, మధుసూదన్, వీర్రాజు, రసూల్, నరసిం హారావు, బసవ రాజు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికు మార్, ఎన్ఐసి డిఐఒ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, తదితరులు

# అందరికీ అందుబాటులో అనంత వెంకటరామిరెడ్డి

**మొదటిపేజి తరువాయి...** శ్రీకంఠం సర్కిల్ గుత్తిరోడ్డు, ఎన్టీఆర్ మార్గ్, రామ్‌నగర్ 80 అడుగుల రోడ్డు, సూర్యనగర్ ప్రధాన రహదారుల నిర్మాణం తదితర వాటిని చేపట్టి రహదారుల అభివృద్ధికి కృషి చేశారు. గడపగడపకు ప్రభుత్వం కార్యక్రం కింద మంజూరైన నిధులతో అనంతపురం నగరంలోని 85 సచివాలయాల పరిధిలో రోడ్లు, డ్రైనేజీలు చేపట్టారు. అనంతపురం నగరానికి శివారులో ఉన్న రుద్రంపేట, ఎ.నారాయణపురం, రాజీవ్ కాలనీ, అనంతపురం రూరల్‌పంచాయి తీల్లో కూడా కోట్లాది రూపాయల ఖర్చుతో రోడ్లు, డ్రైనేజీలు, బ్రిడ్జిల తదితర నిర్మాణాలు చేపట్టి అనంత వెంకటరామిరెడ్డి తనదైన ముద్ర వేసుకున్నారు. ఈ విధంగా చేసిన అభివృద్ధి కార్యక్రమాల వల్ల ఓటర్లు తనకు అనుకూలంగా తీర్పు ఇస్తారని అనంత వెంకటరామిరెడ్డి ఆశిస్తున్నారు. ఇటీవల కాలంలో అనంతపురం నగరంలో వైసీపీ నాయకుడు గుజ్జల నగేష్‌పై టిడిపి వర్గీయులు హత్య యత్నానికి పాల్పడ్డారు. నగేష్ దాడి సంఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయింది. ప్రశాంతంగా ఉన్న నగరంలో హింస చోటు చేసుకోవడంతో నగర వాసుల్లో ఆందోళన వ్యక్తం అయింది. ఎన్నికల పోలింగ్ దగ్గర పడుతున్న సమయంలో ఈ సంఘటన చోటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. అనంతపురం అర్బస్థానానికి 15 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వైసీపీ అభ్యర్థిగా అనంత వెంకటరామిరెడ్డి, టిడిపి అబ్యర్థిగా దగ్గుపాటి ప్రసాద్, బహుజన సమాజ్ వాది పార్టీ అభ్యర్థిగా కె.నాగరాజు పోటీలో ఉన్నారు. సీపీఐ తరుపున జాఫర్, జైభారత్ నేషనల్‌పార్టీ అభ్యర్థిగా ఆకుల రవీంద్ర, ఎస్‌యుసిఐ అభ్యర్థిగారాఘవేంద్ర తదితరులు పోటీలో ఉన్నారు. టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్, సిపిఐ అభ్యర్థి జాఫర్ తరుపున ఆయా పార్టీల కార్యకర్తలు ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు, టిడిపి మేనిఫెస్టో ద్వారా ప్రవేశపెట్టిన సూపర్ 6 పథకాలు, ఉద్యోగులు తమకు అండగా నిలబడుతారని టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ఆశిస్తున్నారు. వైసీపీ, టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నేతలను తనదైన శైలిలో సిపిఐ అభ్యర్థి జాఫర్ విమర్శిస్తూ ప్రజల ముందుకు వెళ్తున్నారు. జాఫర్‌కు మద్దతుగా కమ్యునిస్టులు కూడా జోరుగా ప్రచారం చేస్తున్నారు.

# ధర్మవరంలో బిజెపి అభ్యర్థి సత్యకుమార్‌కు ఎదురుగాలి

**మొదటిపేజి తరువాయి...** కోసం బిజెపి తరుపున గోనుగుంట్ల సూర్యనారాయణ, టిడిపి తరుపున పరిటాల శ్రీరామ్‌లు గట్టిగా ప్రయత్నం చేసినప్పటికీ ఊహించని విధంగా సత్యకుమార్‌కు బిజెపి టికెట్ లభించింది. దీంతో సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డిపై పలు ఆరోపణలు చేస్తూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చిన గోనుగుంట్లసూర్యనారాయణ వర్గం ప్రస్తుతం తీవ్ర అసంతృప్తితో ఉంది. సూర్యనారాయణ మద్దతు దారులు తటస్తంగా ఉండిపోయినట్లు తెలుస్తోంది. ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, ప్రత్యేకంగా సత్యకుమార్‌కు మద్దతు ప్రకటించి అప్పుడప్పుడు ప్రచారానికి కూడా వచ్చారు. రాప్తాడు స్థానంలో టిడిపి, వైసీపీ అభ్యర్థుల మధ్య నువ్వా నేనా అన్న రీతిలో గట్టి పోటీ ఉండటం, రాప్తాడు ఎన్నిక రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకం కావడంతో యువనాయకుడు పరిటాల శ్రీరామ్ రాప్తాడుపై ఎక్కువ దృష్టి పెట్టాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ధర్మవరం బిజెపి అభ్యర్థి సత్యకుమార్‌ఎన్నికల ప్రచారానికి పొద్దుటూరు, ఆధోని, హైదరాబాద్, నార్త్ ఇండియా నుంచి కూడా బిజెపి క్యాడర్ వచ్చి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. సత్యకుమార్ ప్రచారంలో ప్రచారంలో కొత్తవరే ఎక్కువగా ఉండటం, స్థానికులు ఎక్కువగా లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో సత్యకుమార్ తాను బిసి అని చె ప్పుకుంటున్నారని, అయితే అతను బిసి కాదు ఓసి అంటూ సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి విలేకరుల సమావేశం పెట్టి పలు పత్రాలను బయటపెట్టడం చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో తాజాగా, భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు భావమరిది భాస్కర్‌నాయుడు, అనంతపురం, ధర్మవరంలలో విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి సత్యకుమార్‌పై పలు ఆరోపనలు సంధించడం చర్చనీయాంశంగా మారింది. సత్యకుమార్ తీరు నచ్చకే వెంకయ్యనాయుడు ఎప్పుడో దూరం పెట్టినప్పటికే వెంకయ్యనాయుడు పేరు వాడుకుంటు న్నాడని, సత్యకుమార్‌పై ఆరోపణలు సంధించారు. దీనిపై సత్యకుమార్‌కూడా కౌంటర్ ఇస్తూ వెంకయ్యనాయుడుతో తమకు మంచి సంబంధాలు ఉన్నాయని, భాస్కర్‌నాయుడు చేసిన ఆరోపణల్లో నిజం లేదని చెప్పినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో పొద్దుటూరు ప్రాంతానికి చెందిన సత్యకుమార్ ధర్మవరంలో పోటీ చేయడంపై ఆయన నాన్ లోకల్ అంటూ ప్రత్యర్థులు ప్రచారం చేస్తున్నారు. ఏది ఏమైనా దేశంలోనే పట్టు చీరలకు ఎంతో గుర్తింపు ఉన్న ధర్మవరం శాసనసభ స్థానంలో వైసీపీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నుంచి బిజెపి అభ్యర్థి సత్యకుమార్ గట్టి పోటీ ఎదుర్కొం టున్నారు. ఓటరు దేవుళ్లు ఎలాంటి తీర్పు ఇస్తారో.. వేచిచూడాల్సిందే.. !

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగింపు-లేకపోతే ముగింపే

**మొదటిపేజి తరువాయి...** జైజగన్ అంటూ పార్టీ పతాకాలు పట్టుకుని కార్యకర్తలు, జనం నీరాజం పట్టారు. అనంతరం బసుపై ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక నుండి అయన ప్రసంగిస్తూ 59 నెలల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని, 99శాతం మ్యానిఫెస్టో హామీలను నెరవేర్చామని, 2.31 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని, అక్క,చెల్లెమ్మలకు నేరుగా రూ. 2.70లక్షల కోట్ల సంక్షేమ పథకాలను బటన్ నొక్కి నేరుగా ఖాతాల్లోకి జమచేసి, వారి జీవితాలకు ఆర్థిక స్వాలంభన కల్పించామన్నారు. విశ్వసనీయతకు అర్థం చెప్పింది మీ బిడ్డేనని అన్నారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చామని,విద్యకు పెద్దపీట వేసి ఇంగ్లీషు మాద్యమంలో బోధనతో రేపటి పౌరుల భవిష్యత్తుకు బంగారు బాటల వేసామన్నారు. అక్క చెల్లెమ్మల కోసం అసరా,చేయూత, సున్నా వడ్డీ, కాపునేస్తం, ఈబిసి నేస్తం అమలు చేసామని, అక్కచెల్లెమ్మల పేరునే 31లక్షల ఇళ్లపట్టాలు ఇచ్చి, 22 లక్షల ఇళ్ల నిర్మాణాలు కడుతున్నామన్నారు. అవ్వాతాతలకు ఇంటి వద్దకే రూ.3వేల పెన్షన్,సంక్షేమ పథకాలు, పౌరసేవలు అందిస్తున్నామన్నారు.పెట్టుబడి సాయంతో రైతన్నలకు తోడుగా నిలిచామని, పగటిపూటే 9 గంటల ఉచిత విద్యుత్,సకాలంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు,పంట నష్టపోతే వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీలు అందిస్తున్నామన్నారు. పేదవాడి ఆరోగ్యం కోసం పరితపించి ఆరోగ్య సురక్ష పథకాల ద్వారా ఇంటి వద్దకే వైద్యుల సేవలు, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.25లక్షల మేరకు చికిత్సలు అందిస్తున్నామన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసానని చెప్పుకుంటున్న చంద్రబాబు పేరు చెబితే ఒక్క పథకమైనా గుర్తుకు వస్తుందా అంటూ ఎద్దేవా చేశారు.2014లో విభజన రాష్ట్రంలో అనుభవజ్ఞుడని అధికారమిస్తే 600 హామీలతో మ్యానిఫెస్టో ప్రకటించి ఒక్కటైనా అమలు చేసారా అంటూ నిలదీశారు. రైతులు ఎంతో నమ్మకంతో రుణమాఫీ చేస్తానంటే నమ్మితే చేశాడా అంటూ నిలదీశారు. పొదుపు సంఘాల రుణమాఫీ కూడా చేయలేక అడపడచులను మోసం చేశారన్నారు. అడబిడ్డ పుడితే రూ.25వేలు డిపాజిట్లు, ఇంటింటికీ జాబు, లేకుంటే నిరుద్యోగభృతి, పేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చాడా అంటూ నిలదీశారు. కొత్త మోసాలతో సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ అచరణ యోగ్యంకాని మ్యానిఫెస్టోతో ప్రజలను అధికారం కోసం మోసం చేసేందుకు కూటమి కట్టి కుట్ర చేస్తున్నాడన్నారు. బాబు జీవితమంతా కుట్రలు, మోసాలు, దోచుకోవడం, దాచుకోవడమేనని,చంద్రబాబు దగ్గర దొంగ డబ్బు దండిగా ఉందని, ఎన్నికల్లో ఓట్ల కోసం డబ్బులిస్తే వద్దనకుండా తీసుకో వాలని, అయితే ఓటేసే ముందు మీకు ఎవరివల్ల మంచి జరిగిందో భార్య, బిడ్డలతో చర్చించి మీకు మీ బిడ్డ మంచి చేసి ఉంటే ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. జగనన్న ఇంతకాలం పేదల కోసం అమలు చేసిన నవరత్నాల పథకాలు, గ్రామ సచివాలయ వాలంటరీ సేవలు కొనసాగాలంటే పేదవాడి భవిష్యత్తు కోసం పోలింగ్ కేంద్రంలో ఫ్యాను గుర్తుపై రెండు భటన్లు నొక్కాలని సూచించారు. కళ్యాణదుర్గం అభ్యర్థిగా విజ్ఞానంతుడు, మంచివాడు, బిసి వర్గానికి చెందిన తలారి రంగయ్యను, అనంతపురం ఎంపి అభ్యర్థి శంకర్‌నారాయణలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.రాష్ట్రంలో కూడా 175కు 175, ఎంపిలు 25కు 25 స్థానాఉ గెలవాల్సిందేనని హర్షధ్వనాల మధ్య ప్రకటించారు.ఈ కార ్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు బోయ తిప్పేస్వామి, ఎల్.ఎం.మోహన్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్‌రెడ్డి ప్రసంగం అంతా పాడిందే పాటలాగా ఉంది

**మొదటిపేజి తరువాయి...** పార్టీకి చెందిన నాయకుడు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి బిటిపిని నిలిపివేయాలని ముఖ్యమంత్రికి లేఖ ఇచ్చారని అ లేఖ ప్రతులను మీడియా ముందు ప్రదర్శించారు. కాలువ నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు పరిహారం ఇవ్వకుండా తీవ్ర జాప్యం చేసారన్నారు. కళ్యాణదుర్గం-రాయదుర్గం ప్రాంతాలలో పర్యటించినపుడు ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి బిటిపిపై ఇచ్చిన హామీల వీడియోలను ప్రదర్శించారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే 114 చెరువుల ప్రాజెక్టును రెండేళ్లలోనే పూర్తీ చేసి తీరుతామన్నారు.

కళ్యాణదుర్గంలో అనేక సమస్యలు, వెనుకు బాటు పరిస్థితులు ఉన్నాయని, ఈ నియోజకవర్గ అభివృద్ధికి 12 అంశాలతో సొంత అజెండాను రూపొందించుకుని కృషి చేస్తామన్నారు. జగన్ ఎన్నికల ప్రచారం ప్లాప్ అయిందని, విది నిర్వహణలో ఉన్న ఈనాడు విలేఖరిపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్, మోరేపల్లి మల్లికార్జున పాల్గొన్నారు.

**వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేయకపోవడం దురదృష్టకరం** :-కళ్యాణదుర్గం ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభ్యర్థి తలారి రంగయ్యతో కలసి వాల్మీకి సర్కిల్ మీదుగానే బస్సుయాత్రలో వెళుతున్నా, వాల్మీకి విగ్రహానికి పూలమాల వేయకుండా వెళ్లడం వాల్మీకులను అవమానించినట్లేనని వాల్మీకి నాయకుడు వై.పి రమేష్ అభ్యంతరాన్ని వ్యక్తం చేసారు.

# పోలింగ్‌కు 72 గంటలు అత్యంత కీలకమైనది

**మొదటిపేజి తరువాయి...** చేస్తున్నామని, పోలింగ్ కేంద్రంలోపల బయట వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నామని తెలిపారు. ఎవరైనా ఎటువంటి గొడవలు చేసినా పది నిమిషాల్లోపే ఆ ప్రాంతానికి చేరుకుంటామని, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్సైజ్‌కు సంబంధించి డ్రైడే ఇప్పటికే ప్రకటించామని, పోల్ డే మరియు కౌంటింగ్ డేలను డ్రైడేగా ప్రకటించడం జరిగిందన్నారు. పోలింగ్‌కు 48 గంటలు డ్రైడే వుంటుందన్నారు. ఎటువంటి ఆయుధాలు, గన్నులతో పోలింగ్ కేంద్రాల వద్ద తిరగడానికి వీలులేదన్నారు. పోలింగ్ జరుగుతున్న 200మీటర్ల వరకు ఎటువంటి యాక్టివిటీ చేయరాదని, పోలింగ్ కేంద్రానికి రెండు వందల మీటర్ల దూరం బయలనే రాజకీయ పార్టీలు ఎలక్షన్ బూత్ పెట్టుకోవచ్చన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పి, ఎలక్షన్ సంబంధిత అధికారులు, అబ్జర్వర్లు, ఎలక్షన్ రిలేటెడ్ పోలీసు అధికారులు తప్పా పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల లోపల ఎవరూ ఫోన్ తీసుకరావడానికి వీలు లేదన్నారు. మీడియాకు సంబంధించి 254 మందికి ఎన్నికల కమీషన్ ఆథరైజేషన్ లెటర్లు ఇవ్వడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రంలోకి వెళ్లవచ్చు, అక్కడ జరుగుతున్న ప్రక్రియను చూడవచ్చని బూతులోపల ఫోటోలు, వీడియో చేయడానికి వీలులేదన్నారు. ఓటర్లకు ఒక పార్టీకి చెందిన సపోర్టర్లు వారి ప్రాంతం నుండి ట్యాక్సీ, బస్సు, లారీ వంటి వి ఏర్పాటు చేయడానికి వీలులేదన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సంబంధిత పిహెచ్‌సికి యాడ్ చేశామని, అన్ని చోట్ల ఫస్ట్ ఎయిడ్‌బాక్స్, ఐసిడిఎస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలింగ్‌రోజు ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఓటర్లు ప్రభుత్వం జారీ చేసిన ఆధార్‌కార్డు, ఓటర్ కార్డు, తదితర గుర్తింపు కార్డులను చూపించి ఓటు వేయవచ్చున్నారు. అనంతపురం నగరంలోని జెఎన్‌టియులో ఎన్నికల కమీషన్ నిబంధన మేరకు స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 12న నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 13 పోలింగ్ రోజు ఐదు మంది కన్నా గుమికూడదన్నారు. పోల్డ్ ఈవిఎంలు జెఎన్‌టియుకు వచ్చిన తరువాత అభ్యర్థులు వారు నియమించిన ఏజెంట్లకు ఐడి కార్డులు ఇవ్వడం జరిగిందని వారిని మాత్రమే లోనికి పంపించడం జరుగుతుంద న్నారు. జెఎన్‌టియులో 144 సెక్షన్ అమలు జరుగుతోందన్నారు. జిల్లాలో వ్యయ పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించామని వాహనాల తనిఖీ మరింత పెంచామని బ్రహ్మ సముద్రం వద్ద 20 లక్షల రూపాయల నగదును బుధవారం సీజ్ చేయడం జరిగింద న్నారు. కర్ణాటక నుండి వస్తున్న 452 లీటర్ల మద్యాన్ని సీజ్ చేయ డం జరిగిందన్నారు. ఎన్నికల ఏర్పాట్లపై శుక్రవారం జిల్లా ఎస్‌పి, పోలీసు అధికారులు, ఎన్నికల అబ్జర్వర్ల ఆధ్వర్యంలో డిటెయిల్ యాక్షన్ ప్లాన్ అమ లు చేస్తున్నామన్నారు. అనంతరం జిల్లా ఎస్‌పి అమిత్‌బర్దర్ మాట్లాడుతూ ఎన్నికలను స్వేచ్ఛగా, ప్రశాంతంగా నిర్వహిం చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా స్వీప్ యాక్టివిటీల్లో భాగంగా ఎలక్షన్ మస్కట్‌లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. పోలింగ్ రోజు ఓటర్లు అందరూ తరలివచ్చి ఓటు వేయాలని తెలియచేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్, నోడల్ అధికారులు లలితాబాయి, రఘునాథరెడ్డి, బసవరాజు, సెబ్ అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ మంగు శ్రీరామ్, విజిలెన్స్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ బాలకృష్ణ, ఎన్నికల సూపరింటెండెంట్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పర్యటన నేపథ్యంలో ఆయనను కలిసిన వైకాపా నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు













# వైసిపితోనే పథకాల కొనసాగింపు

## -టిడిపికి ఓటు వేసి మోసపోవద్దు

హిందూపురం, మే 9 ప్రభాతవార్త


అభివాదం చేస్తున్న దీపిక, శాంతమ్మ

పథకాల అమలులో ప్రజల్లో నమ్మకం కలిగిన నేత జగన్‌కు ఓటు వేస్తే కొనసాగుతాయని, పొరపాటుగా టిడిపికి ఓటు వేస్తే మోసానికి గురవుతారని వైసిపి అభ్యర్థులు దీపిక, శాంతమ్మలు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని వివిధ వార్డుల్లో వైసిపి భారీ రోడ్‌షో నిర్వహించారు. స్థానిక త్యాగరాజనగర్ సర్కిల్‌లో ముస్లిం మైనార్టీలు పెద్దసంఖ్యలో తరలివచ్చి బాణసంచా


ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

పేల్చుతూ ర్యాలీలో కొనసాగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో 99 శాతం అమలు చేసిన జగన్‌ను మళ్లీ సిఎం చేయాలని పిలుపునిచ్చారు. స్థానికంగా అందుబాటులో వుండని బాలకృష్ణకు ఓటు వేస్తే ఫలితం లేదని వైసిపి ఆశీర్వదించాలని కోరారు. మేనిఫెస్టోలో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేరలేదని ఉదాహరణలతో వారు వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు నవీన్, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, మార్కెట్‌యార్డు ఆర్‌కె ఖలీల్, పట్టణ అధ్యక్షులు మన్సూర్‌ఖాన్, ఆయా ప్రాంత మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# 802 టెట్రా ప్యాకెట్లు, మోటర్‌సైకిల్ స్వాధీనం

## -ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

లేపాక్షి, మే 9 ప్రభాతవార్త


స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న ఎస్‌ఐ గోపి

మండలంలోని కంచిసముద్రం సరిహద్దు వద్ద కల్లూరు గ్రామానికి చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి కర్ణాటక నుండి అక్రమంగా తరలిస్తున్న 576 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ గోపి తెలిపారు. అదేవిధంగా కుర్లపల్లి గ్రామంలో ఎఫ్‌ఎస్‌టి టీం వారు దాడులు నిర్వహించి కుర్లపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 226 టెట్రా మద్యం ప్యాకెట్లతో పాటు ఒక మోటర్‌సైకిల్ స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

# రమేష్‌కు అమిలినేని సురేంద్ర బాబు పరామర్శ

కళ్యాణదుర్గం టౌన్, మే 09 ప్రభాతవార్త


రమేష్‌ను పరామిర్శస్తున్న అమిలినేని సురేంద్రబాబు

ప్రముఖ దినపత్రిక విలేకరిపై దాడి జరిగిన విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రమేష్‌ను పరామర్శించారు. ఇది స్వేచ్ఛపై వైసీపీ నాయకుల దాడి అని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఆయనను పరామర్శించి ధైర్యంగా ఉండాలని నచ్చజెప్పారు.

# దాడి చేసిన రౌడీ మూకల్ని వెంటనే అరెస్టు చేయాలి

## - టిడిపి అధికార ప్రతినిధి ఉన్నం మారుతి చౌదరి

కళ్యాణదుర్గం టౌన్, మే 09 ప్రభాతవార్త


పరామర్శిస్తున్న మారుతి చౌదరి

పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో ప్రముఖ పత్రికా విలేకరి రమేష్ పై దాడి విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఉన్నం మారుతి చౌదరి పరామర్శించారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో వైసీపీ బస్సు యాత్ర సభలో వైసిపి మూకలు విలేకర్లపై దాడులు చేయడం బాధాకరమన్నారు. సాక్షాత్తు సీఎం సమక్షంలోనే ఫోటో కవరేజ్ చేయడానికి వెళ్లినరమేష్‌పై దాడి చేయడం అంటే రాష్ట్ర శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చున్నారు. వెంటనే దాడికి కారణమైన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోండి

పుట్టపర్తి రూరల్ మే 09 ప్రభాతవార్త


గ్రామల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న సాయుధ బలగాలు

ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఎవరు ఎలాంటి భయాలకు లోను కాకుండా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని పుట్టపర్తి రూరల్ ఎస్సై కృష్ణమూర్తి ప్రజలకు సూచించారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు పుట్టపర్తి మండల పరిధిలోని పలు గ్రామల్లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్‌ను నర్విహించారు. పుట్టపర్తి మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాల్లో నాగాలాండ్ కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌ను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి రూరల్ ఎస్సై కృష్ణమూర్తి ఏఎస్సై సురేష్‌బాబు ఆధ్వర్యంలో దీనిని నిర్వహించారు. ఇందులో భాగంగా పెడబల్లి, నిడిమామిడి, కొట్లపల్లి, ఇరగరాజులపల్లి, సమస్యాత్మక గ్రామల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతరం ప్రశాంతగా ఎన్నికలు నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

# పల్లె సమక్షంలో భారీగా టిడిపిలోకి చేరికలు

పుట్టపర్తి రూరల్ మే 09 ప్రభాతవార్త


కౌన్సిలర్ సాయిలీలాకు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పల్లె

మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి సమక్షంలో పలువురు వైసిపి నుండి టిడిపిలోకి చేరారు. గురువారం టిడిపి కార్యలయంలో మున్సిపాలిటి 3వ వార్డు కౌన్సిలర్ సాయిలీల ఆమె భర్త కొళ్ళ రమణ వైసిపిని వీడి మాజి మంత్రి పల్లె సమక్షంలో టిడిపిలోకి చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము మొదటి నుండి టిడిపిలోనే కొనసాగామని కొన్ని అనివార్యకారణాల వల్ల గతంలో వైసిపిలోకి వెళ్లామని తెలిపారు. వైసిపిలో ఏ మాత్రం ఆధరణ లేదని అభివృద్ది టిడిపితోనే సాధ్యమని తిరిగి టిడిపిలోకి రావడం అనందంగా ఉందన్నారు. అలాగే టిడిపి కొత్తచెరువు మండలాలకు చెందిన వైసిపి నాయకులు 50 కుటుంబాలు టిడిపిలోకి చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కన్వీనర్ రామాంజినేయులు, మాజి పుడా చైర్మెన్ సుధాకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల అభివృద్ది టిడిపి తేనే సాధ్యం

## - దండోరా ఎమ్మార్పిఎస్ జాతీయ అధ్యక్షుడు ఆర్జే ప్రకాష్ మాదిగ

పుట్టపర్తి టౌన్ మే 09 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న ప్రకాష్ మాదిగ

మాదిగ, మాదిగ ఉపకులాలు అభివృద్ది చేందాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని దండోరా ఎంమ్మార్పిఎస్ జాతీయ అధ్యక్షుడు ఆర్జే ప్రకాష్ మాదిగ పేర్కొన్నారు. గురువారం ఆయన పుట్టపర్తిలో కూటమి అభ్యర్ది పల్లె సింధూరరెడ్డి రోడ్‌షోలో పాల్గొని ఆమెకు మద్దతు తెలిపారు. ఆ సందర్భంగా ఆయన పట్టణంలోని సాయి ఆరామంలో విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 29 శాసనసభ ఎస్సి రిజర్వేషన్ స్థానాలు ఉండగా అందులో కేవలం 10 సీట్లు మాత్రమే మాదిగలకు కేటాయిండం దారుణంమన్నారు. ఎస్సి రీజర్వేషన్లు మాల మాదిగ రెల్లి కులాలు ఉండగా మాల సామాజిక వర్గానికి అధిక సీట్లు కేటాయించి సవతి ప్రేమ చూపుతోందని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాలు మాదిగలకు కేటాయించి తమకు న్యాయం చేసిందని అందుకే తమ సంపూర్ణ మద్దతు తెలుగుదేశం పార్టీకి తెలుపుతున్నామన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో తిరుగుతూ టిడిపి మరియు జనసేన, బిజెపి కూటమి అభ్యర్దులకు తమ మద్దతు తెలుపుతూ ఎస్సి సామాజికవర్గాన్ని బలోపేతం చేస్తు టిడిపికే గంప గుత్తుగా ఓట్లువేసి అఖండమెజారిటితో గెలిపించాలనికోరారు. ఎన్నోఏళ్ళుగా అమలులో ఉన్న భారతరాజ్యాంగకర్త అంబేత్కర్ విదేశివిద్యాపథకం పేరును వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చినతర్వాత జగనన్న వదేశివిద్యాగా మార్చడం దురదృష్ట కరమన్నారు. గతంలో అనేక పార్టీలు అధికారంలోకి వచ్చిన ఏ పార్టీలు ఈ పథకం పేరు మార్చిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో దండోరా ఎమ్మార్పియస్ రాయలసీమ అధికార ప్రతినిధి అక్కులప్ప, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు జిసి గంగాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# మాత శిశు మరణాలు సంభవించకుండా చర్యలు చేపట్టండి

## -డిస్ట్రిక్ట్ ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ పి.యుగంధర్

## -ఉరవకొండలో సీహెచ్‌సీలో పీపీ యూనిట్ తనిఖీ

ఉరవకొండ, మే 9 ప్రభాతవార్త


సిబ్బందితో మాట్లాడుతున్న డిస్ట్రిక్ట్ ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ పి.యుగంధర్

మాత శిశు మరణా లు సంభవించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని డిస్ట్రిక్ట్ ఇమ్యూనైజేషన్ అధికారి (జిల్లా వ్యాధి నివారణ కార్యక్రమం అధికారి) డాక్టర్ పి.యుగంధర్ సూచించారు. గురువా రం ఆయన ఉరవకొండ పట్టణంలో 50 పడకల ప్రభుత్వ కమ్యూ ్యనిటీ ఆసుపత్రిలోని పీపీ యూనిట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాత శిశు సంరక్షణకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, ఆరోగ్య కార్యకర్తలు, పర్యవేక్షకులు, ఆశ కార్యకర్తలు ప్రజలకు ఏవిధమైన మాతా శిశు సంరక్షణ సేవలు అందిస్తున్నారని వారి పనితీరుకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.యుగంధర్ మాట్లాడుతూ పిల్లలకు అన్నిరకాలైన వ్యాధి నిరోధక టీకాలు వేయాలని ఆదేశించారు. 100శాతం వ్యాధి నిరోధన టీకాలను అర్హులైన పిల్లలకు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీపీ యూనిట్ వైద్యాధికారులు డాక్టర్ వినీత, డాక్టర్ సాహిత, పాల్తూరు పీహెచ్‌సీ యంఓ డాక్టర్ బి.అరుణకుమారి, జిల్లా కార్యాలయం నుంచి డీపీహెచ్‌ఎన్‌ఓ ఇంచార్జ్ యం.హేమలత, ఎంపీహెచ్‌ఈఓ కె.లక్ష్మన్న, హెల్త్ ఎడ్యుకేటర్ సి.సుబ్రమణ్యం, ఎంపీహెచ్‌ఈఓలు సి.శ్రీరాములు, యం.త్యాగరాజు, ఎంపీహెచ్‌ఎస్ (ఎస్) యశోద, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 24వ వార్షికోత్సవానికి ముస్తాబైన సాక్షి గణపతి ఆలయం

## -నేడు విశేష పూజలు, వెండి వినాయకుడికి పాలాభిషేకాలు

ఉరవకొండ, మే 9 ప్రభాతవార్త



పట్టణంలోని మల్లేశ్వరస్వామి ఆలయం ఆవరణంలో నైరుతి భాగంలో వెలసిన సాక్షి గణపతి ఆలయం 24వ వార్షికోత్సవానికి ముస్తాబైంది. ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందర్భంగా ముస్తాబు చేశారు. స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం వైశాఖ శుద్ధ తదియ శుక్రవారం ఉదయం గణపతి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, విశేష పూజలు, అలంకరణ తదితర పూజలు కొనసాగనున్నాయి. అనంతరం లంబోధరుడి వెండి ప్రతిమకు పాలతో భక్తులు స్వయంగా అభిషేకం చేసే అవకాశాన్ని ఆలయ కమిటీ కల్పించింది. మధ్యాన్నం 12 గంటలకు నారాయణ సేవ (అన్నదాన కార్యక్రమం) జరుగనుంది. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి వార్షికోత్సవ పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆలయ కమిటీ పిలుపునిచ్చింది.

# జగన్ ప్రభుత్వంలో మహిళా సాధికారతకు పెద్దపీట

## - ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, మే 9 ప్రభాతవార్త


రోడ్ షోలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

వైఎస్సార్‌సీపీ ప్రభు త్వంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మహిళా సాధికారతకు పెద్దపీట వేశారని వైఎస్సార్‌సీపీ ఉరవ కొండ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి అన్నా రు. గురువారం ఆయన ఉరవకొండ మండలం లత్ వరం, లత్తవరం తండా గ్రామాల్లో ఆయన రోడ్ షోలు, ఇంటింటి ప్రచారం నిర్వహించగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానుల నుండి అపూర్వ స్వాగతం లభించింది. రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి సీయం జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన చర్యలతో రాష్ట్రంలో వారి ఆత్మగౌరవం పెరిగిందన్నారు. డ్వా క్రా రుణమాఫీ చేస్తానని మాటిచ్చి చంద్రబాబు మోసంచేసి ఎగొట్టిన 25వేల కోట్ల రూపాయలను జగన్ చెల్లించాడని వెల్లడించారు. మరోవైపు లత్తవరం నుంచి లత్తవరం తండా, షేక్షానుపల్లి చెరువులకు మేము నీరిస్తామంటే పయ్యావుల కేశవ్ అడ్డుకున్నాడని విమర్శించారు. రైతుల మధ్య చిచ్చుపెట్టి అప్పటికే తవ్విన కాలువను పూడ్చి వేయించాడని ఆరోపించారు. ఎన్నికల అనంతరం పరిహారం రైతుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. మీ కుటుంబానికి మేలు జరిగివుంటే వైఎస్సార్‌సీపీకు ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ ఒక్కరేనన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా శంకర్‌నారాయణ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లత్తవరం, లత్తవరం తండాల సర్పంచులు పాలడుగు వంశీకృష్ణ, అన్నపూర్ణమ్మ, ఎంపీపీ యం.నరసింహులు, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కె.గోవిందు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉరవకొండ ప్రాంతంలో కురిసిన భారీ వర్షం..!


వర్షం కురుస్తున్నప్పటి దృశ్యం

ఉరవకొండ, మే 9 ప్రభాతవార్త

ఉరవకొండ ప్రాం తంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సాయంత్రం 5 గంటల నుండి మోదలు 6 గంటల వరకు దాదా పు గంటపాటు ఉరు ములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో దాదాపు రెండు నెలలుగా భరించలేని ఎండ వేడిమి, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. భారీ వర్షానికి లోతట్టు కాలనీల్లో రోడ్లపైకి, సందుల్లో నీరు చేరింది. ఈసారి ఖరీఫ్ ప్రారంభంలో వర్షాలు కురిస్తే సరైన సమయంలో పంటలు పెట్టుకోవడానికి వీలు ఉంటుందని రైతులు చెబుతున్నారు.

# ప్రభుత్వ ఐటీఐలో మొదటి విడత కౌన్సిలింగ్‌కై జూన్ 10లోగా దరఖాస్తు చేసుకోవాలి

## -ఉరవకొండ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎల్.నాగరాజు

ఉరవకొండ, మే 9 ప్రభాతవార్త

ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ)లో 2024 సంవత్సరానికి సంబంధించి మోదటి విడత కౌన్సిలింగ్‌లో వివిధ ట్రేడ్లలో సీట్ల భర్తీకు ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఐటిఐ.ఎపి.జిఓవి.ఇన్ ద్వారా ఈనెల 9వ తేదీ నుండి జూన్ 10వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని ఉరవకొండ ప్రభుత్వ ఐటీఐకళాశాల ప్రిన్సిపాల్ ఎల్.నాగరాజు తెలిపారు. గురువారం ఆయన స్థానికవిలేఖరులతో మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులు దగ్గరలోవున్న ప్రభుత్వ ఐటీఐలో తమ ఒరిజినల్ సర్టిఫికేట్లను తీసుకెళ్లి జూన్ 10లోగా వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. వెరిఫికేషన్ చేయించుకున్న అభ్యర్థులు మాత్రమే మెరిట్ లిస్టులో ఉంటారన్నారు. అభ్యర్థులు ఒకటి కంటే ఎక్కువ ఐటీఐల్లో, ఒకటి కంటే ఎక్కువ జిల్లాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అన్‌లైన్ దరఖాస్తులు సమర్పించిన అనంతరం ప్రింట్ అవుట్ నిమిత్తం కంప్యూటర్ రిజిస్ట్రేషన్ నంబర్‌తోపాటు అక్నాలిజిమెంట్ రిసిప్ట్ జనరేట్ అవుతుందన్నారు. జనరేట్ అయిన రిసిప్ట్‌ను వెరిఫికేషన్ సమయంలో తీసుకురావాలని సూచించారు. దరఖాస్తుల్లో పొరపాట్లు ఉన్న అభ్యర్థి తమ యొక్క సమాచారం రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ, హాల్ టికెట్ నంబర్‌తో మార్పు (ఎడిట్) చేసుకోవచ్చున్నారు. ఇతర సమాచారం కోసం సెల్ నంబర్లు 99851 46746, 99493 61066కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. నిండు ప్రాణం బలి

## - ఫీజు వేయడానికి స్థంబం ఎక్కి స్థంబంపైనే మృతి

అగళి, మే 09 ప్రభాతవార్త


స్తంభంపైనే మృతి చెందిన వ్యక్తి దృశ్యం

విద్యుత్‌అధికారులు.. ఉద్యోగులనిర్లక్ష్యం కారణంగా నిండుప్రాణం బలైంది. మండల పరిధిలోని ఆలూడి గ్రామంలో ఫీజువేయడానికి విద్యుత్ స్తంభం ఎక్కారు. విద్యుత్ స్తంభం ఎ క్కాలంటే కరెంట్ విరామం (ఎల్‌టి) తీసుకుని విద్యుత్ స్తంభం ఎక్కాలి. అదే విధంగా ఎల్‌టి తీసుకుని విద్యుత్ స్తంభంఎక్కి ఫీజుమారుస్తుండగా ఉన్నఫలంగా ఎల్‌టిని రిటర్న్ తీసుకోమని చెప్పకుండానే ఉన్నఫలంగా వ్యక్తి ఫీజు మారుస్తుండగా విద్యుత్ సరఫరా కావడంతోఓ కంబదపల్లికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తికి విద్యుత్ స్తంభంపైనే మృతి చెందారు. ఇతను లైన్‌మెన్‌కు ప్రైవేట్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. ఫీజు మార్చడానికి వెళ్లి అధికారులు, ఉద్యోగుల నిర్లక్ష్యం కారణంగా ప్యూచర్ లేకుండా అక్కడికక్కడే మృతి చెందారు. ఎల్‌టి తీసుకున్నా.. కరెంటు వదులుతున్నట్లు సమాచారం ఇవ్వకుండానే సరఫరా చేయడంతో శ్రీనివాస్ విద్యుత్ స్తంభంపైనే మృతిచెందారు. గ్రామస్తులు విద్యుత్ అధికారులతో తీవ్ర నిర్లక్ష్యం కారణంగా నిండు ప్రాణం బలైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతునికి వెంటనే 20 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని క ఉటుంబ సభ్యులు, గ్రామస్తులు డిమాండ్ చేశ్వారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా సామాన్య ప్రజపలను బలితీసుకుంటున్నారు. నిర్లక్ష్యంచేసిన అధికారి, ఉద్యోగులపై కఠిన చర్యలు శాఖపరంగా తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పోలింగ్ కంపార్ట్‌మెంట్ సైజు పెంచాల్సి ఉంటుంది

## -ఎన్నికల సామాగ్రి పరిశీలనలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

ఉరవకొండ, మే 9 ప్రభాతవార్త


సిబ్బందికి సూచనలిస్తున్న జేసీ కేతన్‌గార్గ్

పార్లమెంటుకు సంబంధించి రెండు బ్యాలెట్ యూనిట్లు ఉండటంవల్ల పోలింగ్ కంపార్టుమెంట్లు సైజు పెంచవలసి ఉంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్, ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్ సూచించారు. గురువారం జేసీ ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను తనిఖీ చేసిన అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని మెటీరియల్ మేనేజ్‌మెంట్ స్ట్రాంగ్ రూమ్‌ను సందర్శించి ఎన్నికల సమాగ్రిను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలింగ్ స్టేషన్ల వద్ద ఓటర్ల అవగాహన కోసం అతికించాల్సి పోస్టర్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. కాగా స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఫెసిలిటేషన్ సెంటర్‌లో గురువారం 52 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోగా వారి సంఖ్య 2,112కు చేరింది. శుక్రవారం (నేడు) పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకోవడానికి చివరి రోజని జేసీ కేతన్‌గార్గ్ తెలిపారు.

# టెన్త్ పరీక్షల 55.19 శాతం ఉత్తీర్ణత

పావగడ, మే 09 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షల్లో పావగడ తాలూకాలో 55.19 శాతం విద్యార్థులు ఉ త్తీర్ణత సాధించినట్లు బిఈఓ ఇంద్రాణమ్మ తెలిపారు. తాలూకాలో మొత్తం 3055 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 1686 మంది ఉత్తీర్ణులైనారని 1369 మంది ఫెయిల్ అయినట్లు తెలిపారు. ఇందులో గ్రేడ్ ప్రకారం ఏ+51, ఏ153, బి+107, బి412, సి+539, సి235 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.

# మాకు న్యాయంచేయండి

## - అప్పాజీ పల్లి రైతుల ఆవేదన

పావగడ, మే 09 ప్రభాతవార్త


అక్రమంగా మట్టి, ఇసుకను తవ్విన దృశ్యం

నాగలమడక హుబిళి అప్పాజీపల్లి గ్రామ సమీపంలో మైసూర్‌కి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి దాదాపు 600 ఎకరాలలో ఎస్టేట్ నిర్మాణం చేసుకొని మా భూములకు పురాతన కాలం నుంచి ఉన్న దారులను కూడా ఆక్రమించుకొని మూసివేసి మా భూములలోకి దారి లేకుండా చేశారని మా భూములకు దారి వదలమని అడిగితే మాపై దౌర్జన్యం చేసి తప్పుడు కేసులు కూడా బనాయించి మమ్ములను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మాకు న్యాయం చేయాలని అప్పాజీపల్లి రైతు కొండప్ప, మదన్‌రెడ్డి తదితరులు తహశీల్దారుకు మొరపెట్టుకోవడం జరిగింది. నకాశలో ఉండే దారులే కాకుండా ప్రభుత్వ భూమిని కూడా కబ్జా చేశారని ఆరోపించారు. ప్రభుత్వ కాలువలో అక్రమంగా జెసిబి, టిప్పర్, ట్రాక్టర్లతో మట్టిని, ఇసుకను అక్రమంగా తరలించినట్లు తెలిపారు. తహశీల్దార్ సంతోష్‌కుమార్ స్పందించి అక్కడ ఉన్న భూములను సర్వే చేయించి మీ భూములకు దారి కల్పించి మీకు న్యాయం జరిగేలా చూస్తానని ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టిని, ఇసుకను తరలించినట్లు రుజువైతే వారిపై కేసు కూడా నమోదు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి

## -ఉరవకొండ సమస్యాత్మక కాలనీలో కేంద్ర సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్

ఉరవకొండ, మే 9 ప్రభాతవార్త


కేంద్ర సాయుధ బలగాలతో జరిగిన ఫ్లాగ్ మార్చ్

స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తామని ఈనెల 13న జరిగే పోలింగ్ రోజు నిర్భయంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఉరవకొండ యుపీఎస్ సీఐ సురేష్ బాబు విజ్ఞప్తి చేశారు. జిల్లాఎస్పీ అమిత బర్దర్ ఆదేశాలమేరకు గురువారం ఉరవకొండ పట్టణంలోని క్లాక్‌టవర్ మోదలు గుంతకల్లు రోడ్డు, పాతపేట, నెహ్రూ కాలనీ, వడ్డే వీధి, జోగప్పబావి వీధి, లాలుస్వామి గుడి వీధి, జండా కట్ట, కామన్నకట్ట, అంబేద్కర్ నగర్, 10వ వార్డు, ఇందిరానగర్ తదితర సమసా ్యత్మక కాలనీలు, ప్రధాన వీధుల్లో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతరం ఆయన ఆయా కాలనీల ప్రజలతో సమావేశాలు నిర్వహించి ఎన్నికలు ప్రశాంతంగా జరుగడానికి సహకరించాలని కోరారు. ప్రశాంత వాతావరణాన్ని భగ్నం చేయడానికి, శాంతి భద్రతల సమస్యను సృష్టించడానికి ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్క కాలనీలోనూ నిఘా పెంచడం జరిగిందని అసాంఘిక శక్తుల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తాం అన్నారు.

# పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత జగన్‌దే

## - ఎస్‌టి కమీసన్ మెంబర్ శంకర్‌నాయక్

పుట్టపర్తి, మే 9, ప్రభాతవార్త


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వడిత్య శంకర్‌నాయక్

నాడు నేడు కార్యక్రమంద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎస్‌టి కమీసన్ సభ్యుడు వడిత్య శంకర్‌నాయక్‌పేర్కొన్నారు. జిల్లా ఎస్‌టి సెల్ అధ్యక్షులు తిరుపాల్‌నాయక్‌తో కలసిఆయన విలేకరులతో మాట్లాడుతూ, సం క్షేమ పథకాలు అందించడంతో పాటు విద్యవ్యాపారం అవుతున్న తరుణంలో జగన్‌కోట్లు ఖర్చు చేసి పేదల కు నాన్యమైన విద్యను, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, యూనిఫాం, షూలు, జగనన్న విద్యాకానుక, విద్యాదీవెన వంటి పథకాలతో పేద విద్యార్థులకు అండగా నిలిచారన్నారు. మహాత్మజ్యోతిరావు పూలే, సావిత్రిబాయి లాంటి వారి స్ఫూర్తితోరాష్ట్ర విద్యావ్యవస్థనుపూర్తిగాప్రక్షాళన చేశారని, అన్ని ఆసుపత్రులలోఉద్యోగులను నియమించి అందరికే నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నారని కొనియాడారు.

10-5pg-II-8exHMNWJQE.qxd:10-5pg-II-8exHMNWJQE.qxd 10/05/24 12:02 AM Page 1



# స్పష్టతరాని ప్లే ఆఫ్ టీమ్‌లు

## 90 శాతం మ్యాచ్‌లు పూర్తి

### ఐపిఎల్ చివరిలోనూ అర్హత సాధించని జట్లు



ఆట

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజను 17లో ఇక 13 మ్యాచ్‌లే మిగిలి ఉన్నాయి. ప్రస్తుతం ఐపీఎల్ రసవత్తరంగా సాగుతోంది. నువ్వా నేనా అన్నట్లు వివిధ జట్లు హోరాహోరీగా తలపడుతూ హైటెన్షన్ వాతావరణాన్ని క్రియేట్ చేస్తున్నాయి. ఈక్రమంలో ఇంత వరకూ 90 శాతం మ్యాచ్‌లు పూర్తి కాగా ఇంకా 10 శాతం మాత్రమే మిగిలి ఉన్నాయి. అయినా ఇప్పటి వరకూ ఏ జట్టు కూడా అధికారికంగా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించ లేదు. ప్రస్తుత ఐపీఎల్ సీజనులో మొత్తం 74 మ్యాచ్‌లను నిర్వహిస్తుండగా, ఇంత వరకూ 61 మ్యాచ్‌లు జరగ్గా, ఇంకా 13 మ్యాచ్‌లు నిర్వహించాల్సి ఉంది. ఈ 17వ సీజను మార్చి 22వ తేదీన ప్రారంభమైనప్పటి నుండి ఉత్కంఠ భరితంగా సాగుతోంది. ఐపీఎల్ చరిత్రలో ఎన్నడూ లేని కొత్త కొత్త రికార్డులు క్రియేట్ అవుతున్నాయి. కానీ ఇంత వరకూ ప్లే ఆఫ్‌కు చేరే జట్లు ఏమిటనేది ఇంకా నిర్ధారణ కాలేదు. దీంతో ఇప్పటి వరకూ జరిగిన మ్యాచ్‌ల్లో పెరఫార్మెన్స్, అవి సాధించిన పాయింట్ల ఆధారంగా వివిధ జట్లు ప్లే ఆఫ్స్ రేసులో పోటీలో ఉన్నాయి. అయితే లక్నో సూపర్ జెయింట్స్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయం సాధించడం వల్ల ముంబయి ఇండియన్స్ అధికారికంగా టోర్నీ నుండి వైదొలగినట్లయింది. 12 మ్యాచ్‌ల్లో 4 విజయాలు మాత్రమే సాధించి 8 పాయింట్లు ఖాతాలో వేసుకున్న ముంబయి ఇండియన్స్ టీమ్‌కు ముందంజ వేసే ఛాన్స్‌లు ఇక లేవు. ప్రస్తుతం చెరో 12 పాయింట్లతో కొనసాగుతున్న లక్నో సూపర్ జెయింట్స్, దిల్లీ క్యాపిటల్స్ మధ్య ఓ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో ఎవరు గెలిచినా కూడా ఆ పాయింట్లు 14 అవుతాయి. ఒక వేళ అది రద్దయినా 13 పాయింట్లతో ముంబయి ఇండియన్స్ కన్నా కాస్త మెరుగైన స్థితిలో ఆ జట్లు ఉంటాయి. ఇక మిగిలిన 9 జట్లు కూడా ప్లే ఆఫ్స్ రేస్‌లో ఉంటాయనేది అర్థమవుతోంది. అయితే 11 మ్యాచ్‌ల్లో ఎనిమిదేసి విజయాలు, 16 పాయింట్లతో మొదటి రెండు స్థానాల్లో ఉన్న కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ ప్లే ఆఫ్స్‌కు చేరడం దాదాపు ఖాయంగా ఉంది. ఇంకొక్క విజయం సాధిస్తే ఈ రెండు టీములకు ప్లే ఆఫ్స్‌కు అధికారికంగా చేరుకున్నట్లే. ఇక లక్నో సూపర్ జెయింట్స్‌పై భారీ విజయంతో నెట్ రన్ రేట్‌ను పెంచుకున్న సన్ రైజర్స్ హైదరాబాద్ కూడా ప్లే ఆఫ్స్ రేసుకు మరింత చేరువైంది. 12 మ్యాచ్‌లు ఆడి 7 విజయాలతో 3వ స్థానంలో ఉన్న సన్ రైజర్స్ హైదరాబాద్ మరో మ్యాచ్‌లో గెలిస్తే మరింత ముందుకు వెళుతుంది. తన చివరి రెండు మ్యాచ్‌లను గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్‌తో సొంత గడ్డపైనే ఆడనుంది. ఇక చెన్నై సూపర్ కింగ్స్, దిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ 12 పాయింట్లతో కొనసాగుతున్నాయి. కానీ దిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ 12 మ్యాచ్‌ల కన్నా ఓ మ్యాచ్ తక్కువగానే ఆడినప్పటికీ చెన్నై సూపర్ కింగ్స్ మరో అడుగు ముందుకేసేందుకు మెరుగైన అవకాశాలు ఉన్నాయి. కాగా 11 మ్యాచ్‌ల్లో 8 పాయింట్లతో ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ ప్లే ఆఫ్స్‌కు చేరడం అసాధ్యమనేది తేలిపోయింది. సాంకేతికంగా కాస్త అవకాశాలు ఉన్నప్పటికీ నెట్ రన్ రేట్, ఇతర జట్ల రిజల్ట్స్‌పై ఈ మూడు టీమ్‌లు ఆధాపడాలి. కాగా ఈ లీగ్ దశలో ఒక్కో జట్టు 14 మ్యాచ్‌లు చొప్పున ఆడాల్సి ఉండగా, తొలి నాలుగు స్థానాల్లో నిలిచి జట్లే ఫైనల్‌గా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తాయి. ఈ నెల 21వ తేదీన క్వాలిఫయర్, 22వ తేదీన ఎలిమినేటర్ మ్యాచ్ జరగనుంది. ఈ నెల 24వ తేదీన క్వాలిఫయర్, 26వ తేదీన ఫైనల్ మ్యాచ్‌లు (టైటిల్ పోరు) జరగనున్నాయి.

## నేషనల్ ఫెడరేషన్ కప్‌లో గోల్డెన్ బాయ్



**ఢిల్లీ:** చాలా కాలం తర్వాత గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రా స్వదేశంలో జరిగే నేషనల్ కప్ బరిలోకి దిగనున్నాడు. 2021 మార్చి 17వ తేదీ తర్వాత అతడు దేశవాళీలో ఆడ లేదు. మూడేళ్ల క్రితం టోక్యోలో జరిగిన ఒలింపిక్స్‌లో భాగంగా జావెలిన్ త్రోలో స్వర్ణం నెగ్గిన నీరజ్ తొలిసారి భారత్‌లో జరిగే టోర్నీలో పాల్గొనబోతున్నాడు. ఈ నెల 12 నుండి 15వ తేదీ వరకూ భువనేశ్వర్ వేదికగా జరగాల్సి ఉన్న నేషనల్ ఫెడరేషన్ కప్‌లో అతడు పాల్గొననున్నాడు. అంతర్జాతీయ టోర్నీ లైన డైమండ్ లీగ్, వరల్డ్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్, ఆసియా కప్ వంటి టోర్నీలలో నిలకడగా రాణించాడు.

## ఫిఫా వరల్డ్‌కప్ కోసం భారత్ జట్టు రెండో జాబితా

**ఢిల్లీ:** ఫిఫా వరల్డ్ కప్ కోసం భారత్ ఫుట్‌బాల్ జట్టుకు సంబంధించి రెండో జాబితాను విడుదల చేసింది. ఫిఫా వరల్డ్ కప్-2026 క్వాలిఫయర్స్‌లో అర్హత సాధించాలంటే కీలకంగా మారిన రెండో రౌండ్ మ్యాచ్‌లకు భారత్ ఫుట్‌బాల్ జట్టు ప్రాబబుల్స్ 2వ జాబితాను కోచ్ ఇగార్ స్టిమాక్ ప్రకటించాడు. 15 మందితో కూడిన ప్లేయర్ల పేర్లను ఈ జాబితాలో వెల్లడించాడు. ఈ జాబితాలో ఉన్న సభ్యులు ఈ నెల 10 నుండి భువనేశ్వర్ వేదికగా నిర్వహించబోయే శిక్షణా శిబిరంలో కఠిన మైన శిక్షణను పొందాల్సి ఉంటుంది. జూన్ నెలలో మొదలు కాబోయే రెండో దశ పోటీలలో భారత్ కువైట్, ఖతార్‌లతో ఆడాల్సి ఉంది. వరల్డ్ కప్‌నకు అర్హత సాధించేందుకు ఈ రెండు మ్యాచ్‌లే భారత్‌కు చివరి అవకాశం. కాగా ఇది వరకూ 26 మంది ఆటగాళ్లతో తొలి జాబితా విడుదల కాగా, తాజాగా ఇప్పుడు రెండో జాబితాను ప్రకటించినట్లయింది.



## 12 పరుగులకే ఆలౌట్

### టి 20 హిస్టరీలో అత్యల్ప స్కోర్



**ఢిల్లీ:** టీ 20 క్రికెట్ చరిత్రలో 12 పరుగులకే ఆలౌట్ అయిన సంఘటన జరిగింది. ఇది టీ 20లో రెండో అత్యల్ప స్కోర్‌గా రికార్డయింది. ఓవర్ల పరంగా చూసుకుంటే ఇదే తొలి అతి చిన్న ఇన్నింగ్స్ కావడం విశేషం. జపాన్-మంగోలియా మధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ అరుదైన ఫీట్ చోటు చేసుకుంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన జపాన్ జట్టు 217 పరుగుల స్కోర్ చేసింది.

దీంతో 218 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన మంగోలియా జట్టు 8.2 ఓవర్లలోనే 12 పరుగులు చేసి కుప్ప కూలింది. ఆ జట్టులో ఏకంగా 6 గురు బ్యాటర్లు తమ పరుగుల ఖాతా ఒక్కటి కూడా తెరవకుండానే వరుసగా ఔట్ అయి పెవిలియన్ చేరడం విశేషం. దీంతో ప్రస్తుతం జరిగిన ఈ ఇన్నింగ్స్ టీ 20 హిస్టరీలో మరో అత్యల్ప స్కోర్‌గా రికార్డు సృష్టించింది. అదే ఇన్నింగ్స్ పరంగా ఇదే తొలి చిన్న ఇన్నింగ్స్‌గా నమోదైంది. ఈ మ్యాచ్‌లో మంగోలియా ఇన్నింగ్స్ 8.2 ఓవర్లలోనే ముగిసింది. ఇక తొలి సారిగా 2023, ఫిబ్రవరిలో ఐల్ ఆఫ్ మ్యాన్ జట్టు స్పెయిన్‌తో జరిగిన మ్యాచ్‌లో 8.4 ఓవర్లలో 10 పరుగులకే బోర్లా పడింది. ఇది టీ 20 చరిత్రలో తొలి అత్యల్ప స్కోర్‌గా రికార్డుల కెక్కింది. ఇదే మంగోలియా 2023 ఆసియా గేమ్స్‌లో 272 పరుగుల తేడాతో నేపాల్ జట్టు చేతిలో ఘోరంగా పరాజయం చెందింది. ఈ మ్యాచ్‌లో మంగోలియా 13.1 ఓవర్లలో 41 పరుగులకే ఆలౌట్ అయింది.

## చివరి టి 20లోనూ భారత్‌దే విజయం

### బంగ్లాపై మహిళా జట్టు క్లీన్ స్వీప్



**ఢిల్లీ:** టీ 20 మహిళా టోర్నీలో బంగ్లాదేశ్‌తో జరిగిన భరత్ మహిళల క్రికెట్ జట్టు ఐదవ మ్యాచ్‌లోనూ విజయం సాధించింది. బంగ్లాదేశ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌ను 5-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. పర్యటనను భారత్ మహిళా క్రికెట్ జట్టు విజయవంతంగా ముగించింది. ఇప్పటికే నాలుగు మ్యాచ్‌ల్లో భారత్ మహిళా జట్టు ఆధిక్యత సంపాదించగా, గురువారం జరిగిని చివరి ఐదవ మ్యాచ్‌లోనూ విజయం సాధించింది. ఈ చివరి మ్యాచ్‌లో భారత్‌కు చెందిన హర్మన్ ప్రత్ సేన 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట భారత్ మహిళా జట్టు 156 పరుగులు చేయగా, ఛేదనలో బంగ్లా మహిళలు 135 పరుగులకే పరిమితమయ్యారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు బారత్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు, 156 పరుగులు చేసింది. స్మృతి మంధాన 33 పరుగులు, హేమలత 37 పరుగులు, హర్మన్‌ప్రీత్ కౌర్ 30 పరుగులు, రిచా ఘోష్ 28 పరుగులు చేశారు. టాపార్డర్ రాణించినా మిడిల్ ఆర్డర్ విఫలమయ్యారు. 15 ఓవర్లలోపే 122 పరుగులు చేసిన బారత్ జట్టు హర్మన్ ప్రీత్ వెనుదిరగ్గానే, పరుగులు చేయడంలో వెనకబడిపోయారు. బంగ్లా బౌలర్లలో రబేయా ఖాన్, వహిదా నటి రెండేసి వికెట్లు తీసుకున్నారు. అనంతరం 157 పరుగుల ఛేదనలో బంగ్లా బ్యాటర్లు తడబడ్డారు. రాధా యాదవ్, ఆశా శోభన చెలరేగడంతో బంగ్లా జట్టు 52 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. ఆ సమయంలో రీతూ మోని 37 పరుగులు, షోరిఫా ఖాతున్ 28 పరుగులు జోడించారు. అయినా ఫలితం దక్క లేదు.

## ఆరు లక్షల కోట్ల సంపద ఆవిరి

**ముంబై, మే 9:** దేశీయ స్టాక్ మార్కెట్ల పతనం కొనసాగుతోంది. గురువారం సూచీలు భారీ నష్టాలను నమోదు చేశాయి. సార్వత్రిక ఎన్నికలు, మెప్పించని నాలుగవ త్రైమా సిక ఫలితాల వంటివి మార్కెట్ సెంటిమెంట్‌కు కారణమయ్యాయి. ముఖ్యంగా ప్రధాన షేర్లలో అమ్మ కాల ఒత్తిడి, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్‌లో వెయ్యి పాయింట్లు కోల్పోగా, నిఫ్టీ 22వేల స్థాయిని కోల్పో యింది. దాంతో ఇన్వెస్టర్ల సంపద రూ.6 లక్షల కోట్లు క్షీణించి రూ.393 లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 1062.22 పాయింట్లు క్షీణించి 72,404.17 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 345 పాయింట్లు నష్టపోయి 21,957 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.51 గా ఉంది.



ఎన్నికల ముందు ఉన్న ఉత్సాహం సన్నగిల్లింది. ముందుగా ఊహించినట్లు ఫలితం పూర్తిగా తలకిందు లయ్యే అవకాశం లేనప్పటికీ, ఊహించినట్లుగా ఫలితం ఉండకపోవచ్చన్న అంచనాలు మార్కెట్ల పతనానికి కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. సూచీల్లో అధిక వెయిటేజీ కలిగిన టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బ్రెంట్ క్రూడాయిల్ ధర కాస్త పెరిగి 84.16 డాలర్లకు చేరింది. సార్వత్రిక ఎన్నికల్లో మూడు దశల్లో పోలింగ్ పూర్తయిన వేళ పోలింగ్ సరళిపై ఇన్వెస్టర్లలో ఒకింత అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎల్‌అండ్‌టి, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి వంటి షేర్ల అమ్మకాల ఒత్తిడీ సూచీలను పడేశాయి. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు లేకపోవడం సూచీలకు మరోదెబ్బ. దేశీయంగా వెలువడుతున్న నాలుగవ త్రైమాసిక ఫలితాలూ ఇన్వెస్టర్లను పెద్దగా మెప్పించడం లేదు.

## ఎస్‌బిఐ నికర లాభంలో 24% వృద్ధి

**ముంబై, మే 9:** ప్రభుత్వ రంగ అతిపెద్ద బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా గురువారం తన మార్చి త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. ఈ క్రమంలో ఎస్‌బిఐ మార్కెట్ అంచనాలను మించి పనితీరును కనబరచింది. జనవరి-మార్చి త్రైమాసిక ఫలితాల ప్రకారం యేడాది ప్రాతిపదికన నికర లాభం 24శాతం పెరిగి రూ.20,698 కోట్లుగా నమోదైంది. గత యేడాది ఇదే త్రైమాసికంలో బ్యాంకు రూ.16,695 కోట్ల నికర లాభాన్ని ప్రకటించిన విషయం విదితమే. ప్రస్తుత త్రైమాసికంలో బలమైన రుణ డిమాండ్ భారీ లాభాలను ప్రేరేపించిందని కంపెనీ వెల్లడించింది. వాస్తవానికి అనలిస్టులు కంపెనీ మార్చి త్రైమాసిక నికర లాభం రూ.13,400గా ఉండొచ్చని అంచనా వేశారు. తాజాగా మార్చితో ముగిసిన త్రైమాసిక ఫలితాల ప్రకటన సమయంలో ఒక్కో షేరుపై రూ.13.70 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. మార్చి త్రైమాసికంలో బ్యాంకు అసెట్ క్వాలిటీ మెరుగుపడింది. స్టేట్ బ్యాంకు రుణ వృద్ధి మార్చి త్రైమాసికంలో బలంగా ఉంది. కంపెనీ గడచిన 8 త్రైమాసికాల్లో అత్యుత్తమ వృద్ధి రేటును సాధించింది. స్థూల, నికర ఎన్‌పిఎల మధ్య నిష్పత్తిపరంగా కూడా బ్యాంకు ఆకట్టుకునే 36 త్రైమాసిక కనిష్టానికి చేరింది. మార్చి త్రైమాసికంలో ఎస్‌బిఐ వడ్డీ ఆదాయం 19శాతం పెరిగి రూ.1.11 లక్షల కోట్లకు చేరుకుంది. క్రితం యేడాది ఇదేకాలంలో వడ్డీ ఆదాయం కేవలం రూ.92,951 కోట్లుగా ఉంది. క్రెడిట్‌వృద్ధి సంవత్సరానికి 15.24శాతంగా ఉంది. దేశీయ అడ్వాన్సులు 16.26శాతం పెరగ్గా, కార్పొరేట్ అడ్వాన్సులు రూ.11లక్షల కోట్లు, వ్యవసాయ అడ్వాన్సులు రూ.3లక్షల కోట్లుగా ఉన్నట్లు స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో బ్యాంకింగ్ దిగ్గజం తెలిపింది. మార్చితో ముగిసిన మూడు నెలల కాలంలో బ్యాంకు మొత్తంఆదాయం రూ.1.28 లక్షల కోట్లుగానమోదైంది. అలాగే నిర్వహణఖర్చులు గతయేడాది ఇదే కాలంలో నమోదైన రూ.29,732 కోట్ల నుంచి పెరిగి రూ.30,276 కోట్లుగా ఉన్నాయి. గురువారం ఫలితాల విడుదల తర్వాత ఎస్‌బిఐ స్టాక్ 3శాతం పెరిగి యేడాది సరికొత్త రికార్డు ధర రూ.839.65కి చేరింది.


## కొత్త హంగులతో మారుతి సుజుకి..



**న్యూఢిల్లీ, మే 9:** భారత్‌లో అత్యధిక ఆదరణ పొందిన హ్యాచ్‌బ్యాక్ మోడల్ కార్లలో మారుతి సుజుకి స్విఫ్ట్ ఒకటి. దీని 2024 అప్‌డేటెడ్ వెర్షన్ గురువారం విడుదలైంది. ఫీచర్ల విషయంలో కొన్ని మార్పులు చేశారు. డిజైన్‌ను మాత్రం పెద్దగా మార్చలేదు. స్విఫ్ట్‌లో కొత్తగా 1.2 లీటర్ 3 సిలిండర్ జెడ్ సిరీస్ పెట్రోల్ ఇంజిన్‌ను మారుతి తీసుకొచ్చింది. 5-స్పీడ్ మాన్యువల్ లేదా 5-స్పీడ్ ఎఎంటి గేర్‌బాక్స్ ను ఇంజిన్‌కు అనుసంధానించింది. 80 బిహెచ్‌పి గరిష్ట శక్తితో పాటు 112 ఎన్ఎం టార్క్‌ను విడుదల చేస్తుంది. లీటర్‌కు 25.72 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుందని కంపెనీ తెలిపింది. లోపలిభాగంలో ఫ్రాంక్స్, బ్రెజ్జా, బాలెనో ప్రీమియం లుక్ వచ్చేలా క్యాబిన్‌ను తీర్చిదిద్దారు. ఆపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటో కనెక్టివిటీతో 7 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్ మెంట్‌ను అందిస్తోంది. టాప్ ఎండ్ మోడల్‌లో 9 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్, 360 డిగ్రీ కెమెరా, హెచ్-అప్ డిస్‌ప్లే, వైర్‌లెస్ ఛార్జింగ్, వెనక భాగంలో ఏసి వెంట్స్ వంటి అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయి. కొత్త స్విఫ్ట్ అన్ని వేరియంట్లలో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను మారుతి ప్రామాణికం చేసింది. ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, హిల్ స్టార్ట్ అసిస్ట్, రివర్స్ పార్కింగ్ వంటి భద్రతా ఫీచర్లున్నాయి. ధరల శ్రేణి రూ.6.50 లక్షల నుంచి రూ.9.65 లక్షల వరకు ఉంది. మొత్తం ఐదు వేరియంట్లలో లభ్యమవుతోంది.

## టిసిఎస్ సిఇఒ వేతనం రూ.25 కోట్లు

**బెంగళూరు, మే 9:** 'టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్' సిఇఒ కె.కృతివాసన్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.25.4 కోట్ల వేతనాన్ని అందుకున్నారు. 2023 ఏప్రిల్ 1 నుంచి మే 31 వరకు కంపెనీ బ్యాంకింగ్, బీమా, ఆర్థిక సేవల విభాగాధిపతిగా జూన్ 1 నుంచి 2024మార్చి 31 వరకు సిఇఒ హోదాలో ఈ వేతనాన్ని పొందారు. గత యేడాది జూన్ 1న ఆయన సిఇఒ బాధ్యతలు స్వీకరించిన విషయం విదితమే. టిసిఎస్ మాజీ సిఇఒ రాజేశ్ గోపీనాథన్ 2022-23లో రూ.29.16కోట్ల వేతనాన్ని అందుకున్నారు. మరోవైపు 2023-24లో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గణపతి సుబ్రమణియం రూ.26.18 కోట్ల వేతనాన్ని పొందారు. ఆయన వేతనం వార్షిక ప్రాతిపదికన 8.2శాతం పెరిగింది. భారత్‌లో కంపెనీ ఉద్యోగుల వేతనం సగటున 5.5శాతం నుంచి 8శాతం పెరిగింది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు, బోనస్‌లు అన్నీ పరిగణనలోకి తీసుకుంటే పెంపు 7-8శాతం వరకు ఉన్నట్లు వార్షిక నివేదిక వెల్లడించింది. మెరుగైన ప్రతిభకనబర్చిన కొంత మంది జీతంలో రెండంకెల వృద్ధి కూడా నమోదైంది. భారత్ వెలుపల పని చేస్తున్న ఉద్యోగుల వేతనాలు 1.5 నుంచి 6శాతం వరకు పెరిగాయి. ఆయదేశాల్లో పరిస్థితులకు అనుగుణంగా జీతాలు పెంచామని కంపెనీ తెలిపింది.



## బ్యాంకు ఉద్యోగులకు సుప్రీం కోర్టు షాక్!

**న్యూఢిల్లీ, మే 9:** దేశంలో బ్యాంకింగ్ రంగంలో లక్షలాది మంది ఉపాధి పొందుతున్నారు. వీరికి బ్యాంకులు వేతనాలతో పాటు కొన్ని ప్రత్యేక సదుపాయాలను అందిస్తాయని మనందరికీ తెలిసిందే. అయితే వీరికి ప్రస్తుతం సుప్రీంకోర్టు తాజా తీర్పు షాక్ కలిగించింది. సుప్రీంకోర్టు తాజా రూలింగ్ ప్రకారం బ్యాంకులు తమ ఉద్యోగులకు అందించే వడ్డీ రహిత రుణాలు లేదా తక్కువ రేటుకు అందించే లోన్స్ ఫ్రింజ్ బెనిఫిట్స్ లేదా ఎమినిటీస్ కిందకు వస్తాయని పేర్కొంది. అందువల్ల ఇవి పన్ను పరిధిలోకి వస్తాయని పేర్కొంది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఆదాయపు పన్ను శాఖ నియమాన్ని సమర్థించింది. బ్యాంకు ఉద్యోగులు అనుభవిస్తున్న ఈ ప్రయోజనాలు వారికి 'ప్రత్యేకమైనవి', 'పర్క్విసిట్' స్వభావం కలిగి ఉన్నందున తవా వాటిపై పన్ను విధించాల్సిందేనని ధర్మాసనం తేల్చి చెప్పింది. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 17(2), ఆదాయపు పన్ను రూల్స్ 1962లోని రూల్ 3(7)(ఐ)ని రాజ్యాంగబద్ధత ఆధారంగా వివిధ బ్యాంకుల సిబ్బంది సంఘాలు అండ్ అధికారుల సంఘాలు సవాలు చేశాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.